ఓం

శ్రీః

# సర్వేశ్వరశతకమ్

(లఘుటీకయా సహా)

## (తెలుగుమూలమ్ - యథావాక్కుల అన్నమయ్య)

అస్మాకం పిత్రోః కథాశేషయోః జోగాంబాసుబ్బరాయయోః

స్మృత్యర్థమితి గ్రంథో ఽయం సమర్పితః

శా.శ. 1946 – క్రోధి-భాద్రపద శుక్ల సప్తమ్యాం - 10-09-2024.

शा.श.--1946 – क्रोधि-भाद्रपद-शुक्ल- सप्तम्याम् .


రచయితా

**బొడ్డుచెర్ల మార్కండేయ ప్రసాదః**

విశ్రాంతరైపీఠాధికారీ (ఆంధ్రా బ్యాంక్)

101, ప్రైమ్ ఎంక్లేవ్,

ఆలకాపురీ, భాగ్యనగరమ్ - 500035

తెలంగాణమ్.

చరవాణీసంఖ్యా - 9440260163


తెలుగు మూలము :: యథావాక్కుల అన్నమయ్య-13 వ శతాబ్ది.

ఓం

శ్రీః

# సర్వేశ్వరశతకమ్

(లఘుటీకతో)

(తెలుగు మూలమ్ - యథావాక్కుల అన్నమయ్య)

మా తల్లిదండ్రులు,

కథాశేషులైన జోగమ్మ సుబ్బారావువారల స్మృత్యర్థముగా

ఈ గ్రంథము సమర్పితము.

శా.శ. 1946. క్రోధి-భాద్రపద -శుక్ల సప్తమి 10-09-2024


రచయిత

బొడ్డుచెర్ల మార్కండేయ ప్రసాదరావు

విశ్రాంత రైపీఠాధికారి (ఆంధ్రా బ్యాంక్ )

101, ప్రైమ్ ఎంక్లేవ్,

ఆలకాపురి, భాగ్యనగరము - 500035

తెలంగాణము.

చరవాణి సంఖ్య - 9440260163


తెలుగు మూలము :: యథావాక్కుల అన్నమయ్య-13 వ శతాబ్ది.

# విజ్ఞప్తి

సంస్కృతసాహిత్యాభిమానులైన ఆంధ్రవిద్వాంసులకు -

శా.శ. 12 వ శతాబ్ది (1164 లో అంటే, సా.శ.13 వ శతాబ్ది-1242 లో) యథావాక్కుల అన్నమయ్య అనే కవి వ్రాసిన ఈ శతకం తెలుగు శతకాలలో చాల పేరు పడ్డది. తెలుగులో తొలి నాటి మేలి శతకాలలో ఇది ఒకటి అని అసంశయంగా చెప్పవచ్చు. శతకం అని కవి తానే ఒక పద్యంలో చెప్పుకొన్నా, లోకంలో అలాగే వాడుక ఉన్నాగాని, దీనిలో 144 పద్యాలు ఉన్నవి. దీనిని నేను ఎప్పుడో బాల్యంలో, మా స్వగ్రామంలో ఉన్నప్పుడు, చదివి ఉన్నాను. 50 ఏళ్ళకు పై మాట.

కొంతకాలం ముందు కొన్ని తెలుగు శతకాలను సంస్కృతంలోనికి అనువదించే సందర్భంలో ఈ శతకం కూడ స్మృతికి వచ్చింది కాని, అప్పుడు దీని అనువాదాన్నిగురించి అంత గట్టిగా ఉద్దేశించుకోలేదు.ఈ మధ్య,శోభకృత్తు పౌషంలో(2024-జనవరి), అనుకోకుండ పలనాటిలోని సత్రశాలకు వెళ్ళిన సమయంలో, ఆ క్షేత్రపు స్థలపురాణానికి సంబంధించిన ఈ శతకం విషయం స్మరణకు వచ్చింది. అప్పుడు, దీని అనువాదాన్ని ప్రయత్నించుదామని అనుకొన్నాను. ఈ కవి ఈ శతకాన్ని ఇక్కడ ఉండే వ్రాసాడని, అప్పుడు 87 వ పద్య రచనసమయంలో ఒక ఆశ్చర్యకరమైన వింత జరిగందని జనశ్రుతి.

తొలి శతకాలలో ఒకటి అన్న ఎన్నికే కాక, శతకం బాగుగా ఉండటం కొంత, మకుటం అనువాదానికి అనువుగా ఉండటం ఇంక కొంత, ఎవరూ

దీనిని ఈ విధంగా అనువదించినట్లు లేరని భావించటం మరి కొంత, ముఖ్యంగా ఈ శతకానికి సంబంధించిన ఐతిహ్యం నా పుట్టుసీమ ఐన పలనాటిలోని పుణ్యక్షేత్రమైన సత్రశాలకు సంబంధించి ఉండటం మరింకకొంత, నా ఈ అనువాదానికి ప్రేరణ చేసినవి. మా స్వగ్రామం కండ్లగుంటనుండి ఈ సత్రశాల దాదాపు 14 కోసుల (40 కి.మీ.) దూరంలో ఉంటుంది.

వావిళ్ళ వారి ముద్రితపాఠంలో ఉన్న 5 అధిక పద్యాలను కలుపుకొని, మొత్తం 144 పద్యాలను అనువదించాను.

అన్ని భక్తిశతకాలలాగే ఈ సర్వేశ్వరశతకం కూడ భక్తి ప్రభావాన్ని, భక్తవైభవాన్ని వర్ణించేదే. దీని కవి అన్నమయ్య వీరశైవం వైపు మొగ్గినట్లు స్పష్టమే కాని, తనకు నచ్చిన శివపారమ్యాన్ని చెప్పటం తప్ప, మతావేశ మూర్తులైన కొందరిలోలాగ, శివేతరదేవతానింద ఇతడిలో కనబడదు. భగవంతుని కంటె భాగవతుడే ఎచ్చు అనే వైష్ణవ సంప్రదాయ విశ్వాసాన్ని ఈ వీరశైవులు కూడ పాటిస్తారు. ఆ విషయం ఈ శతకంలోనే స్పష్టంగా తెలుస్తుంది.

దీనిని అనువదించేటప్పుడు కొన్ని శైవాగమసంప్రదాయవిషయాలు తగిలినవి. వీరశైవాగమాన్నిగురించిన పరిజ్ఞానం అంతగా లేని నాకు అవి స్పష్టంగా తెలియలేదు. ఉదా:- స్థూలము, సూక్ష్మము, శివసాహిత్యులు. తద్విజ్ఞులను కలిసి అడిగి వివరంగా తెలుసుకొనే వీలు కలుగలేదు. ఒకింత సంశయంతోనే యథామతి అనువదించాను.

ఈ సర్వేశ్వరశతకానికి ఏ నన్నూరు ఏళ్ళ తరువాతనో కంచెర్ల గోపన్న

వ్రాసిన దాశరథిశతకంలోని కొన్ని పద్యాలకు, దీనిలోని కొన్ని పద్యాలతో స్పష్టమైన భావసారూప్యం కనబడుతుంది. అందరు భక్తుల ఆలోచన ఒకటేనేమో! ఉదా:- 1.పెంపన్ దల్లి యగున్ (సర్వే)-పెంపనుఁ దల్లివై(దాశ), 2.కమలాప్తుం డుదయింపగా (సర్వే)-సకలజగత్ప్రకాశ..(దాశ), 3.తరులం బువ్వులు (సర్వే)-తరువులు పూచి..(దాశ), 4.ఉదకంబింకిన(సర్వే)-జీవనమింకఁ బంకమున...(దాశ), 5. భ్రమరధ్యానము (సర్వే)-భ్రమరము కీటకంబుఁ (దాశ), 6. కనకంబందు (సర్వే)-కాంచనవస్తుసంకలిత..(దాశ),

అనువాదంలో అక్కడక్కడ కొంత మూలవిస్తృతి కనబడతుంది. అక్కడక్కడ చిన్న చిన్న చేర్పులు కనబడతాయి. సందర్భానుసారం కొంత , స్పష్టత కోసం కొంత, అవి ఆవశ్యకాలని తోచింది. మూలంతో అనువాదాన్ని పోల్చి చూచుకోవటానికి వీలుగా ప్రతి అనువాదపద్యంతోపాటు మూలపద్యాన్ని కూడ ఇచ్చాను. పాఠభేదాలవలన వచ్చిన వైషమ్యాలకు క్షంతవ్యుడను.

నా ఈ ప్రయత్నం కొంతైన సఫలమైనట్లు పండితులకు కనబడినా నేను ధన్యుడనే. దీనిలో ఏవైన దోషాలు దొరలితే తెలుపుడని మనవి.

నా మిగిలిన పుస్తకాలలాగే దీనిని కూడ నా జగద్వేదికలో (website) ఉంచాను. www.vyshnavikrishnamemorial.in లో చూడండి.

భవదీయుడు -

**మార్కండేయ ప్రసాద్,** **భాగ్యనగరం.**

**శాశ-1946, క్రోధి - భాద్రపద శుక్ల సప్తమి. 10-09-2024.**

## విజ్ఞప్తిః

సంస్కృతసాహిత్యాభిమానినః ! ఆంధ్రవిద్వాంసః !

శాలివాహన శకస్య ద్వాదశశతాబ్ద్యాం (1164 తమ వర్షే), అర్థాత్ , హూణశకస్య త్రయోదశశతాబ్ద్యాం (1242 తమవర్షే) ఆంధ్రకవినా, యథావాక్కులోపనామకేన అన్ననామ్నా ( అన్నమయ్య నామ్నా ఇతి ) రచితం సర్వేశ్వరశతకం నామేదం కావ్యం ఆంధ్రశతకానాం సుప్రసిద్ధం. ఆంధ్రభాషాయాం వర్తమానానాం ఆదిమానాం ప్రశస్తానాం శతకకావ్యానాం ఇదమ ప్యేకతమమి త్యసంశయం వక్తుం శక్యతే. శతకమితి లోకే వ్యవహృతే ఉపి, కవినా స్వయమేవ ఏకస్మిన్ పద్యే శతకమిత్యుక్తే ఉపి, అస్మిన్ కావ్యే 144 పద్యాని సంతి. చిరపూర్వం బాల్యే , అస్మాకం స్వగ్రామనివాసకాలే, అహమేతత్కావ్య మపఠమ్. పంచాశద్వర్షాధికపూర్వవిషయో ఉయం.

ద్విత్రివర్షపూర్వం కేషాంచి దాంధ్రశతకకావ్యానాం సంస్కృతానువాదం కుర్వతో మమ అస్య శతకస్య విషయో ఉపి మనస్యు పస్థితః, కింతు, తదా న తావత్ దృఢ మచింతయ మస్యానువాద విషయే. పరుత్, శోభకృత్పౌషే ( 2024 తమే వర్షే -జనవరి మాసే) గర్తపురవిషయే పలనాడు మండలే స్థితం సత్రశాలానామకం కృష్ణాతీరస్థం పుణ్యక్షేత్రం ద్రష్టుం గతస్య మమ, తత్-క్షేత్రస్య స్థలపురాణం విమృశతో ఉస్య శతకవిషయః పునరపి స్మృతౌ ఆగతః. తదా అస్య శతకస్య అనువాదస్య విషయే నిశ్చయం అకరవమ్. కవి రేతత్కావ్యం అస్మిన్ క్షేత్రే వసన్నేవారచయదితి చ తదా, 87 తమపద్యస్య రచనస్య

సందర్భే మహదద్భుతమేకం ప్రవృత్తమితి చ జనశ్రుతిః.

ఇదం ప్రాక్తనాంధ్రశతకానాం ప్రసిద్ధానా మేకతమ మితి గణనస్య గౌరవా దుపరి, రచనం సుష్ఠ్వస్తీ త్యేకో హేతు శ్చ, మకుట మనువాదానుకూల మి త్యపరో హేతు శ్చ, అద్యపర్యంతం నకో ఉప్యస్య సంస్కృతానువాదం నారచయ దివే త్యన్యో హేతు శ్చ, విశేషతః అస్య రచనస్య విషయే జనశ్రుతి ప్రసిద్ధ మైతిహ్యం మజ్జన్మస్థలసమీపవర్తిక్షేత్రసంబంధీతి అభిజనానురాగో ఉపి మమ అస్య అనువాదస్య ప్రోత్సాహకా అభవన్. కండ్లగుంటనామ్నః అస్మాకం స్వగ్రామాత్ సత్రశాలా ప్రాయశః సార్ధత్రియోజనదూరే (40 కి.మీ.)వర్తతే.

తథా నిశ్చిత్య, 1926 తమే వర్షే వావిళ్ళ సంస్థయా ముద్రితే పుస్తకం ( భక్తిరసశతక సంపుటప్రథమగుచ్ఛం) అవలంబ్య, తస్మిన్ స్థితై రధికపద్యైః పంచభిః సహ, ఆహత్య 144 పద్యాని అన్వవదమ్.

సర్వాణి భక్తిశతకానీవ ఇదం సర్వేశ్వరశతకం చ భక్తిప్రాధాన్యం చ భక్తవైభవం చ వర్ణయదేవ. అస్య కవి రన్నార్యో వీరశైవమతపక్షపాతీతి స్పష్టమపి, ఆత్మనో మార్గస్య శివపారమ్య స్యోద్ఘోషణం వినా, మతావేశమూర్తి ష్వన్యేష్వివ అస్మిన్ కవౌ శివేతరదేవతానిందా న దృశ్యతే. భగవతో ఉపి భాగవత ఏవ అధికతర ఇతి వీరవైష్ణవానామివ వీరశైవానామపి సాంప్రదాయో విశ్వాసః . విషయో ఉయమస్మాత్ శతకాత్ జ్ఞాయత ఏవ.

అస్యానువాదస్య రచనే, కేచిత్ శైవాగమసంప్రదాయవిషయాః ప్రసక్తాః. వీరశైవాగమస్య విషయే నాతిమాత్రపరిజ్ఞానత్వాత్ మమ, తే స్పష్టం అవగతాః న అభవన్. ఉదాహరణాయ – స్థూలం, సూక్ష్మం, శివసాహిత్యాః ఇత్యాదయః.

తద్విదః పృష్ట్వా  సుష్ఠు జ్ఞాతు మవకాశో న జాతః. తత్సందర్భేషు కించిత్ ససందేహమిప్యైవ అనువాదం నిరవహమ్.

అస్య సర్వేశ్వరశతకస్య కైశ్చిత్పద్యైః, అస్మాత్ ప్రాయశః చతుఃశతవర్షై రపరతః గోపకవినా రచితే దాశరథిశతకే కేషాంచిత్పద్యానాం  ప్రకటం భావసారూప్యం దృశ్యతే. భక్తాః సర్వే ఽపి ఏకచింతనా భవంతి వా!

అస్మిన్ననువాదే క్వచిత్ మూలస్య విస్తృతిశ్చ, క్వచిత్ కించిదివ మూలాధిక్యం చ వర్తతే. సందర్భోచితమితి చ, స్పష్టతార్థమితి చ, తథా అకరవమ్. మూలేన అనువాదం సంతుల్య పరిశీలితుమిచ్ఛతాం సౌకర్యార్థం అనువాదస్య అనుపదం మూలపద్యమపి ప్రాదర్శయమ్ . పాఠభేదజాతాని వైషమ్యాణి క్షంతవ్యాని.

యత్నో ఽయం మమ కించిదపి సఫలమివ బుద్ధై ర్భావ్యతే చేత్, అహం ధన్య ఏవ. యది కే ఽపి దోషా అస్మిన్  దృష్టాశ్చేత్ జ్ఞాప్యతా మితి విజ్ఞప్తిః.

**మమ ఇతరరచనానీవ ఏతదపి మమ జగద్వేదికాయాం** (website) **న్యక్షిపమ్.** www.vyshnavikrishnamemorial.in ఇత్యత్ర పశ్యత.

భవదీయః -

**మార్కండేయ ప్రసాదః,** **భాగ్యనగరే.**

**శా.శ. 1946. క్రోధి-భాద్రపద శుక్ల సప్తమ్యాం.** **10-09-2024.**

## ఈ సర్వేశ్వరశతకంలో చూడదగిన విషయాలు కొన్ని.

1- అపాంగ =అపాంగదృష్టి .2.నీ మయము=త్వన్మయము.3.అజ్ఞానాంగము= అజ్ఞానము, తమ యథాశక్తిన్ =యథాశక్తి, 9. అష్ట మూర్తులలో ఆత్మను చేర్చాడు. నేను దానికి మారుగా, సంప్రదాయానుసారం యజమానుడు అని తీసుకొన్నాను. ఇలాగే 103 వ పద్యంలో కూడ, ఆత్మ అన్నదానికి యజమానుడు అని తీసుకొన్నాను.

12. మర్త్యసమూహిగా = మర్త్య సమూహముగా . స్వమూహం అనే అర్థంలో సమూహి అనే పదాన్ని వృషాధిపశతకంలో పాలకురికి సోమన కూడ వాడాడు. పుణ్యపాపాళిచేన్ అన్నచోట పాపపుణ్యాళిచేన్ అని ఉంటే క్రమాలంకారంలో మెరుగు. 14.'నిన్ను నెరుగంగా' అన్నచోట, 'నిన్ను మొరగంగా' అని ఉండాలేమో! 15.దుర్బలురై (ఇది అచ్చు తప్పు కావచ్చు) అన్నచోట దుర్బలులై అని ఉంటే మెరుగేమో! 16. సుమహత్ అన్నచోట సుమహా్ అని ఉంటే మెరుగేమో! 'క్రమయుక్తిన్....' అనే 121 వ పద్యంలో కూడ ఇలాగే 'సుమహన్మంత్రము'. అని.

22. నొసలారన్=నుదుటి నిండుగా. నోరార, చేతులార, కడుపార, కనులార... అన్నట్లు ఇది మంచి అచ్చతెలుగు ప్రయోగం. 26. ఉత్సాహించి=ఉత్సహించి. ఇలాగే 134 వ పద్యంలో కూడ. నీ భక్తిమ త్పురుష అన్నచోట,నీ అనే మాటకు భక్తి అనే మాటతో ఏకశేషాన్వయం. 30. హస్తార్పితామలకం . ఇదే కరతలామలకం అనే ప్రసిద్ధమైన న్యాయం, జాతీయము.

32. 'దశావస్థలన్' అని అన్నాడు గాని, ఎనిమిది దశలు మాత్రమే చెప్పాడు. మరి, దశావస్థలన్ అన్నచోట 'దశల స్థితులు'అని చెప్పుకోవాలేమో! నేను అనువాదంలో స్వతంత్రించి ఏవో కలిపి పది చేసాను. 38.పాపిష్ఠి - ఇది వ్యావహారికరూపం. పాపిష్ఠుడు అని ఉండాలి.

41. ఒండవ=ఒండు+అవ, అని యతిస్థానంలో అకారవిచ్ఛేదంతో ఉన్నది. 'ఒకటవ' అనే అర్థం సరిపోవటం లేదు. 'ఒకానొక' అని భావమేమో!

44.తోడంటినన్+అట=తోడంటినన్నట. 48. సంస్థాప్యంబు గా = సంస్థాపితునిగా. 50. 'నీ స్తవ....వాక్యముల్ ' అన్నచోట, నీ అనే శబ్దానికి వాక్యముల్ అనే దానితో ఏకశేషాన్వయం . 'చెవులార' అనేది మంచి నుడికారం. నీ శీలుండు= నీకే భక్తుడు.

51.అతిలాలిత్యముగా=అతిలలితముగా. కానైనను వచ్చు గాని = కానైన కావచ్చు గాని. 52.ఆరోగిణంబొనర్చు= ఆరగించు. 57.ఉరుసంసార... దీర్ఘ సమాస భరితం. 58, 103 కూడ ఇలాగే. దుష్ప్రాప అన్నచోట దుర్వార అనిఉం డాలేమో! 58. ఇదికూడ 57 లాగే దీర్ఘసమాసభరితం.103 కూడ ఇలాంటిదే.

63. 'కారాగృహాంతరగేహంబున నుండి' అన్న చోట, గృహం అన్న తరువాత గేహం అని రావటం ఏమంత బాగుగా లేదు. ధారావేగంవలన ప్రమాదమో, కవి స్వాతంత్ర్యమో, లేక, 'కారాగృహాంతరబద్ధుండయి' అన్న మెరుగైన పాఠం ఉన్నదేమో! 64.శవశృంగారంబగు.. అన్నచోట వ గురువు, అని భావించాలి.

66. సర్వమున్+ఒసగి = సర్వమున్నొసగి. సంధి విశిష్టం. 68.వేరొకటిచేతన్= వేరొకదానిచే. 71.చాపల్యతన్=చపలతన్/చాపల్యమునన్. బకవేషార్చనలు

అన్న మంచి ప్రయోగం ఉన్నది. ఇలాంటిదే 98 వ పద్యంలో బకవేషి అన్న మాట కూడ. 72. పూజ్యరాజ్య అన్నచోట ప్రాజ్యరాజ్య అని ఉండాలేమో! 73.దూరాత్ముడు= దూరమైనవాడు. చండాల అన్న మాట, నీచమైన/ అసహ్యమైన అనే వ్యావహారికార్థంలో ప్రయుక్తం. 77.దుశ్చారిత్ర వారించి - చారిత్ర=చరిత్ర. 79.సురంగం=రంధ్రము.

83. స్థాయీ భావన=స్థాయిభావన 85.తనుయుక్తిన్ అన్నచోట, తన యుక్తిన్ అన్న పాఠాంతరమే మేలెమో! దీనిలో చెప్పిన దక్షుడి కథ అందరకు తెలిసినదే కాని, ఈ చండీశ్వరుడి కథ ఏమిటో, ఏ పురాణంలో ఉన్నదో, నాకు తెలియలేదు. 86. 'మహీయజ్జ్యోత్స్న' (మహీయత్+జ్యోత్స్న అని కాబోలు.) అని ముద్రితం, మహీయోజ్యోత్స్న అని ఉంటే మెరుగేమో! ఈ పద్యం చివర ' శ్రీగౌరీలోచననర్తకీనటనరంగస్థాన' అని ఉన్న సంబోధన వ్యంగ్యార్థబంధురం. 87.బువ్వులు...పూజితములు= పూజలో వాడబడినవి. ఈ పద్యానికి దీని తరువాతి పద్యానికి సంబంధించే ఈ కవి భక్తిని, రచనశక్తిని, గురించి ఒక కథ ప్రచారంలో ఉంది.88.ఒకపుష్పంబు... ఈ పద్యానికి దీని ముందు పద్యానికి సంబంధించే ఈ కవి భక్తిని, రచనశక్తిని, గురించి ఒక కథ ప్రచారంలో ఉంది. 93. ఈదాడన్= ఈదులాడగా. ఇలాంటి అచ్చతెనుగు పలుకుబడులే వ్రాతలో మెరుపులు. 94.ఉష్ణింపగా= తపించగా, 97. భక్తిజనితోల్లాసావనోద్యత్సుఖో ద్భవసౌభాగ్యము - ఇదొక్కటే కాదు, ఇలాంటి సమాసాలు ఈ శతకంలో తరచుగా కనబడతాయి. అవి భక్త్యావేశంలో దొరలినవే. వాటికి ప్రతిపదార్థాలు చూస్తే అవి ఏమంత సరసంగా అనిపించవు. స్థూలమైన భావం మాత్రమే

తీసుకోవాలి. అలాంటి సమాసాలను  చివరలో చూపాను,చూడండి.

96. ఉద్యద్భాతి = గొప్ప కాంతితో=గొప్పగా.  98. బకవేషి అన్నది మంచి ప్రయోగం. 71 వ పద్యంలో బకవేషార్చనలు అన్న మాట కూడ ఇలాంటిదే . 100. 'భువనోత్పత్తి విధించుచో ' అని ప్రభవం విషయాన్ని పైన ముందే చెప్పి ఉన్నాడు కాబట్టి, తరువాత 'ప్రభవించుచో '  అన్నచోట, 'భరియించుచో ' అని ఉండాలేమో!  'దానిని=భువనోత్పత్తిని' అని అన్వయం ఔతూ ఉన్నప్పటికీ, సందర్భాన్నిబట్టి భువనాలను అని అర్థం చేసుకోవాలి.

101. దిక్కూలం అంటే దిక్కుల చివర అని అర్థం చేసుకోవాలి. 102.హార వస్త్రాలంకారములు అన్నచోట, అలంకారాలు అని తరువాత సామాన్యంగా చెప్పినప్పుడు, ఆ అలంకారాలలో ఒకటైన హారాన్ని  అంతకంటె ముందు విడిగా హార అని చేర్చటం అంతగా బాగా అనిపించదు.  103.  ఈ పద్యం 57 వ ,58 వ పద్యాలలాగే దీర్ఘసమాస భరితం. 9 వ పద్యంలో లాగే దీనిలో కూడ, అష్టమూర్తులలో ఒకటిగా చెప్పిన ఆత్మ అన్న దానికి నేను యజమానుడు అని తీసుకొన్నాను. 104. అతివాఙ్మానసము - వాఙ్మనసము అని ఉండటం ఉచితం. దీనికి ' అతివాగ్జాలము '  అని పాఠాంతరం ఉన్నది. 106. అతి సౌందర్య=అతి సుందర. 107. సమాసభరితం. 108. 'ఉద్యద్వచోమణికోటి ప్రతిమప్రభా పటలులు' అన్నచోట, ఉద్యన్నభోమణి కోటి....' అని ఉండాలేమో! (ఇలాంటి పాఠభేదసందేహాలు తాళపత్రమూల ప్రతులను చూడక తీర్చుకోలేము.). ప్రమథసంఘాతంబు అని ఏకవచనంలో ఉన్న కర్తృపదానికి విశేషణాలన్నీ బహువచనంలో ఉన్నాయికనుక,దానికి

సాముహిక బహుత్వంతో ప్రమథులు అని బహువచనంగా అర్థం చెప్పుకోవాలి. 110.ఆజ్ఞాపంబు=ఆజ్ఞాపనం=అజ్ఞ. మహదాజ్ఞాపంబు అనే సమాసం ఒప్పేనా?మహాజ్ఞాపంబు అని ఉండాలేమో!
111. శివసాహిత్యులు (శివునితో కలిసి ఉండేవాళ్ళు.శివభక్తులు,అరచేత లింగమును  పెట్టి అర్చించువారు. ఇది వీరశైవ సంప్రదాయపరిభాష.(?)).
114.నీ మెచ్చు= నీవు మెచ్చిన వాడు.  115. ... అడంప, ... వారింప, ... పొందింప, అని మంచి అనుప్రాసం. 117. మోహం అనటానికి, మోహుడు అని పుంలింగంలో ప్రయోగం. రూపక సమర్థనం కోసం. అధీశ్వరుడై - అధీశ్వరుడపై అని ఉండాలి.  119. ముఖమునున్+ఆ యూరు= ముఖము  న్నా యూరు. సంధి విశిష్టం. 'గంగాదిస్నాననదీప్రవాహ ఫలదంబు' అని ఉన్నది కాని, 'గంగాదినదీ ప్రవాహస్నానఫలదంబు' అని దాని భావం. లేదా,మరి, 'గంగాదులైన స్నానార్థ నదుల ప్రవాహముల వలె ఫలితమును ఇచ్చునది' అని ద్రావిడప్రాణాయామం చేయాలేమో! పెద్దలు చూడాలి.   120.   'చెట్టవా డభ్యసించిన శస్త్రాస్త్రకళా నిభంబులు' అన్నచోట ఏకశేషాన్వయం.
121. సుమహా న్మంత్రము అన్నచోట, సుమహా మంత్రము అని ఉండాలి. 'సుమహత్పద్మభవ...' అనే 16 వ పద్యంలో కూడ ఇలాగే. 122. 'ఉద్భవనంబై' అన్నచోట 'ఉద్భూతమై' అని ఉండాలి. ఈ పద్యంలోనే ఆపైననే ఉన్నట్లు 'ఉద్భవమై' అని ఉన్నా కొంత మెరుగేమో! 125. 'ఖలులై...' . జాఘన్యులై అంటే 'జఘన్యులై=నీచులై' అని అర్థం చేసుకోవాలి. ('జాఘన్యులై శూన్యులై యిల జన్మింపుదు రాత్మనిన్నిడనివారీక్షింప ' అని ఉన్న వావిళ్ళ పాఠానికి ,

'జాత్యంధులై మందులై తొలిజన్మంబున మిమ్ము గొల్వని దురాత్ముల్ వారు' అని పాఠాంతరం కనబడుతుంది కాని, దీనిలో సమాపకక్రియాపదం లేదు. అనువాదంలో దీనిని కూడ స్పృశించాను.) 126. ' ఏయే వేళల...' . ఇది ' యస్మాచ్చ....తస్మాచ్చ...' అన్న పంచతంత్రం పద్యాన్ని పోలి ఉన్నది. కాని, 'ఏ వయసులో ఎక్కడ ఎప్పుడు ఏమి చేస్తే, మనిషి దానికి ఆ వయసులోనే అక్కడే అప్పుడే ఫలితాన్ని పొందుతాడు.' అని చెప్పటం నాకు సమన్వితంగా అనిపించలేదు. 'ఎప్పటి కర్మకు అప్పుడే ఫలితం నిర్ణీతమై పోతుంది, దానిని సమయానుసారం అనుభవించాలి.' అనే భావం కావచ్చు. అనువాదంలో ఈ భావాన్నే సూచించాను. పెద్దలు చూడాలి. దీనిలో, 'ఆయా కర్మఫలంబుఁ జెల్లఁ గుడుచున్' అన్న చోట, 'చెల్ల గుడుచున్' అనే ధాతుపల్లవం మంచి అందమైన అచ్చతెలుగు ప్రయోగం. దీనికి, 'ఆయా కర్మములెల్లఁ దాఁ గుడుచు... ' అని ఉన్న పాఠాంతరం ఏమంత బాగుగా లేదు. 127. 'ఆడం బోయిన ... ఆడం బోయి ' అన్నది మంచి అచ్చతెలుగు శ్లేష. 129. కానీ...కానీడు, కోనీ... కోనీడు, రానీ...రానీడు, లో నీ... బో నీడు, అని అందమైన అనుప్రాసం. ఇది అనువాదంలో రాలేదు. 130.లాలిత్యస్తుతి=లలిత స్తుతి. కైకొను శ్లాఘ్యంబు = శ్లాఘ్యతను కూర్చును. లేదా, ' కైకొనుఁ గదా' అన్నచోట, 'కైకొనగఁ దా శ్లాఘ్యంబు ' అని ఉండాలేమో!

131. తత్త్వమున్+ ఎరుగ= తత్త్వము న్నెరుగ. ఈ సంధి విశిష్టం. అసాధు ప్రాయం. 'శూకలా శ్వము నిభంబై' (=శూకలాశ్వనిభంబై) అన్న చోట, నిభంబు అని వ్యస్తంగా ప్రయోగం. ఈ నిభశబ్దానికి ఇలాంటి వ్యస్తప్రయోగాన్ని

చూడటం నాగు గుర్తు ఉన్నంతవరకు ఇదే మొదలు. లేదా, ' శూకలాశ్వము విధంబై' అని పాఠం ఉన్నదేమో! 133. ఇక్కడ, నేత్రము అంటే , నేత్రమునన్= నేత్రముతో అని, తృతీయార్థాన్ని భావించాలి.లేకపోతే అన్వయినంచటం లేదు. అమహత్తుల ప్రథమకు ద్వితీయార్థం రావటం సహజమే కాని, తృతీయార్థం రాదు మరి. కాదా, 'భవ త్పాదంబులర్చించి' అన్నచోట, 'భవత్పాదంబు లందుంచి' అని ఉండాలేమో! అప్పుడు నేత్రము అన్నదానికి ద్వితీయార్థమే వచ్చి సరిగా అన్వయిస్తుంది. 134. ఉత్సాహించి = ఉత్సహించి. ఇలాగే 26 వ పద్యంలో కూడ. 139. 'అజరుద్రాదులు... ' ఇక్కడ అజవిష్ణ్వాదులు అని ఉండాలేమో! సర్వేశ్వరా అని సంబోధించేదే రుద్ర రూపుడైన శివుడిని కాబట్టి, 'అజరుద్రాదులు మిమ్మెరింగి...' అనటం పొసగదు గదా! 140. తల్లక్రిందు= తలక్రిందు. పగే=పగ+ఏ, బీతి+ఏ=బీతే, ఈ రెండు సంధులు విశిష్టాలు. కాని, బీతే అన్నదానిని బీతు+ఏ అని చెప్పవచ్చు. దీనిలో, తలక్రింది వడనీ, గీపెట్టనీ, గింజుకొననీ, నీ చాటున డాగి, అనే మంచి తెలుగు పలుకుబడులు ఉన్నవి.

144. రవిచంద్ర తారకముగా = ఆరవిచంద్ర తారకముగా (పదానికి మొదట ఆ (=ఆఙ్) ఉండాలి.). కొందరు కవులు చిన్న చిన్న భాషానియమాలను కొన్నిటిని ఉల్లంఘిస్తూ ఉంటారు. శతకకవులలోగాని, శైవకవులలోగాని ఇది ఇంక కొంత సహజంగా కనబడుతుంది.

-*-

## ఈ శతకంలో ఉన్న కొన్ని సమాసాలనుగురించి

ఈ శతకంలో వచ్చే కొన్ని సమాసాలకు ప్రతిపదార్థం చూస్తే ఏమంత సరసంగా కనబడదు. భక్త్యావేశంలో కవి వ్రాసుకొన్న అలాంటివాటికి స్థూలభావం తీసుకొంటే చాలు.

3. అమితబ్రహ్మాండకల్పాంత భైరవసంక్షోభితము.=కల్పాంతకారణము.
9. అత్యద్భుతోత్సవలీలావిభవంబు = లీలతో
37. సాలోక్యసామీప్యసత్తమరాజ్యస్థితిపట్టభద్రుఁడు = సాలోక్యసామీప్యాలను పొందినవాడు.
47. భక్తపూజావిధిక్రమభారాకృశుఁడు = భక్తపూజలతో కృశుడు.
52. సఫలోత్సాహంబు = సఫలత్వం.
74. మహాచండాలసంసారపారావారంబు = అసహ్యసంసారసాగరం.
76. శౌర్యగుణసామర్థ్యంబు = శౌర్యము.
80. సుధాసంకాశదివ్యాన్నపానరసశ్రేణి = అమృతంవంటి ఆహారాలను ,
86. దివ్యశృంగారధ్యానము = ధ్యానము
89. అత్యాశ్చర్యకార్యార్థభావానీకంబులు = ఆశ్చర్యకరమైనపనుల అలోచనలు.
90. భవత్సద్భక్తివిద్యాసమాధానప్రస్ఫుటశక్తి = నీ భక్తిని కలిగించే శక్తి
95. భాస్వద్భక్తిసంయుక్తియోగవిధానంబు = భక్తియోగవిధానం.
97. జగత్సేవ్యస్థిరానర్ఘళోత్సవరూపంబు = జగత్సేవ్యము.

భక్తిజనితోల్లాసావనోద్యత్సుఖోద్భవసౌభాగ్యము = భక్తివలన కలిగినది.

100. కల్పాంతభైరవసంక్షోభ = కల్పాంతంలో భీకరంగా.

103. బ్రహ్మాండనానాఘటానీకప్రాకటజీవభావవిలసన్నిర్మాణకర్మాద్భుతాస్తోక-

శ్రీకరమూర్తి = బ్రహ్మాండాలలోని జీవులను సృష్టించేది.

111. పాణిసంభవశోభాన్వితచిత్రరేఖలు = అరచేతిలోని గీతలు.

116. శివవాక్యస్ఫురితాక్షరద్వయ సకృజ్జిహ్వాప్రదేశాత్ముఁడు = ఒక్కసారి 'శివ' అని అన్నవాడు.

భాస్వద్గుణార్ణవసౌభాగ్యము = గుణశాలి అదృష్టము.

123. భవదీయభక్తినికరబ్రహ్మాండకుండు = నీ భక్తిగలవాడు.

విదితోద్దండప్రతాపోత్కటస్ఫుటకోపానలమూర్తి = కోపించినవాడు.

ఓం

# సర్వేశ్వరశతకమ్

(లఘుటీకయా)

(ఈ టీకలో సంస్కృతప్రయోగాలకు తెలుగులో భావాన్ని మాత్రమే చెప్పాను.)

1 శ్రీకంఠం పరమేశ మవ్యయపదం, పాదద్వయీసంభవత్-
కాంత్యుత్సారితదేవతానిటలదుర్గత్యక్షరధ్వాంతకమ్,
చిద్రూపం, ద్రుహిణాండసంతతిసృజల్లీలేక్షణం, సౌమ్యహం
త్వాం శీతాంశువతంస మాత్మహృదయాహ్లాదాయ సర్వేశ్వర!

శా. శ్రీకంఠుం బరమేశు నవ్యయు నిజశ్రీపాదదివ్యప్రభా-
నీకోత్సారితదేవతానిటలదుర్వ్రత్యక్షరధ్వాంతుఁ జి-
త్ప్రాకామ్యాంగు నపాంగమాత్రరచితబ్రహ్మాండసంఘాతు జం-
ద్రాకల్పుం బ్రణుతింతు నిన్ను మది నాహ్లాదింతు సర్వేశ్వరా! 1

సర్వేశ్వర ! = అంతటికి నియామకుడవైనవాడా! (ఈ మాట అంతట ఇంతే.)

శ్రీకంఠం = శ్రీకంఠుడిని,

పరమ-ఈశం = అందరికంటె పై వాడైన అధిపతిని,

అవ్యయ-పదం = జారుపాటు లేని స్థానం గలవానిని,

పాద-ద్వయీ-సంభవత్-కాంతి-ఉత్సారిత-దేవతా-నిటల-దుర్గతి-అక్షర-ధ్వాంతకమ్ = పాదాల జంటనుండి వెలువడుతున్న కాంతులతో, దేవతల నుదుటిమీద 'దుర్గతియొక్క వ్రాత' అనే చీకట్లను పోగొట్టే వాడిని,

చిత్-రూపం = జ్ఞానమయమైన రూపం గలవానిని,
ద్రుహిణ-అండ-సంతతి-సృజత్-లీలా-ఈక్షణం = బ్రహ్మాండాల సమూహాన్ని సృష్టించే లీలాకటాక్షదృష్టి గలవానిని,
శీతాంశు-వతంసం, త్వాం = చంద్రుడు తలపూవుగా ఉన్న వానిని, నిన్ను,
ఆత్మ-హృదయ-ఆహ్లాదాయ, నౌమి = నా మనసుకు ఆహ్లాదం కలగటం కోసం, స్తుతిస్తాను.

సర్వస్సృష్టికి కర్తవు, తమ తలలు నీ పాదాలమీద మోపి మ్రొక్కిన దేవతల దుర్గతిని పోగొట్టేవాడవు, సర్వాధిపతివి, అవ్యయుడవు, ఐన నిన్ను, కేవలం నా సంతోషంకోసం, నేను స్తుతిస్తాను.

2 వేదా 'స్త్వన్మయమేవ సర్వమిదమి' త్యేకత్ర , తద్భిన్న మే-
వాన్యత్ర ప్రవదం, త్యనిశ్చితగిర, స్తత్త్వం న వక్తుం క్షమాః ,
సత్త్వేవం నిగమేషు, కోన్యథ జనో విద్వాన్ స్వబుద్ధ్యా తవ
స్వం రూపం ప్రతి 'తత్తథే' తి వదితుం శక్నోతి సర్వేశ్వర!

మ. ఒకమా టీసకలంబు నీ మయముగా నూహించుచు న్వేండి యొ
క్కొకమాటింతయు నీవు గావనుచు నేయుక్తిం బ్రశంసింపనే-
రక వేదంబులు చిక్కుపడ్డవనినం బ్రవ్యక్తమై యుండు భా-
వకుఁడై నీ నిజరూప మిట్టిదన నెవ్వండోపు సర్వేశ్వరా! 2

అ-నిశ్చిత-గిరః = నిశ్చితం కాని వాక్కులు గలవై,
తత్త్వం, వక్తుం, న,క్షమాః, వేదాః = పరమార్థాన్ని చెప్పజాలనివైన వేదాలు,
ఇదం,సర్వం,త్వన్మయం,ఇతి, ఏకత్ర=ఇదంతా నీతోనే నిండినదని ఒక చోట,

తత్-భిన్నం,ఏవ,అన్యత్ర, ప్రవదంతి = దానికి పూర్తిగా వేరుగా మరొక చోట, చెపుతూ ఉన్నవి.

నిగమేషు,ఏవం,సత్సు = వేదాలు ఈ విధంగా ఉంటే,

తవ,స్వం,రూపం,ప్రతి = నీ నిక్కమైన రూపాన్ని (తత్త్వాన్ని) గురించి

స్వ-బుద్ధ్యా = తన సొంత బుద్ధితో/తెలివితో ,

తత్,తథా,ఇతి= 'అది ఆ విధంగా ఉంటుంది' అని

అథ, కః,విద్వాన్,జనః, వదితుం,శక్నోతి=ఇక, ఏ పండితుడు చెప్పగలడు?

నీవు సర్వమయుడవని ఒకచోట, దానికి భిన్నంగా మరొకచోటను చెప్పి, వేదాలే నీ విషయంలో తత్త్వార్థాన్ని తెలుపలేకుంటే, నీ తత్త్వస్వరూపం విషయమై, 'అది అలా ఉంటుంది' అని తన సొంత తెలివితో చెప్పగల పండితుడు ఇక ఎవడు?

3 అజ్ఞానం ధ్రువమేవ తత్, మతిమతా మగ్రేసరాణాం చ, యత్,
జ్ఞానాతీతభవన్మహత్త్వవిషయే ప్రజ్ఞాబలాద్భాషణమ్,
యద్యప్యాత్మముదే యథామతి తవ స్తోత్రే ప్రవృత్తాన్ బుధాన్
దృష్ట్వా , త్వా మితరో ౾పి నౌతి మతితో భక్త్యైవ సర్వేశ్వర!

శా. జ్ఞానాతీతుఁడవైన నీ మహిమఁ బ్రజ్ఞం బూని తర్కించు ట-
జ్ఞానాంగంబగు నైననుం దమ యథాశక్తిం బ్రశంసించి ది-
వ్యానందస్థితిఁ బొందువారిఁ గని భక్త్యావృత్తి నిన్నెట్టివాఁ-
డైనం బ్రస్తుతి సేయుచుండుఁ దనచే నైనంత సర్వేశ్వరా! 3

జ్ఞాన-అతీత-భవత్-మహత్త్వ-విషయే = జ్ఞానాలకు అతీతుడవైన నీ

మహత్త్వం విషయంలో,
ప్రజ్ఞాబలాత్, భాషణమ్(ఇతి),యత్,తత్ = ప్రజ్ఞాబలంతో మాటలాడటం అనేది,
మతిమతాం,అగ్రేసరాణాం ,చ,అజ్ఞానం,ఏవ = బుద్ధిమంతులలో
అగ్రగణ్యులకుకూడ, అజ్ఞానమే.
యది,అపి = ఐనప్పటికి,
ఆత్మ-ముదే, యథామతి, తవ-స్తోత్రే, ప్రవృత్తాన్, బుధాన్, దృష్ట్వా =తమ సొంత సంతోషంకొరకు, బుద్ధికొలది, నీ స్తోత్రంలో ప్రవర్తించిన పండితులను చూచి,
ఇతరః, అపి, మతితః, భక్త్యా, ఏవ, త్వాం, నౌతి= పండితుడు కానివాడు కూడ, తన బుద్ధినిబట్టి, కేవలం భక్తితో, నిన్ను స్తుతిస్తాడు.
తెలివిడికి అందని నీ విషయంలో తెలివిని ఊతగా చేసుకొని మాటలాడటం పెద్ద పెద్ద మేధావులకు కూడ అజ్ఞానం క్రిందనే లెక్క. ఐనా, తమ సంతసంకోసం తమ శక్తికొద్ది నిన్ను స్తుతించిన పండితులను చూచి  పామరుడు కూడ, తన బుద్ధి చాలినమేరకు, తన తృప్తికోసం, భక్తి కారణంగా మాత్రమే నిన్ను స్తుతిస్తాడు.

4 కీదృగ్వా త, దజాండభాండగణధృత్, యత్తే ఉ ంతరంగం పదం?
కీదృగ్యద్బహిరస్తి తచ్చ ? కిము వా, సూక్ష్మం చ తత్త్వం తతః,
మాహాత్మ్యం తవ తావ, దిత్థమిదమి త్యస్య స్వరూపం స్వయం
భావ్యం నైవ తవాపి, కో ఉన్యథ పరో జానాతి సర్వేశ్వర!

మ. అమితాంభోజభవాండభాండనిలయంబైయుండు నీ యంతరం-
గము పట్టెంతయొ దానికింక బహిరంగం బెట్టిదో సూక్ష్మత-

త్త్వము దానంతకుమీఁద నేమివిధమో తానిట్టి నీ పెంపు మా-

ర్గము నీకైన నచింత్య మెట్లొరుఁ డెఱుంగం జాలు సర్వేశ్వరా! 4

అజ-అండ-భాండ-గణ-ధృత్ = బ్రహ్మాండభాండాలను భరించేది ఐన,

తే,అంతరంగం,పదం,యత్,తత్,కీదృక్,వా = నీ అంతరంగపు స్థానం, అది ఎలాంటిదో కదా!

బహిః,యత్,అస్తి,తత్,చ, కీదృక్,వా = బాహ్యంగా ఉన్న స్థానం , అది ఎలాంటిదో కదా!

తతః,సూక్ష్మం,చ,తత్త్వం ,కిము,వా = అంతకంటె సూక్ష్మమైన తత్త్వం, అది ఏమిటో మరి?

తవ,మాహాత్మ్యం,తావత్,ఇత్థమిదం, ఇతి = నీ మాహాత్మ్యం ఇంతటిదని, ఇదని, ఇలా ఉంటుందని,

తస్య, స్వరూపం, స్వయం, తవ,అపి, భావ్యం,న,ఏవ = దాని కలరూపు సాక్షాత్తు నీకే భావింపరానిది.

అథ,పరః,కః,ను,జానాతి ? = ఇక వేరేవాడెవడు తెలుసుకొంటాడు?

5 దుర్గాస్కందగణేశభైరవవరవిబ్రాహ్మీవిరించాచ్యుతాః

సేవంతే ఖలు మాతృకాగణయుతా భక్త్యా సురా స్త్వా మమీ,

తత్తాదృక్ప్రముఖామరా యది భవంత్యేతాదృశా స్త్వయ్యహో ! ,

విశ్వేష్వేషు భవత్పదం న భజతే కో నామ సర్వేశ్వర !

మ. ఇన విఘ్నేశ్వర మాతృకాద్రుహిణ బ్రాహ్మీ స్కంద దుర్గా రమా

వనితాధీశ్వర భైరవుల్ బలిసి భాస్వద్భక్తిసంయుక్తి నీ-

కనిశంబుం బరివారభృత్యనికరంబైరన్న నిన్నింకం గొ-

ల్వనివారెవ్వ రజాండభాండములలో వర్ణింప సర్వేశ్వరా! 5

దుర్గా-స్కంద-గణేశ-భైరవ-రవి-బ్రాహ్మీ-విరించ-అచ్యుతాః = దుర్గ, కుమారుడు,వినాయకుడు,భైరవుడు,సూర్యుడు,సరస్వతి,బ్రహ్మ,విష్ణువు,

అమీ, సురాః , మాతృకా-గణ-యుతాః,భక్త్యా, త్వాం, సేవంతే, ఖలు = ఈ దేవతలు, మాతృగణాలతో కలిసి నిన్ను భక్తితో సేవిస్తారు గదా!

తత్తాదృక్-ప్రముఖ-అమరాః , త్వయి,ఏతాదృశాః, భవంతి, యది = అంతటి ప్రముఖదేవతలు నీ ఎడల ఇలాంటి వారై ఉంటారంటే గనుక,

అహో ! = ఆహా!

ఏషు, విశ్వేషు, కో నామ భవత్పదం న భజతే = ఈ లోకాలలో, ఎవడు మాత్రం నీ పాదాన్ని సేవించడు?

బ్రహ్మాదిప్రధానదేవతలు అందరౌ సైతం నిన్నే కొలిచేవారంటే, ఇక ఈ లోకాలన్నిట నీ పాదాలను ఆశ్రయించని వాడంటూ ఎవడుంటాడు?

6 జాయంతే ద్రుహిణాండభాండనిచయా యస్మాచ్చ , తేషాం స్థితి-

ర్యస్మాదస్తి చ, సంక్షయస్య సమయే యస్మిన్ లయం యాంతి చ,

సర్వస్మా ద్బహిరంతరప్యుపగతం యద్రూప మజ్ఞేయవత్,

తద్రూపం పర మవ్యయం తవ, కథం జానామి సర్వేశ్వర !

శా. ఏపారంగ నజాండభాండనికరం బేరూపులో బుట్టి యు-

ద్దీపించు న్మఱి రూపులెల్ల సమసుప్తిం బొంది యేరూపులో

లోపించుం గలయంగ నంతటికిఁ దా లోనై విజృంభించి యే

రూపం బవ్యయమై వెలుంగు నది నీ రూపంబు సర్వేశ్వరా! 6

ధ్రుహిణ-అండ-భాండ-నిచయాః,యస్మాత్,జాయంతే, చ =బ్రహ్మాండకటాహాలు అన్ని దేనివలన పుట్టుతూ ఉన్నాయో,

తేషాం, స్థితిః, యస్మాత్, అస్తి చ = ఆ బ్రహ్మాడాల ఉనికి కూడ దేనివలన ఉంటుందో,

సంక్షయస్య, సమయే, యస్మిన్, లయం, యాంతి, చ = నశించే సమయంలో దేనిలో కలిసిపోతాయో,

సర్వస్మాత్, బహిః,అంతః,అపి,ఉపగతం=అంతటికి వెలుపల లోపల కూడ చేరి,

యత్,రూపం, అజ్ఞేయవత్ = ఏ రూపం ఎరుగరాని దానిలాగా ఉంటుందో,

పరం,అవ్యయం, తవ, తత్,రూపం, కథం, జానామి? = అన్నిటికంటె పైది, చెదరనిది, ఐన ఆ నీ రూపాన్ని ఎలా తెలుసుకొంటాను?

బ్రహ్మాండాల పుట్టుకకు మూలము, వాటి ఉనికికి ఆధారము, చివరలో వాటిని తనలో కలుపుకొనేది, అన్నివస్తువుల లోపల బయట కూడ వ్యాపించి ఉన్నది, ఎరుగరానట్లు ఉన్నది ఐన, నీ అవ్యయస్వరూపాన్ని నేను ఎలా తెలుసుకోగలను?

7 నిఃసంఖ్యద్రుహిణాండబుద్బుదగణా స్వల్లింగగర్భాంబుధౌ
జాయంతే విలయం వ్రజంతి చ సదా చక్రక్రమా, స్వద్వశాః ;
తత్తద్బుద్బుదగర్భవాసయమితా బ్రహ్మ హరి ర్నిర్జరాః
మాహాత్మ్యం తవ వేత్తు మీష దపి తే శక్తా న, సర్వేశ్వర !

మ. జలజాతప్రభవాండబుద్బుదము లశ్రాంతంబునుం బుట్టుచుం

గలయం గ్రాఁగుచునుండు నీ పృథులలింగస్ఫారగర్భాబ్ధిలో-
పలఁ దద్బుద్బుదగర్భవాసులు హరిబ్రహ్మాది దేవాళియుం
గలదే వారికి నీ మహత్త్వ మెఱుఁగంగా శక్తి సర్వేశ్వరా! 7

త్వత్-లింగ-గర్భ-అంబుధౌ = నీ లింగం అనే సముద్రం మధ్యలో,
నిః-సంఖ్య-ద్రుహిణ-అండ-బుద్బుద-గణాః = లెక్కలేనన్ని బ్రహ్మాండాలనే బుడగలు,
త్వత్-ద్వశాః ,సదా, చక్ర-క్రమాః = నీకు లోబడినవై, ఎల్లప్పుడు చక్రం నడక వంటి గతితో,
జాయంతే, విలయం, వ్రజంతి, చ = పుట్టుతూ ఉంటాయి, కరగి పోతూ ఉంటాయి కూడ .
బ్రహ్మ, హరిః, నిర్జరాః = బ్రహ్మ, విష్ణువు, దేవతలు,
తత్-తత్-బుద్బుద-గర్భ-వాస-యమితాః = ఆయా బుడగల లోపల ఉండటానికి నియమించబడ్డ వాళ్ళు.
తవ, మాహాత్మ్యం, వేత్తుం, తే, ఈషత్,అపి,శక్తాః, న= నీ గొప్పదనాన్ని తెలుసుకోవటనికి, వాళ్ళు కించిత్తు కూడ సమర్థులు కారు.

ఎన్నెన్నో బ్రహ్మాండాలు నీ ఆన మేరకు నీ శివలింగమనే సముద్రం మధ్యలో బుడగలలాగా మరల మరల పొడముతూ , పగులుతూ ఉంటాయి. ఆ బుడగలలో ఉండటానికి ఏర్పరచబడ్డ వాళ్ళు బ్రహ్మ, విష్ణువు, ఇతరదేవతలు. వాళ్ళకు నీ మహిమను తెలుసుకొనే శక్తి రవ్వంత కూడ ఉండదు.

8 ఉన్మేషా త్తవ నేత్రయోః కమలభూః సంజాయతే సృష్టికృత్,
సా సృష్టి శ్చ స సృష్టికృచ్చ విలయే నష్టౌ నిమేషా త్తవ,
యద్యున్మేషనిమేషమూలక మియత్కార్యం , తవాన్యాః క్రియా-
స్తాః కో వర్ణయితుం ప్రభు ర్ను, పటుతాం తాసాం చ సర్వేశ్వర !

మ. భవదున్మేషవిజృంభణంబు పరికింపంగా సరోజాతసం-
భవు జన్మంబు భవన్నిమేష మమితబ్రహ్మాండకల్పాంత భై-
రవసంక్షోభిత మన్నఁ దక్కిన భవత్ప్రారంభభూరిక్రియా-
నివహం బెవ్వరు నేర్తు రిట్టిదని వర్ణింపంగ సర్వేశ్వరా! 8

తవ, నేత్రయోః, ఉన్మేషాత్, సృష్టి-కృత్, కమలభూః, సంజాయతే = నీ కనుల తెరపిడివలన, స్పృష్టికర్త ఐన బ్రహ్మ పుట్టుతాడు.

తవ, నిమేషాత్, సా, సృష్టిః,చ, సః, సృష్టి-కృత్, చ, విలయే, నష్టౌ = నీ కనుమూతవలన, ఆ సృష్టి, ఆ సృష్టికర్తకూడ, విలయంలో నశిస్తారు.

ఉన్మేష-నిమేష-మూలకమ్, ఇయత్, కార్యం ,యది = కన్ను తెరపిడి మూతల వలననే ఇంతటి పని జరిగితే,

తవ-అన్యాః, క్రియాః, తాసాం, పటుతాం, చ, వర్ణయితుం, ప్రభుః, కః,ను? = నీ ఇతర చర్యలను, వాటి పాటవాన్ని వర్ణించజాలినవాడు ఎవడు?

నీవు కన్నుతెరవటంతో సృష్టికర్త ఐన బ్రహ్మ పుట్టుక కలుగుతుంది. నీవు రెప్ప మూయటంతో ఆ బ్రహ్మ, అతడి సృష్టి కూడ, నీలో లీనమైపోతాయి.

కనురెప్పల తెరపిడివలన మూతవలన జరిగిందే ఇంతటి పని ఐతే, ఇక నీ ఇతరచర్యలనుగాని, వాటి ప్రభావాన్ని గాని వర్ణించగలవాడు ఎవడు?

9 భూవార్యగ్నిమరుత్ఖసూర్యశశభృద్యాజ్యష్టమూర్తిం తనుం
బిభ్రాణస్య తవైవ కింన కలయత్యాబ్రహ్మకీటా మిమాం
ఆజ్ఞాశక్తి రహో! నిలింపమతిదుర్జ్ఞేయప్రభావోజ్జ్వలా,
సృష్టిం భూతజలక్షణాంగసహితాం సర్వాం చ సర్వేశ్వర !

మ. పవనుండై హిమధాముఁడై యనలుఁడై పానీయమై యాత్మయై
రవియై యంబరమై మహీవలయమై రమ్యాష్టమూర్తిక్రియన్
భువనాండంబులు లక్షణాంగములుగాఁ బుట్టించు నత్యద్భుతో-
త్సవలీలావిభవంబుతోడ భవదాజ్ఞాశక్తి సర్వేశ్వరా 9

( అష్టమూర్తులలో ఎనిమిదవది యజమానుడు అని సంప్రదాయం. అందుకే ను 'యజ్వా' అన్నాను. ఎనిమిదవదిగా జీవాత్మను చెప్పటం (శివమహాపురాణంలోలాగ) శైవసంప్రదాయ మేమో అనుకొంటే, నారాయణశతకంలో కూడ ఒకచోట అలాగే, ఆత్మ అని ఉన్నది. కావాలనుకొంటే, పైన, యజ్వా అన్నదానికి మారుగా జీవీ అని మార్చి, 'శశభృజ్జీవ్యష్టమూర్తిం' అని చేసుకోవచ్చు. 103 వ పద్యం లో కూడ ఇంతే. )

భూతజలక్షణాంగసహితాం = పంచభూతాలనుండి పుట్టిన లక్షణాలు అవయవాలుగా ఉన్నది,

ఆ-బ్రహ్మ-కీటాం, ఇమాం, సృష్టిం, సర్వాం చ = బ్రహ్మ మొదలుకొని పురుగువరకు ఉన్నది ఐన, ఈ సమస్తసృష్టిని కూడ,

భూ-వారి-అగ్ని-మరుత్-ఖ-సూర్య-శశభృత్-యాజి-అష్టమూర్తిం =భూమి, నీరు,అగ్ని,వాయువు,ఆకాశము,సూర్యుడు, చంద్రుడు, యజమానుడు అనే ఎనిమిది రూపాలుగల

తనుం, బిభ్రాణస్య,తవ = తనువును ధరించిన నీయొక్క ( =నీదైన)
నిలింప-మతి-దుర్జ్ఞేయ-ప్రభావ-ఉజ్జ్వలా = దేవతల బుద్ధులకు కూడ అందని ప్రభావంతో ఉజ్జ్వలమైనదైన
ఆజ్ఞా-శక్తిః, ఏవ, కిం న, కలయతి ? అహో! = (నీ యొక్క ) ఆజ్ఞాశక్తియే చేస్తున్నది కాదా! ఆశ్చర్యము!

పంచభూతాలు సూర్యచంద్రులు,యజమానుడు అనే ఎనిమిది రూపాలతో నీ తనువు ఉంటుంది. దేవతల ఊహలకు సైతం అందరాని బలిమి గల నీ ఆజ్ఞాశక్తి, కీటకంనుండి బ్రహ్మదాక ఉన్న ఈ సమస్తసృష్టిని కలిగిస్తుంది.

10 నానాకంజభవాండభాండనికరే సాధూ నసాధూన్, కృపా-
పాత్రాపాత్రతయా విచార్య విధివ త్త్రాతుం తథా మర్దితుమ్,
ఆజ్ఞాశక్తి రియం తవైవ మహతీ రాజా జయత్యుచ్చకైః,
నో చేత్, కోను తథావిధేశితృతయా రాజా ఽస్తి సర్వేశ్వర !

మ. జలజాతప్రభవాండభాండముల దుశ్చారిత్రులం బాత్రులం
జెలువై యుండ యథాప్రమాణములుగా శిక్షింప రక్షింప ని-
శ్చలలీలం బ్రభవించు రాజు భవదాజ్ఞాశక్తిఁ గాకింత వ-
ట్టెలమిం జేకొని నిర్వహింప మఱి రాజెవ్వండు సర్వేశ్వరా! 10

నానా-కంజ-భవ-అండ-భాండ-నికరే = పెక్కు బ్రహ్మాండాల గుంపులో
సాధూన్, అసాధూన్, కృపా-పాత్ర-అపాత్రతయా, విచార్య = మంచివాళ్ళను చెడ్డ వాళ్ళను, దయకు తగినవాళ్ళు అని తగనివాళ్ళు అని పరికించి,
విధివత్, త్రాతుం, తథా, మర్దితుమ్ = పద్ధతి ప్రకారం కాపాడటానికి, అలాగే

దండించటానికి,

తవ,ఇయం, మహతీ, ఆజ్ఞాశక్తిః, ఏవ, రాజా, ఉచ్చకైః, జయతి = నీ ఈ గొప్ప ఆజ్ఞాశక్తియే రాజుగా ఐ, సర్వోత్కృష్టంగా ఉన్నది.,

నో, చేత్, తథావిధ-ఈశిత్వతయా, రాజా, కః,ను,అస్తి = లేదంటే మరి, అలాంటి చెల్లుబడితో ఉండే రాజు ఎవడున్నాడని?

ఈ విశాలవిశ్వంలో, నీ దయకు తగిన మంచివాళ్ళు ఎవరో, నీ దయకు తగని చెడ్డవాళ్ళు ఎవరో అన్నది చూచి, వాళ్ళను తగినట్లు కాపాడటానికి లేదా దండించటానికి రాజుగా ఉన్నది, నీ ఆజ్ఞాశక్తి మాత్రమే. లేకపోతే అంతటి అధికారంతో చెల్లుబాటు ఉన్న శాసకుడు మరెవరుంటారు ?

11 జ్ఞానజ్యోతిషి విశ్వశాసనకృతి త్వజ్జే సముజ్జృంభితే
జాయంతే విధిమాధవాదికసురాః యే త్వేకశేషా స్తవ,
జ్ఞానం తత్తదుపాధియోగ్యమఖిలం తేషాం ప్రదత్సే స్వయం,
తత్, సర్వజ్ఞ ఇతి శ్రుతి శ్చ వదతి త్వన్నామ సర్వేశ్వర !

శా. జ్ఞానజ్యోతి విజృంభమాణముగ నోజన్ విష్ణువిధ్యాది దే-
వానీకాత్మదశావళిం దవిలి నీవారంగ వారిం గళా-
జ్ఞానప్రౌఢులఁ జేయుటన్ వెలయఁగా సర్వజ్ఞశబ్దంబు దా
నీ నామాంకముగా విధించు నిగమానీకంబు సర్వేశ్వరా! 11

త్వత్-జే, విశ్వ-శాసన-కృతి, జ్ఞాన-జ్యోతిషి, సముజ్జృంభితే = నీవలన కలిగినది, లోకాలను శాసించేది ఐన జ్ఞానజ్యోతి విస్తరిల్లగా,

విధి-మాధవ-ఆదిక-సురాః, జాయంతే, యే,తు,ఏకశేషాః, తవ = బ్రహ్మ,

విష్ణువు మొదలైన దేవతలు కలుగుతారు. వాళ్ళు నీలో అంశాలే.

తత్-తత్-ఉపాధి-యోగ్యం, జ్ఞానం, అఖిలం, తేషాం, స్వయం ,ప్రదత్సే = వారి వారి పట్టులకు తగిన జ్ఞానాన్ని నీవు స్వయంగా వాళ్ళకు ఇస్తావు.

తత్, త్వత్-నామ, సర్వజ్ఞః, ఇతి, శ్రుతిః , చ, వదతి = అందుకని, నీ పేరు 'సర్వజ్ఞుడు' అని వేదం సైతం చెప్పుతుంది.

12 దేవీభూతనరో నరీకృతసురః శ్రేష్ఠీకృతాల్పో లఘూ-
భూతశ్రేష్ఠజనః, శుభాశుభకృతీ ఆలంబ్య పర్యాయతః ;
విశ్వాజాండగణస్థజీవినివహాన్ సర్వానపి క్రీడయన్,
తాదృక్త్వన్మహిమేంద్రజాలవ దయం బాభాతి సర్వేశ్వర!

మ. సురల న్మర్త్యసమూహిగా మనుజులన్ శోభిల్లు బృందారకో-
త్కరముంగా ఘను నల్పు నల్పుని ఘనుంగాఁ బుణ్యపాపాలిచేఁ
దిరుగ న్సైచుచు నీ మహామహిమ ప్రీతిం బద్మజాండంబునం
దరయన్ జీవుల నింద్రజాలములుగా నాడించు సర్వేశ్వరా! 12

శుభ-అశుభ-కృతీ,ఆలంబ్య,పర్యాయతః = (తాము చేసిన) మంచి పనులను చెట్ట పనులను ఆధారంగా చేసుకొని, వంతునుబట్టి,

దేవీభూత-నరః = నరులను దేవులనుగా చేసినది,

నరీకృత-సురః = సురులను నరులనుగా చేసినది,

శ్రేష్ఠీకృత-అల్పః = అల్పుడిని ఉత్తమునిగా చేసినది,

లఘూభూత-శ్రేష్ఠ-జనః = శ్రేష్ఠుడైనవానిని అల్పునిగా చేసినది,

విశ్వ-అజ-అండ-గణస్థ-జీవి-నివహాన్, సర్వాన్,అపి, క్రీడయన్ = అన్ని

బ్రహ్మాండాలలో ఉన్న జీవులనందరను కూడ ఆడిస్తూ ఉన్న,
తాదృక్,అయం, త్వత్-మహిమా = అంతటి నీ ఈ మహిమ,
ఇంద్రజాలవత్,బాభాతి = గారడి లాగా వెలిగిపోతూ ఉన్నది.
విశ్వంలోని జీవులను, వారు చేసుకొన్న మంచి చెడులను బట్టి, వంతుల
ప్రకారం, నరులను దేవతలుగా, దేవతలను నరులుగా, గొప్పవాడిని
చిన్నవాడినిగా, చిన్నవాడిని గొప్పవాడినిగా చేస్తూ, ఆదిస్తూ ఉన్న నీ
మహిమ, ఏదో పెద్ద గారడి లాగ వింతగా ఉంటుంది.

13 కైలాసస్య దశాననో భుజబలౌద్ధత్యా త్సముద్ధారకో
భ్రష్ట స్త్వచ్చరణాంగుళీవిహితనిష్పీడావశో నిర్బలః
నత్వా త్వాం సభయ స్తతో, ఉ_ధిగతవాన్ శౌర్యం చ పూర్వాధికం,
సంకల్ప స్తవ పాతి హంతి సుజనాన్ దుష్టాన్శ్చ సర్వేశ్వర !

మ. ఘనుఁడై యేచి దశాననుండు బలిమిం గైలాసశైలేంద్ర మె-
త్తినఁ దద్దానవనాథుఁ ద్రొక్క నతఁ డర్థి న్మ్రొక్కినం గాచి ప్రా-
క్తనశౌర్యాధికుఁ జేసె దుష్టు నణఁపంగా శిష్టు రక్షింప రం-
జనతో నెప్పుడు వేచియుండు భవదాజ్ఞాశక్తి సర్వేశ్వరా! 13

భుజ-బల-ఔద్ధత్యాత్, కైలాసస్య,సముద్ధారకః,దశాననః = చేతి లావువలన
మిడిసిపాటుతో, కైలాసాన్ని పెకలించిన రావణుడు,
త్వత్-చరణ-అంగుళీ-నిష్పీడా-వశః,నిర్బలః,భ్రష్టః = నీ కాలి వ్రేలి ఒత్తిడికి
లోబడి, బలం తూలి, పడ్డాడు.
తతః,స-భయః,త్వాం,నత్వా = పిమ్మట, భయంతో నీకు మ్రొక్కి,

పూర్వ-అధికం, శౌర్యం,చ,అధిగతవాన్ = మునుపటికంటె ఎచ్చైన శౌర్యాన్ని కూడ పొందాడు.

తవ,సంకల్పః, సుజనాన్,పాతి,దుష్టాన్,హంతి,చ = నీ తలపు, మంచివాళ్ళను కాపాడుతుంది, చెడ్డవాళ్ళను చంపుతుంది కూడ.

భుజబలంతో మిడిసిపడ్డ రావణుడు కైలాసాన్ని పెకలించి, నీ కాలి వ్రేలి తొక్కిడికి తూలి పడ్డాడు. వాడే మళ్ళీ భయంతో నీకు మ్రొక్కి, నీవలన తన పాత బలంకంటె ఎక్కువ బలాన్ని పొందాడు. చెడ్డతనానికి దండన వేయాలన్న, మంచితనానికి మన్నన చేయాలన్న, నీవు అనుకొంటే చాలు.

14 దేవీం వీక్ష్య సరస్వతీం వివశధీ ర్మోహాత్ స్వయం చాత్మనా
స్పష్టాం గంతు ముపాగతః స, నిహత స్త్వద్బాణఘాతా ద్విధిః
దుశ్చేష్టాఫలమీదృశం కమలజే సాక్షాత్ , త్వయా ప్రాపితే,
కస్త్వాం దుష్కృతికృత్ బలాత్ ఛలయితుం శక్నోతి సర్వేశ్వర !

మ. తమకం బెత్తిన నాత్మజం గడు మదాంధవ్యాప్తి నేకాంతప-
క్షమునం దెవ్వరుఁ గానకుండఁ గవయంగాఁ బోయి నీ బాణఘా-
తమునం బద్మభవుండు డ్రెళ్లెననినం దాఁ దప్ప వర్తించి లో-
కమునం దెవ్వరికింక నిన్ను (మొఱ?)నెఱుఁగంగా వచ్చు సర్వేశ్వరా! 14

స్వయం, చ,ఆత్మనా,స్పష్టాం, దేవీం,సరస్వతీం,వీక్ష్య = సాక్షాత్తు తనచేతనే సృష్టించబడ్డ సరస్వతీదేవిని చూచి,

మోహాత్,వివశ-ధీః, గంతుం,ఉపాగతః,సః, విధిః = మోహంతో మనస్సు పట్టు తప్పి, పొందగోరి దగ్గరకు చేరిన ఆ (అంతటి) బ్రహ్మ,

త్వత్-బాణఘాతాత్, నిహతః = నీ బాణపుదెబ్బవలన చంపబడ్డాడు.
సాక్షాత్ , కమలజే, దుశ్చేష్టా-ఫలం-ఈదృశం, త్వయా, ప్రాపితే = స్వయాన బ్రహ్మయే తన చెట్ట చేతకు ఇలాంటి ఫలితాన్ని నీవలన పొంది ఉండగా,
దుష్కృతి-కృత్, కః,త్వాం, బలాత్, ఛలయితుం, శక్నోతి? = పాడు పని చేసే వాడు, ఎవడు నిన్ను ప్రయత్నంతో మోసగించగలడు?
తాను సృష్టించిన సరస్వతిని చూచి తానే మోహించి పొందగోరి చేరిన బ్రహ్మ అంతటి వాడిని నీవు నీ బాణం దెబ్బతో కూల్చావు. సాక్షాత్తు విధికే, తాను చేసిన తప్పుకు తగ్గ దండనను నీవు విధించావంటే, ఇక తప్పుచేసిన వాడెవడు నీ కన్ను కప్పగలడు?

15 నానాజన్మసమార్జితాఘచయదుష్పారాతిభారార్దితే
క్లిష్టే నష్టబలే శరీరివిసరే దీనే నితాంతాకులే,
తద్ఘోరాఘుజిహీర్షుణేవ దయయా సంపాద్యతే తత్త్వయా
యద్బ్రహ్మప్రళయాభిధం లయకృతా లీలేవ సర్వేశ్వర !

మ. పలుజన్మంబులఁ గూడఁబడ్డ భవశుంభద్ఘోరదుష్కర్మరా-
సులు పైఁ గూలి సమస్తజీవులు వెసన్ శోషించుచు న్బెద్దదు-
ర్బలురై చిక్కిన దద్భవాపహరణార్థం బొప్పఁ బద్మోద్భవ-
ప్రళయం బొక్కకమాటు సేయుదు తుదిన్ భావింప సర్వేశ్వరా! 15

నానా-జన్మ-సమార్జిత-అఘ-చయ-దుష్పార-అతిభార-అర్దితే = పెక్కు జన్మలలో తెచ్చుకొన్న పాపాలయొక్క సైపరాని భారంతో పీడింపబడి,
శరీరి-విసరే, క్లిష్టే, నష్ట-బలే, దీనే, నితాంత-ఆకులే = జీవులు కష్టపడి

శక్తిహీనులై దీనులై మిక్కిలి వికలులై ఉండగా,

తత్-ఘోర-అఘ-జిహీర్షుణా,ఇవ, దయయా లయకృతా త్వయా = వాళ్ళ ఘోరపాపాలను పోగొట్టగోరినవాడిలాగా, దయతో, లయకారుడవైన నీవు,

లీలా,ఇవ, బ్రహ్మప్రళయ-అభిధం,యత్,తత్, సంపాద్యతే = ఒక ఆటలాగ, బ్రహ్మప్రళయం అనే దానిని కలిగిస్తావు.

పెక్కు పుట్టువులపాటు పోగైన పాపాల బరువుతో కృంగి వికలులై ఉన్న జీవుల మీది దయతో, వాళ్ళ పాపభారాన్ని హరించటానికేనేమో అన్నట్లు, లయకారుడవైన నీవు, ఒక ఆటలాగా, బ్రహ్మప్రళయం అనే దానిని కల్పిస్తావు. (దానితో జీవులూ వాళ్ళ పాపాలూ అన్ని ఉనికిలో లేకుండ పోతాయి కదా! ఇది ఉత్ప్రేక్ష మాత్రమే.)

16 వహ్నిః పద్మభవక్షయక్షణజగత్సంహారకార్యోద్యతః
త్వత్ఫాలాక్షిధృతః క్షణేన దహతి బ్రహ్మాణ్డభాండావళిమ్
దాహః కాలజలంధరత్రిపురదేవారాతిచేతోభువాం
తేనైవాచరితః, కియానివ మహాన్, తస్యైష ? సర్వేశ్వర !

మ. సుమహత్పద్మభవాండపంక్తుల లయక్షోభప్రతాపంబుతో
నిమిషార్ధంబునఁ గ్రాఁచి పెంపెసఁగు నీ నేత్రానలజ్యోతి య-
య్యమమీనాంకజలంధరత్రిపురదైత్యాలి న్విజృంభించి భ-
స్మముగాఁ జేయుట నిశ్చయింప నిది దా శౌర్యంబె సర్వేశ్వరా! 16

త్వత్-ఫాల-అక్షి-ధృతః, వహ్నిః = నీ నుదుటి కంట దాల్చిన అగ్ని, పద్మభవ-క్షయ-క్షణ-జగత్-సంహార-కార్య-ఉద్యతః=బ్రహ్మప్రళయసమయంలో

లోకాలను సంహరించటానికి ఉద్యమించి,

బ్రహ్మాణ్డ-భాండ-ఆవళిమ్,క్షణేన, దహతి = బ్రహ్మాండ భాండాలను క్షణంలో కాల్చి వేస్తుంది.

తేన,ఏవ = ఆ అగ్నియే,

కాల-జలంధర-త్రిపుర-దేవారాతి-చేతోభువాం,దాహః, ఆచరితః = యముడ్, జలంధరుడు,త్రిపురాసురులు, మన్మథుడు - వీళ్ళను దహించింది.

తస్య,ఏషః, కియాన్,ఇవ, మహాన్? = దానికి ( ఆ అగ్నికి) ఇది ( వీళ్ళను కాల్చటం) ఏమంత గొప్పది అని?

ప్రళయకాలంలో బ్రహ్మాండాలనే ఒక క్షణం పాటులో బూది చేసే నీ కంటిమంటకు, యముడినో జలంధరుడినో త్రిపురాసురులనో మన్మథుడినో కాల్చటం ఒక లెక్కా? అది ఏమంత పని?

17 జామాత ర్యవధీరణాం త్వయి వహన్ దుర్ధీ, ర్విశైవ త్వయా,
దక్షో నామ విరించిమానససుతో రూక్షో యియక్షుః పురా,
త్వద్రోషోద్భవవీరభద్రనిహతః సో ఽ భూత్; న కార్యం చ తత్,
యద్దేవాహితమస్తి ; తస్య న శుభం కర్తు శ్చ సర్వేశ్వర !

మ. అతిదక్షుండగు దక్షుఁ డీజగములో యాగంబు సల్లక్షణ-
స్థితిగాఁ జేయుచునుండి మిము మది నుద్దేశింపమిం జేసి తా
హతుఁడయ్యెం దుది నట్టికార్యములుఁ బొందై యుండునే కర్తస-
మ్మతితో జేయని దుర్మదుండు మనునే భావింప సర్వేశ్వరా! 17

పురా, దక్షః నామ, విరించి-మానస-సుతః ,సః = పూర్వం, బ్రహ్మ

మానసపుత్రుడైన దక్షుడనేవాడు, అతడు,

జామాతరి, త్వయి, అవధీరణాం, వహన్, రూక్షః = అల్లుదవైన నీ మీద అవజ్ఞను పూని, కోపగించుకొని,

దుర్ధీః, త్వయా,వినా,ఏవ,యియక్షుః = దుర్బుద్ధి ఐ, నీవు లేకుండనే యజ్ఞ చేయగోరి,

త్వత్-రోష-ఉద్భవ-వీరభద్ర-నిహతః , అభూత్ = నీ కోపంనుండి పుట్టిన వీరభద్రుడిచేత హతుడైనాడు.

యత్,దేవ-అహితం,అస్తి, తత్,న కార్యం చ = ఏది దేవునికి అహితమో అది చేయదగ్గది కాదు,

తస్య, ఆవః, న శుభం, చ = దానిని చేసినవానికి మేలు కలుగదు కూడ.

నీ మీద కోపంతో నీవు లేని యజ్ఞాన్ని చేయబూనిన దక్షుడు, నీ రోషంద్వారా ఉద్భవించిన వీరభద్రునిచేతిలో చచ్చాడు. నియామకుడైన దేవునికి వ్యతిరేకమైన పనిని చేయనూ రాదు, దానిని చేసిన వాడికి మేలు కలుగనూ కలుగదు.

18 ప్రక్షుణ్ణే పదఘట్టనైః క్షితితలే వజ్రప్రపాతాతిగైః,
దోర్దండప్రకరప్రసారనిబిడే దుఃస్థే స్థితే ద్యుస్థలే,
దిక్షు వ్యాళకపాలహారనివహే విక్షిప్యమాణే ముహుః
బ్రహ్మాంతక్షణతాణ్డవం తవ కిమప్యుద్భాతి సర్వేశ్వర !

మ. జగతీచక్రము పాదఘట్టననదృశ్యంబై ప్రవర్తింపఁగా
గగనంబంతయు బాహుమండలసమగ్రవ్యాప్తులం దద్భుతం-

ఱుగ ఘూర్ణిల్ల నజాంత్యవేళల సముద్భూతాంగహారావళుల్

నిగుడం బొంగి నటింతు తాండవమహానృత్యంబు సర్వేశ్వరా! 18

వజ్ర-ప్రపాత-అతిగైః, పద-ఘట్టనైః, క్షితి-తలే, ప్రక్షుణ్ణే = వజ్రపు పాటులను మించిపోతున్న పాదఘట్టనలతో నేల దుమ్ము అగుతూ ఉండగా,

దోః-దండ-ప్రకర-ప్రసార-నిబిడే, ద్యుః-స్థలే, దుఃస్థే, స్థితే = భుజదండాల ప్రసారాలతో నిండి ఆకాశం కష్టదశను పొంది ఉండగా,

వ్యాళ-కపాల-హార-నివహే,ముహుః ,దిక్షు, విక్షిప్యమాణే= పాముల మాలలు, పుర్రెల దండలు, మాటిమాటికి అన్ని దిక్కులకు విసరబడుతూ ఉండగా,

బ్రహ్మాంత-క్షణ-తాణ్డవం, తవ, కిం,అపి, ఉద్భాతి = బ్రహ్మప్రళయసమయంలో నీ తాణ్డవం, ఒకానొక అనిర్వచనీయమైనదై వెలుగుతూ ఉంటుంది.

బ్రహ్మప్రళయసమయంలో నీవు చేసే ఆ తాండవంలో, నీ కాలి తాకిడికి నేల దుమ్మై పోతుంది. చేతులు అంతటా చాచటంతో, ఆకసం ఇరకటమై ఉంటుంది. నీ మెడలోని పాపసరులు, పునుక దండలు, అన్ని దెసలకూ ఎగురుతూ ఉంటాయి. నీ ఆ తాండవం, చెప్ప నలవి గానిది.

19 త్వన్నిష్ఠా ఽఖిలకర్తృతేతి చ, తవ ప్రాధాన్య మస్తీత్యతః,,

స్వీయార్థాః వృషధాతృముఖ్యదివిజై ర్లభ్యాః ప్రసాదాత్తవ,

అన్యప్రార్థనయా ప్రయత్నశతతో ఽప్యేషాం న సిద్ధార్థతా,

త్వాదృక్తా నహి కస్యచిత్తు దివిషన్మాత్రస్య సర్వేశ్వర !

మ. అమరేంద్రాబ్జభవాళి కెన్నఁ దుది నీ వాదిం బ్రసాదింప న-

ర్థము సిద్ధించుచునుండుఁగాని సురమాత్రుం గోరిన న్వీరి కా-

ర్యము సిద్ధింప దనేకమార్గములఁ బ్రారంభించిరే నిశ్చయా-
ర్థముగా నీవ సమస్తకర్త వగుటం దర్కింప సర్వేశ్వరా! 19

అఖిల-కర్తృతా- త్వత్-నిష్ఠా,ఇతి, చ = అంతటికి కర్తృత్వము నీయందు ఉన్నది అనీ,

తవ, ప్రాధాన్యం, అస్తి,ఇతి,చ = నీకు ప్రాధాన్యం ఉన్నది అనీ,

వృష-ధాతృ-ముఖ్య-దివిజైః, స్వీయఅర్థాః , తవ, ప్రసాదాత్, లభ్యాః = ఇంద్రుడు బ్రహ్మ మొదలైన దేవతల స్వీయప్రయోజనాలు నీ దయవలన పొందదగ్గవి.

అన్య-ప్రార్థనయా, ప్రయత్న-శతతః,అపి, ఏషాం, న, సిద్ధార్థతా = వేరొకరిని కోరటం ద్వారా నూరుల ప్రయత్నాలతోకూడ వాళ్ళకు అనుకొన్నవి సిద్ధించవు.

కస్యచిత్, దివిషన్మాత్రస్య, తు, త్వాదృక్తా, న,హి = ఎవడికో దేవతామాత్రమైన వాడికి నీతోసాటిగా ఉండటం కుదరదుగదా!

అంతటికీ నీవే కర్తవు గాబట్టి, నీకు ప్రాధాన్యం ఉన్నది గాబట్టీ, ఇంద్రాది దేవతలకు కావలసినవి నీవు దయదలచి ఇవ్వవలసినవే. కాక, మరొకరిని వేడితే ఎంత ప్రయత్నించినా వాళ్ళకు కార్యసిద్ధి కలుగనే కలుగదు. దేవత ఐనంతమాత్రానికి, ఎవడికి నీ అంత శక్తి ఉంటుంది?

20 స్తోత్రోక్త్యర్చనవాచికాంగికవిధే భక్త్యాహ్వయే నాటకే
దేహాహార్యవిధే జనః స్వనటనై ర్యావన్న తుష్ట్యై తవ,
నానాజీవిజదేహవేషకలనః సంసారరంగే నట-
స్తావత్ జీవననాటకే స దధతే పాత్రాణి సర్వేశ్వర !

మ. అమరంగా స్ఫుటభక్తినాటకము భాషాంగక్రియాంగాభిర-

మ్యముగాఁ జూపిన మెచ్చి మీరిల బలే యన్నంతకున్ యోనిగే-
హములన్ రూపులు వన్నుకొంచును నటుండై వచ్చి సంసారరం-
గములోనం బహురూపమాడు వెలయంగా జీవి సర్వేశ్వరా! 20

స్తోత్ర-ఉక్తి-అర్చన-వాచిక-ఆంగిక-విధే = స్తోత్రవచనాలు వాచికంగాను, అర్చనలు ఆంగికంగాను ఉన్నది,

దేహ-ఆహార్య-విధే = దేహం అనేది వేషపు విధంగా ఉన్నది ఐన,

భక్తి-ఆహ్వాయే, నాటకే = భక్తి అనే పేరుగల నాటకంలో.

స్వ-నటనైః, జనః, యావత్, తవ, తుష్ట్యై,న=తన నటనలతో జనుడు ఎంతవరకు నీ సంతోషానికి కానివాడో (=నిన్ను మెప్పించడో),

తావత్,సః = అంతవరకు, వాడు,

సంసార-రంగే, జీవన-నాటకే = సంసారం అనే రంగస్థలంమీద, జీవితం అనే నాటకంలో,

నానా-జీవిజ-దేహ-వేష-కలనః, నటః , పాత్రాణి, దధతే= ఎన్నెన్నో జీవులకు పుట్టిన శరీరాలు అనే వేషాలు వేసుకొని,నటుడై, పాత్రలను ధరిస్తూ ఉంటాడు.

శరీరమే వేషంగా, స్తుతులు వాచికాభినయంగా, పూజలు ఆంగికాబినయంగా ఉండే భక్తి అనే నాటకంలో తన నటనతో నిన్ను సంతసపరచేవరకు, జనుడు, సంసారం అనే రంగస్థలం మీద, జీవితం అనే నాటకంలో నటిస్తూ, రకరకాల శరీరాలు అనే వేషాలతో పాత్రలను ధరిస్తూనే ఉంటాడు. భక్తితోనే ముక్తి అని.

21 లక్ష్మీశస్య రమాఢ్యతా, నిపుణతా వాణీపతే-,ర్వైభవం
దేవేంద్రస్య, మహామహో దినమణేః, రూపం మనోజన్మనః ,

కోవాప్యే ష్వభిలాషవాన్ భవతు వా, త్వద్భక్తిధన్యాత్మనః
సర్వం తాదృశ మస్థిరం తృణకణప్రాయం హి సర్వేశ్వర !

శా. శ్రీవత్సాంకు రమావిశేషతయు వాక్ఛ్రీనాథు చాతుర్యమున్
దేవాధీశ్వరు వైభవోన్నతియు నా తిగ్మాంశు తేజంబు శ్రీ-
దేవీనందను రూపవిభ్రమము చింతింపంగ నీ భక్తిస-
ద్భావాత్ముండగు పుణ్యమూర్తికి దృణప్రాయంబు సర్వేశ్వరా! 21

లక్ష్మీశస్య, రమా-ఆఢ్యతా, వాణీపతేః, నిపుణతా,దేవేంద్రస్య, వైభవం= విష్ణువు సంపదాధిక్యము, బ్రహ్మ నైపుణ్యము, ఇంద్రుడి వైభవము,
దినమణేః, మహత్-మహః, మనోజన్మనః ,రూపం = సూర్యుడి మహాతేజస్సు, మన్మథుడి రూపము -
ఏషు, కః,వా,అపి, అభిలాషవాన్, భవతు, వా = వీటిపట్ల ఇంకెవడన్న కోరిక ఉన్నవాడు కావచ్చు గాక!
త్వత్-భక్తి-ధన్య-ఆత్మనః = నీ పట్ల భక్తితో మనసు ధన్యమైన వాడికి మాత్రం, అ-స్థిరం, తాదృశం, సర్వం,తృణ-కణప్రాయం, హి = శాశ్వతం కాని అలాంటిది అంతా గడ్డిపోచ ముక్కతో సమానం గదా!
విష్ణువంత సంపన్నుడు కావాలని కాని, బ్రహ్మ అంత నిపుణుడు కావాలని కాని, ఇంద్రుడంతటి వైభవవంతుడు కావాలని కాని, సూర్యుడంతటి తేజస్వి కావాలని కాని, మన్మథుడంతటి అందగాడు కావాలని కాని, కోరిక ఉన్న వాడు ఎవడన్న ఉంటే ఉండవచ్చు గాక! కాని, అదృష్టం బాగుండి మనసులో నీ భక్తి కుదురుకొన్న వాడికి మాత్రం, అశాశ్వతమైన అలాంటివన్నీ గడ్డిపరక

ముక్క వంటిపే.

22 సద్భక్తాంఘ్రితలానుషక్తధరణీరేణు శ్చ ఫాలే ధృతో
యై, స్తేషా మపవర్గమార్గచరణం సంసిద్ధ మిత్యుచ్యతే,
ఫాలే భక్తపవిత్రపాణికలితం ప్రీత్యా ధృతం భస్మ చేత్,
వక్తుం తత్ఫల మేతదిత్యపి చ కః శక్నోతి సర్వేశ్వర !

మ. ఇల సద్భక్తుల పాదధూళిపటలం బేమర్త్యఫాలంబునం
జిలుకు న్వాఁ డపవర్గనాథుఁ డనినన్ సిద్ధంబుగా వారి ని-
ర్మలహస్తార్పితభూతిఁ బ్రీతి నొసలారం బూయు విశ్వాసికిన్
ఫలమూహించి విధించి యెవ్వరికిఁ జెప్పన్వచ్చు సర్వేశ్వరా! 22

సద్భక్త-అంఘ్రి-తల-అనుషక్త-ధరణీ-రేణుః, చ, యైః, ఫాలే, ధృతః = నిక్కపు భక్తుల పాదాలకు అంటుకొన్న మట్టి రేణువును ఎవరు నుదుట పెట్టుకొంటారో, తేషాం, అపవర్గ-మార్గ-చరణం, సంసిద్ధం,ఇతి, ఉచ్యతే =వాళ్ళకు ముక్తిమార్గంలో నడవటం సిద్ధించిందని అంటారు.

భక్త-పవిత్ర-పాణి-కలితం, భస్మ, ప్రీత్యా, ఫాలే,ధృతం, చేత్ = భక్తుల పవిత్రమైన చేతులతో పెట్టిన భస్మాన్ని నుదుట తాల్చితే జనుక,

తత్-ఫలం , ఏతత్,ఇతి, వక్తుం,అపి, చ కః, శక్నోతి? = దాని ఫలితం ఇది అని చెప్పటానికైన సమర్థుడు ఎవడు?

భక్తుల పాదధూళిని బొట్టుగా పెట్టుకొంటేనే ముక్తిమార్గం సిద్ధిస్తున్నప్పుడు, ఆ భక్తులు తమ పవిత్రహస్తాలతో పెట్టిన విభూతిని నుదుట ధరించిన దానికి ఇదీ ఫలం అంటూ చెప్పటానికి మాత్రం ఎవడివల్ల ఔతుంది?

23 నానాతీర్థనిమజ్జనాత్సుఖతరం ప్రాప్నోతి పుణ్యం జనః
శీర్షే కించిదిహైవ భక్తజనతాపాదాంబుసంప్రోక్షణాత్,
సక్లేశం ఖలు తీర్థసేవన మితి స్తోకం తు పుణ్యం తతః,
నిష్క్లేశం చ, దదాతి భక్తపదవా ర్మోక్షం చ, సర్వేశ్వర!

మ. పలుతీర్థంబులఁ గ్రుంకుకంటె మహిలో భక్తాంఘ్రిపానీయముల్
తలమీఁదం జిలికించుకొన్న శుచి, తీర్థం బాడ భారంబు త-
త్ఫల మత్యల్పము, భక్తపాదయుగళాంభఃస్పర్శ నిర్భారమై
యలరున్ శాశ్వతభుక్తిముక్తిఫలదంబై యుండు సర్వేశ్వరా! 23

జనః, నానా-తీర్థ-నిమజ్జనాత్=మనిషి, ఎన్నెన్నో తీర్థాలలో మునగటంకంటె,
శీర్షే, కించిదివ, భక్త-జనతా-పాద-అంబు-సంప్రోక్షణాత్, ఏవ = తల మీద, ఏ
కొంచెమో అన్నట్లుగా, భక్తుల పాదజలాన్ని చల్లుకోవటంతోనే
సుఖతరం పుణ్యం ప్రాప్నోతి = సులభతరంగా పుణ్యాన్ని పొందుతాడు.
తీర్థ-సేవనం, ఇతి, స-క్లేశం, ఖలు = తీర్థాలను సేవించటం అన్నది కష్టాలతో
కూడుకొన్నది కదా!
తతః, పుణ్యం, తు, స్తోకం = దానివలన వచ్చే పుణ్యమేమో ,కొంచెం!
భక్త-పద-వాః, నిః-క్లేశం, చ, మోక్షం దదాతి, చ = భక్తుల పాదజలం, కష్టాలు
లేనిది, మోక్షాన్ని ఇచ్చేది కూడ.
కష్టపడి ఏవేవో తీర్థాలలో క్రుంకిన వానికంటె, భక్తుల పాదజలాన్ని రవ్వంత
తలమీద చిలుకరించుకొన్న వానికి సులభంగా పుణ్యం దక్కుతుంది. తీర్థాలకు
పోవటమంటే ప్రయాసతో కూడిన పని, దానివలన దక్కే పుణ్యం కొద్ది మాత్రమే.

భక్తపాదజలమో, కష్టమన్న మాటే లేనిది, పైగా మోక్షాన్ని కూడ ఇచ్చేది.

24 భక్తానాం యది దర్శనం భవతి, తత్ తీర్థం తు; గోష్ఠీ చ తైః,,
తేషాం సప్రణయా చ దృష్టి, రితి న స్తీర్థాంబుధి ర్జంగమః,
తం హిత్వా త్వవివేకినో భువి జనాః సర్వత్ర గత్వా కథం
తీర్థానీతి నదీజలేషు నితరాం మజ్జంతి సర్వేశ్వర !

మ. రమణన్ భక్తసమగ్రదర్శనము తీర్థశ్రేణి తద్గోష్ఠి తీ-
ర్థము తద్దివ్యదయావలోకనము తీర్థంబెన్నఁగా నిట్టి జం-
గమతీర్థాంబుధి నోలలాడక వివేకభ్రష్టులై పోయి లో-
కములోఁ దీర్థములంచు నేఱులు నొరంగా నేల సర్వేశ్వరా! 24

భక్తానాం, దర్శనం, భవతి,యది, తత్, తీర్థం, తు = భక్తుల దర్శనం కలిగితే, అది తీర్థమంటే.

తైః, గోష్ఠీ, చ, తీర్థం = ఆ భక్తులతో గోష్ఠి కూడ తీర్థమే.

తేషాం, స-ప్రణయా, చ, దృష్టిః, చ, తీర్థం= ఆ భక్తుల ప్రేమపూర్వకమైన చూపు కూడ తీర్థమే.

ఇతి, నః, జంగమః, తీర్థ-అంబుధిః = ఈ ప్రకారంగా మాకు నడచే తీర్థసముద్రం ఉన్నది.

తం, తు, హిత్వా, భువి, అవివేకినః, జనాః, సర్వత్ర, గత్వా = దానినేమో (ఆ నడచే తీర్థసముద్రాన్ని ) వదలిపెట్టి, లోకంలో అవివేకులు, అంతట తిరిగి,

తీర్థాని,ఇతి,నదీ-జలేషు, కథం, నితరాం, మజ్జంతి ?= తీర్థాలు అంటూ నదుల నీళ్ళలో ఎలా (=ఎందుకు) తెగ మునుగుతారో!

భక్తులను కలిసినా, వాళ్ళతో మాటలాడినా, వాళ్ళు మనలను ప్రేమతో చూచినా, అదే తీర్థమంటే. అలా మనకు నడచే సముద్రతీర్థమే ఉండగా, దానిని వదలివేసి, తెలివిమాలిన జనం లోకంలో, ఎక్కడెక్కడో తిరిగి, తీర్థాలని చెప్పి నదుల నీళ్ళలో తెగ మునుగుతారెందుకో!

25 లింగం నామ, స సర్వతీర్థవిసరో యో వర్తతే మూర్తిమాన్,
తల్లింగం ఖలు భక్తకంధరధృతం విభ్రాజతే నిత్యశః,
తస్మాత్ 'కిం ఖలు తీర్థ ముత్తమ' మితి ప్రశ్నస్య వచ్మ్యుత్తరం
'తీర్థానాం తవ భక్త ఏవ పరమం భాతీ' తి సర్వేశ్వర !

మ. కమనీయంబగు సర్వతీర్థములు లింగంబున్నచో మూర్తిమం-
తములై యొప్పుచునుండు లింగమును దాత్పర్యంబుతో భక్తగా-
త్రములం దెప్పుడు నుండుఁ గాన మహిలోఁ దత్త్వార్థ మూహింపఁ దీ-
ర్థములం దెల్లను దివ్యతీర్థము భవద్భక్తుండు సర్వేశ్వరా! 25

లింగం నామ = లింగం అంటే,

మూర్తిమాన్, వర్తతే, సర్వ-తీర్థ-విసరః, యః, సః = రూపు దాల్చి నడచే అన్ని తీర్థాల సమూహం ఏదో అదే.

తత్-లింగం, నిత్యశః, భక్త-కంధర-ధృతం, విభ్రాజతే, ఖలు = ఆ లింగం, ఎల్లప్పుడు భక్తుల మెడలలో తాల్చబడి వెలుగుతూ ఉంటుంది కదా!

తస్మాత్ = కాబట్టి,

'ఉత్తమం, తీర్థం, కిం, ఖలు?' ఇతి, ప్రశ్నస్య = 'ఉత్తమమైన తీర్థం ఏది?' అనే ప్రశ్నకు,

'తీర్థానాం, తవ, భక్తః, ఏవ, పరమం, భాతి', ఇతి, ఉత్తరం, వచ్మి = 'తీర్థాలలో నీ భక్తుడే ఉత్తమతీర్థమై వెలుగొందుతాడు.' అని సమాధానం చెప్తుతాను. శివలినగం అంటే, నడుస్తూ ఉన్న తీర్థసమాహారం. ఆ లింగం ఎప్పుడూ నీ భక్తుల మెడలలో ఉంటుంది కాబట్టి, 'ఉతమమైన తీర్థం ఏది?' అని అదిగితే, ' నీ భక్తుడే ఉత్తమతీర్థం.' అని చెప్పుతాను.

26* ధీశక్త్యా, వసునా, తనూపటుతయా, క్లేశేన సాధ్యా, న్నృణాం
స్వాధ్యాయాత్, యజనాత్, వ్రతానుసరణాత్, తీర్థావగాహాదపి,
మేధావిత్తతనూబలై రపి వినా త్వద్భక్తపాదార్చనం
సర్వేషాం సుకరం ప్రయచ్ఛతి మహత్ పుణ్యం తు, సర్వేశ్వర !

మ. ధరణిం దీర్థములాడుకంటె నతిమోదం బొప్ప యజ్ఞంబులం
బరగం జేయుటకంటె సువ్రతములొప్పన్ వేదశాస్త్రార్థత-
త్పరుఁడై యాదటఁ జల్పుకంటె మది నుత్సాహించి నీ భక్తిమ-
త్పురుషశ్రేష్ఠులఁ బూజసేయుట మహాపుణ్యంబు సర్వేశ్వరా! 26

ధీ-శక్త్యా, వసునా, తనూ-పటుతయా, క్లేశేన,సాధ్యాత్ = తెలివితోను, ధనంతోను, మేని బలిమితోను, కష్టంతోను సాధించేదైన,
స్వాధ్యాయాత్, యజనాత్, వ్రతానుసరణాత్ = వేదాధ్యాయంకంటె, యాగాలు చేయటంకంటె, వ్రతాలను అచరించటంకంటె,
తీర్థావగాహాత్,అపి,నృణాం = తీర్థాలలో మునగటంకంటె కూడ, జనులకు,
మేధా-విత్త-తనూబలైః,అపి,వినా=తెలివి, ధనం, దేహబలములు లేకుండకూడ
సర్వేషాం, సుకరం, త్వత్-భక్త-పాద-అర్చనం = అందరకు సుకరమైన, నీ

భక్తుల పాదపూజ,

మహత్ ,పుణ్యం, తు, ప్రయచ్ఛతి = ఎంతో పుణ్యాన్ని ఇస్తుంది.

వేదాధ్యయనానికి గట్టి బుర్ర ఉండాలి. యజ్ఞాదులను చేయటానికి డబ్బు కొల్లగా కావాలి. తీర్థక్షేత్రాలను సందర్శించాలంటే మేని బలిమి అవసరం. అవేవీ లేకుండా అందరకు సుకరమైనది నీ భక్తుల సేవ. ఆ భక్తుల పూజను చేస్తే చాలు,ఎంతో పుణ్యం వస్తుంది.

27 భావత్కామలతత్త్వనిర్ణయకళానిష్ణాతభక్తావళీ-
గోష్ఠీతోషసముద్రమజ్జనవిధిం హిత్వా , ప్రయత్నాత్కృతాత్
నాశో నాస్తి, పరం సమస్తజగతీతీర్థాంబునిర్మజ్జనాత్,
నానాజన్మసమార్జితామితతమఃపంకస్య సర్వేశ్వర !

మ. భవదీయామలతత్త్వనిర్ణయకళాప్రఖ్యాతసద్భక్తపుం-
గవగోష్ఠీసుఖవార్ధిలోనఁ గడువేడ్కం దేలినం గాక యీ
భువిలోఁ దీర్థజలంబులం గడగినం బోనేర్చునే ఘోరదు-
ర్భవసంఘాకలితాత్మతామసమహాపంకంబు సర్వేశ్వరా! 27

భావత్క-అమల-తత్త్వ-నిర్ణయ-కళా-నిష్ణాత-భక్త-ఆవళీ-గోష్ఠీ-తోష-సముద్ర-మజ్జన-విధిం = నీ స్వచ్ఛతత్త్వాన్ని తెలిపే విద్యలో ఆరితేరిన భక్తులతో గోష్ఠివలన కలిగే సంతోషం అనే సముద్రంలో మునుగటానిని

హిత్వా = వదలివేసి,

ప్రయత్నాత్, కృతాత్ = కష్టపడి చేసిన

సమస్త-జగతీ-తీర్థ-అంబు-నిర్మజ్జనాత్, పరం = లోకంలోని అన్ని తీర్థాల

నీటిలో మునగటంవలన మాత్రమే

నానా-జన్మ-సమార్జిత-అమిత-తమః-పంకస్య = పెక్కు పుట్టువులలో పెచ్చుకొన్న మేరలేని పాపాలు అనే మకిలికి

నాశః న,అస్తి = నాశనం ( =పోవటం) కలుగదు.

నీ తత్త్వాన్ని వివరించి చెప్పగలిగే భక్తులతో సంగంవలన వచ్చే సంతోషమే ఒక గొప్ప సముద్రతీర్థంలో మునగటం వంటిది. దానిని వదలుకొని, దేశంలో ఉన్న అన్ని తీర్థాలలో మునిగినంతమాత్రాన, జన్మల తరబడి పోగు పడి ఉన్న పాపాలు వదలవు.

28 గత్వా ప్రాక్తనభక్తనిర్మితమహాక్షేత్రాణి భక్త్యా జనాః
శ్రీశైలాదిమహాస్థలాని, వృజినై ర్ముచ్యంత ఏవాద్య చ,
తాదృగ్భక్తవరాన్ స్వయం యది జనః ప్రత్యక్షమేవేక్షతే,
నిఃశంకం హ్రియతే హి తస్య సకలం పాపం చ సర్వేశ్వర!

మ. ధరణిం బ్రాక్తనభక్తనిర్మితమహాస్థానంబులై యొప్పు శ్రీ-
గిరిముఖ్యంబగు దివ్యతీర్థములు భక్తిం జూచిరే వారి దు-
స్తరదోషంబులు వాయునన్న మఱి సాక్షాద్భక్తులం జూచినం
బరమార్థంబుగఁ బాయదే నరుల పాపంబెల్ల సర్వేశ్వరా! 28

ప్రాక్తన-భక్త-నిర్మిత-మహా-క్షేత్రాణి = తొలి కాలపు భక్తులు నిర్మించిన గొప్ప క్షేత్రాలైన

శ్రీశైల-ఆది-మహా-స్థలాని, భక్త్యా, గత్వా, జనాః = శ్రీశైలం మొదలైన గొప్ప తావులకు భక్తితో పోయి, జనులు

అద్య, చ, వృజినైః, ముచ్యంతే, ఏవ = నేటికి కూడా పాపాలను పోగొట్టు కొంటూనే ఉన్నారు.

తాదృక్-భక్త-వరాన్, స్వయం, జనః, ప్రత్యక్షం,ఏవ,ఈక్షతే యది = అటువంటి భక్తశ్రేష్ఠులను మనిషి తానే కనుక ప్రత్యక్షంగా చూస్తే గనుక,

తస్య, పాపం, సకలం, చ, నిఃశంకం, హ్రియతే, హి = వాని పాపం మొత్తం నిస్సందేహంగా పోతుంది గదా!

పాత కాలపు భక్తులు ఏర్పరచిన పుణ్యక్షేత్రాలను నేటి కాలంలో దర్శించినా కూడ జనం పాపాలు పోతూనే ఉన్నాయి కదా! మరి, అలాంటి మహాభక్తులనే కనుక కళ్ళార చూస్తే, జనం పాపాలు పోతాయి అనటానికి ఏమిటి సందేహం?

29 దూరాదేవ కృతం హృదా ఒప్యఘహరం భక్తాంఘ్రిసంపూజనం,
సర్వాంగీణసమగ్రశుద్ధికరణం భక్తాంఘ్రిసంస్పర్శనం,
సాక్షాత్త్వత్సదయావలోకనఫలం భక్తాత్మసంతోషణం,
భక్తారాధనతో న సాధ్య మితి య, త్తన్నాస్తి సర్వేశ్వర !

మ. కని సద్భక్తుల కంత నంతఁ గడువేడ్కన్ హృత్ప్రణామంబు సే-
సినమాత్రం జెడు సర్వదోషములు తచ్ఛ్రీపాదము ల్మట్టి మ్రొ-
క్కిన సర్వాంగసమగ్రశుద్ధియగు భక్తిన్ వారికిం బ్రీతిచే-
సినఁ ద్వద్దివ్యదయావలోకనఘనశ్రీ లొందు సర్వేశ్వరా! 29

దూరాత్,ఏవ, హృదా, కృతం, అపి = దూరంనుండే మనసులో చేసినదైనా,

భక్త-అంఘ్రి-సంపూజనం,అఘ-హరం=భక్తుల పాదపూజ,పాపాలను పోగొట్టేది.

భక్త-అంఘ్రి-సంస్పర్శనం, సర్వాంగీణ-సమగ్ర-శుద్ధి-కరణం = భక్తుల

పాదాలను తాకటం అనేది, శరీరానికంతటకు పూర్తి శుద్ధిని కలిగించేది.
భక్త-ఆత్మ-సంతోషణం = భక్తుల మనసులకు సంతోషం కలిగించటం అనేది,
సాక్షాత్, త్వత్-స-దయా-అవలోకన-ఫలం = సాక్షాత్తు నీవు దయతో
చూచినంతటి ఫలాన్ని ఇస్తుంది.
భక్త-ఆరాధనతః, సాధ్యం,న,ఇతి,యత్,తత్,న,అస్తి = భక్తులను
పూజించటంవలన సాధ్యం కానిది అంటూ లేదు.
దూరంగా ఉండి మనసులోనే భక్తులకు ఒక నమస్కారం పెట్టినా పాపాలు
పోతాయి. వాళ్ళ పాదాలను తాకితే ఒళ్ళంతా శుద్ధి చేసుకొన్నట్లే. వాళ్ళు
సంతసపరిస్తే, శివుడి అనుగ్రహమే కలిగినట్లు లెక్క.

30 త్వత్తత్త్వస్య వివేచనే బహువిధై ర్మార్గై ర్విచార్యాసకృత్,
నిష్కృష్టుం తదిదం తథేత్యకుశలా బ్రహ్మాచ్యుతాద్యా అపి,
యేషాం భక్తివశాత్, కరామలకవత్ భాసి త్వ మంతః సతాం,
తేషాం వర్ణయితుం మహత్త్వమథ కః శక్నోతి సర్వేశ్వర !

మ. జలజాతప్రభవాచ్యుతాదులు మదిం జర్చించి చర్చించి నీ
కల రూపారయలేక చిక్కులఁ బడంగా నిన్ను హస్తార్పితా-
మలకవ్యాప్తికిఁ దెచ్చి యేర్పఱచి సంబంధించి చేకొన్న భ-
క్తుల శౌర్యం బుపమింప నెవ్వఁడు సమర్థుం డింక సర్వేశ్వరా! 30

త్వత్-తత్త్వస్య, వివేచనే = నీ తత్త్వాన్ని ఏర్పరచటంలో
బహు-విధైః, మార్గైః, అ-సకృత్,విచార్య = రకరకాల పద్ధతులతో పెక్కు
మారులు చర్చించి/ఆలోచించి,

తత్,ఇదం, తథా,ఇతి నిష్కృష్టం = ' అది ఇదీ, ఇలా ఉంటుందీ' అని తేల్చటానికి,

బ్రహ్మ-అచ్యుత-ఆద్యాః, అపి, అ-కుశలాః = బ్రహ్మ విష్ణువు మొదలైనవాళ్ళే చాలకపోయారు.

భక్తివశాత్, కరామలకవత్, త్వం యేషాం, సతాం, అంతః, భాసి = భక్తికొద్దీ, అరచేతిలో ఉసిరిక కాయలాగ, నీవు ఏ సజ్జనుల మనసులలో భాసిస్తావో,

తేషాం  మహత్త్వం వర్ణయితుం అథ కః శక్నోతి = వాళ్ళ గొప్పదనాన్ని చెప్పటానికి ఇక ఎవడు చాలుతాడు?

నీ తత్త్వాన్ని తెలుసుకోవటం హరిబ్రహ్మాదులకే సాధ్యం కాలేదు. మరి, అరచేతిలో ఉసిరిక కాయను తిప్పినట్లు, భక్తితో నిన్ను లోబరచుకొని మనసులో నిలుపుకొన్న భక్తుల మహిమను చెప్పాలంటే ఎవడివలన ఔతుంది?

31 లింగం భక్తజనాంతరంగనిలయం, తల్లింగమేవాఖిల-
బ్రహ్మాండప్రకరస్య వాసభవనం త్వత్కల్పితస్యాస్య, తత్,
తృప్తే భక్తగణే తు తృప్యతి తతో లింగం చ, లింగే తథా
తృప్తే తృప్తి ముపైతి తన్మహిమతో విశ్వం చ, సర్వేశ్వర !

మ. అమరన్ భక్తగణాత్మమధ్యమము లింగావాస మీ లింగ మ-
ధ్యమముం బద్మభవాండభాండనిలయంబై యుండుట భక్తతృ-
ప్తిమహాలింగము తృప్తియై మహిమ నుద్దీపించుఁ దల్లింగతృ-
ప్తిమహత్త్వంబున నీ సమస్తమును దృప్తిం బొందు సర్వేశ్వరా! 31

**తెలుగు మూలము :: యథావాక్కుల అన్నమయ్య-13 వ శతాబ్ది.**

లింగం, భక్త-జన-అంతరంగ-నిలయం = లింగం అనేది, భక్తుల మనసులలో నెలవై ఉన్నది.

త్వత్-కల్పితస్య-అస్య, అఖిల-బ్రహ్మాండ-ప్రకరస్య, వాస-భవనం = నీవు కల్పించిన ఈ బ్రహ్మాండలకన్నిటికి నివాసస్థానము,

తత్,లింగం,ఏవ = ఆ లింగమే.

తత్ = కాబట్టి,

భక్త-గణే, తృప్తే, తు, తతః, లింగం, చ, తృప్యతి = భక్తులు సంతసిస్తే గనుక, లింగంకూడ సంతసిస్తుంది.

లింగే, తథా, తృప్తే = లింగం ఆ విధంతా సంతసపడితే,

తత్-మహిమతః, విశ్వం, చ, తృప్తిం, ఉపైతి = ఆ మహిమవలన, లోకంకూడ సంతసపడుతుంది.

32** త్వాం పశ్యన్, హృది చింతయ, న్నభిలషన్, త్వద్వర్ణనేహాం వహన్,
సంకోచం చ జహత్, స్తువ, న్నథ తపన్, ధ్యాయన్, త్యజన్నస్మితాం,
స్వాం సంస్థా మపి విస్మర న్నవ జనో భక్తో జయత్యుచ్చకై-
రాభి స్త్వాం దశభి ర్దశాభి రచలద్భక్త్యైవ సర్వేశ్వర !

మ. అనురాగంబున నిన్నుఁ జూచుఁ దలపోయన్ జొక్కుఁ గాంక్షించు వ-
ర్ణన సేయం దమకించు సిగ్గు విరియన్ బ్రార్థించు శోషించు నం-
త నెదన్ ధ్యానము దాల్చుఁ దన్ను మఱచుం దానీ దశావస్థలం
దనరంగా మది నిన్ను డక్కఁ గొను సద్భక్తుండు సర్వేశ్వరా! 32

( దీనిలో దశావస్థలు అన్నాడుకాని, దశలు పది రాలేదు. ఎనిమిదే వచ్చాయి.

' సిగ్గు విడుచున్' అనే పాఠం ఉన్నదనుకొన్నా తొమ్మిదే ఔతున్నాయి. నేను కొంత స్వతంత్రించి రెండిటిని కలిపి పది చేసాను. విజ్ఞులు తెలపాలి.)

త్వాం, పశ్యన్, హృది, చింతయన్, అభిలషన్ = (1)నిన్ను చూస్తూ, (2)మనసులో నిన్ను తలచుకొంటూ, (3) నిన్ను కోరుకొంటూ,

త్వత్-వర్ణన-ఈహాం, వహన్ = (4) నీగురించి చెప్పుకొనగోరుతూ,

సంకోచం, చ జహాత్, స్తువన్, అథ తపన్ = (5) జంకును వదలుతూ, (6) స్తుతిస్తూ,(7) తపిస్తూ,

ధ్యాయన్, అస్మితాం, త్యజన్ = (8) నిన్ను ధ్యానిస్తూ, (9) అహంకారాన్ని వదలుకొంటూ,

స్వాం, సంస్థాం, అపి, విస్మరన్ = (10) తన ఉనికినే మరుస్తూ,

తవ, జనః, భక్తః =నీ వాడైన భక్తుడు,

ఆభిః, దశభిః, దశాభిః , అ-చలత్, భక్త్యా, ఏవ = ఈ పది దశలతోను, చెక్కు చెదరని భక్తితో మాత్రమే

త్వాం, ఉచ్చకైః, జయతి = నిన్ను మిక్కిలిగా గెలుచుకొంటాడు.

పైన చెప్పిన పది రకాల దశలలో ఉండే, చెదరని, భక్తితోనే భక్తుడు నిన్ను లోబరచుకొంటాడు.

33 విజ్ఞో భక్తజనః స్వయోగ్యపథసంచారాత్ చ్యుతశ్చేత్ క్వచిత్,
కుత్రాం నార్హతి, నైవ దోషకలనం, నో శోచనం నో ఉ_ర్వతి.
నాకా న్నాగజగద్గతా సురనదీ సర్వాఘవిధ్వంసినీ ,
వక్రా సా వహతి క్వచిత్క్వచి, దతో నింద్యా ను! సర్వేశ్వర !

తెలుగు మూలము :: యథావాక్కుల అన్నమయ్య-13 వ శతాబ్ది.

మ. ఎలమిన్ భక్తుఁడు వక్రుఁడై నడిచెనే నేపారఁగా దానికిం
గలుషింపం గలహింపఁ గింకిరిపడం గాదెట్టిచోనైన ని-
ర్మలగంగాపృథులప్రవాహ మరయం బ్రస్ఫూర్తిఁ దానెన్ని వం-
కలుగాఁ బాఱిన దాని నొండు వలుకంగాఁ జన్నె సర్వేశ్వరా! 33

విజ్ఞః, భక్తజనః = అన్నీ తెలిసిన భక్తుడైనవాడు,
స్వ-యోగ్య-పథ-సంచారాత్, క్వచిత్, చ్యుతః, చేత్ = తనకు తగిన మార్గంనుండి ఎక్కడైన జారిపోతే గనుక,
సః, కుత్సాం, న,అర్హతి, దోష-కలనం,న,ఏవ,అర్హతి, శోచనం, న అ ర్హతి = అతడిమీద రోత పడకూడదు, అతడిని తప్పు పట్టనే కూడదు, అతనికై వగ పడనూ కూడదు.
నాకాత్,నాగ-జగత్-గతా, సర్వ-అఘ-విధ్వంసినీ, సా,సురనదీ =స్వర్గంనుండి పాతాళానికి చేరుకొన్న ఆ దేవగంగ,
క్వచిత్, క్వచిత్, వక్రా, వహతి = అక్కడక్కడ వంకరగా పారుతుంది.
అతః, నింద్యా, ను! = దీనివలన, నింద్యమౌతుందా ఏమి?
అన్ని తెలిసి కూడ, భక్తుడు తప్పూ దారిన పోయాడంటే ఏదో పెద్ద కారణం ఉండకపోదు. అది తెలియక, దానికి అతడిని తప్పు పట్టటం, రోయటం, అతడినిగురించి బాధపడటమూ, తగవు. ముల్లోఅకాలలో పారే ఆకాశగంగ ఎక్కడో ఒకచోట వంకరగా సాగినంత మాత్రానిని దానిని నిందిస్తారా!

34 బాలః క్రీడితు మల్పసైకతగృహం లింగం చ కృత్వా తవ
ప్రాప్నోతీంద్రపదాధికాని యది, మృత్కాష్ఠేష్టకాశ్మాదిభిః,

యే నిర్మాంతి మహాలయా న్స్తవ జనాః స్వీయాన్వయోద్దీపకాః ,
తేషామున్నతి రీదృశీతి వదితుం కో వేత్తి సర్వేశ్వర !

మ. సికతాధామము నీకుఁ జేసి మదిలోఁ జెన్నొంది క్రీడించు బా-
లకు లింద్రాధికులన్న నీ గుడు లతిశ్లాఘ్యేష్టకాష్ఠాదులన్
సుకుమారంబుగ నెత్తి భూతలములో శోభిల్లు వంశప్రదీ-
పకు సౌభాగ్యము మాన మెవ్వరికిఁ జెప్పన్వచ్చు సర్వేశ్వరా! 34

బాలః, క్రీడితుం, తవ, అల్ప-సైకత-గృహం, లింగం, చ, కృత్వా = పిల్లవాడు, తాను ఆడుకోవటానికి, ఒక చిన్న ఇసుక గూడు, నీ లింగం, చేసి

ఇంద్ర-పద-అధికాని, ప్రాప్నోతి, యది = ఇంద్రపదవిని మించినదానిని పొందుతుంటే,

స్వీయ-అన్వయ-ఉద్దీపకాః = తమ కులాలను వెలిగించేవాళ్ళై,

మృత్-కాష్ఠ-ఇష్టకా-అశ్మ-ఆదిభిః = మట్టి,కలప,ఇటుకలు,రాళ్ళు మొదలైన వాటితో

తవ, మహత్-ఆలయాన్, యే, జనాః నిర్మాంతి = నీకు పెద్ద పెద్ద గుళ్ళను ఎవరు కట్టిస్తారో,

తేషాం, ఉన్నతిః,ఈదృశీ, ఇతి వదితుం, కో, వేత్తి ? = వాళ్ళ ఉన్నతి, ఇలాంటిది అని చెప్పటానికి ఎవడికి తెలుసు?

తన ఆటలలో, ఇసుకతో చిన్న గుడిని శివలింగాన్ని చేసిన పిల్లవాడే స్వర్గాన్ని మించిన స్థానాలను చేరుతాడంటే, ఇక, నానావస్తువులతో చిరకాలం పాటు

నిలిచేటట్లు నీకు పెద్ద పెద్ద గుడులను కట్టించిన వంశోద్ధారకులు ఏ స్థానాలకు చేరుతారో అనేది ఎవడు చెప్పగలడు?

35 శ్రీభ్రాంతాన్ భవిన స్త్వదన్యపథగాన్ దీనాన్ జగత్సంగినః,
స్మర్తుం పూజయితుం చ, లౌకికసుఖా న్యాప్తుం చ భక్త స్తవ,
పూజానాం విషయే, విచారవిషయే చిత్తే మహిమ్న శ్చ తే,
నైవేచ్ఛ, త్యఖిలం తదస్య మనసః కుత్స్నైవ సర్వేశ్వర !

మ. భవదభ్యర్చనవేళలన్ భవుల సంపద్భ్రాంతులన్ దీనమా-
నవులన్ విద్విషులన్ భవాతురుల సన్మానించుటల్, సౌఖ్యము-
ఖ్యవిహారేచ్ఛలు, నీ మహత్త్వములు నిత్యానంద మూహించుచో
భువి నీ భక్తుల కాత్మలో విరసము ల్పుట్టించు సర్వేశ్వరా ! 35

చిత్తే = మనసులో,

తే, పూజానాం-విషయే (సతి సప్తమి)= నీ పూజల విషయం ఉండగా,

తే, మహిమ్నః, విచార-విషయే (సతి సప్తమి), చ = నీ గొప్పదనంయొక్క చర్చనుగురించిన విషయం ఉండగా,

శ్రీ-భ్రాంతాన్, జగత్సంగినః, దీనాన్= సంపదల భ్రమలలో పడ్డ(వాళ్ళను), లోకంతో తగులు పడ్డ(వాళ్ళను), దీనులైన (వాళ్ళను),

త్వత్-అన్యపథగాన్, భవినః = నిన్ను గాక మరొక దారిన పోయే పాపులైన వాళ్ళను ( శైవేతరులను)

స్మర్తుం, పూజయితుం, చ= తలచుకోవటనికి గాని, గౌరవించటానికి గాని,

లౌకిక-సుఖాని, ఆప్తుం, చ = లౌకికసుఖాలను పొందటానికి గాని,

తవ, భక్తః,, న,ఇచ్ఛతి, ఏవ =నీ భక్తుడు కోరనే కోరడు.

తత్, అఖిలం, అస్య, మనసః, కుత్సా, ఏవ = అదంతా అతడి మనస్సుకు రోతయే.

మనసు నీ పూజల పట్ల, నీ మహిమను తెలుసుకోనటం పట్ల మొగ్గి ఉన్న నీ భక్తుడికి , లౌకికజీవితంలో ఇరుకుకొని ఉన్న పాపులను పెద్ద చేసి మెచ్చటం అన్నా, లోకసుఖాలను అందుకో జూడటం అన్నా, రోత.

36 తుష్టైః రౌరవసంస్థితో ఽపి సదయై రింద్రాసనే స్థాప్యతే,
త్వద్భక్తై రమరేశ్వరో ఽపి కుపితైః, సంపాత్యతే రౌరవే
ప్రీతిక్రోధఫలప్రదానపటవో లోకా భవత్సేవకాః,
తేషాం పాటవ మూహితుం భువి న కో ఽపీశో ఽస్తి సర్వేశ్వర !

మ. కరుణం జేకొనిరేని రౌరవపదగ్రస్తాత్ము దేవేంద్రుఁగాఁ
బరగం జేయుదు రాత్మలో నలిగిరేఁ బర్జన్యు నా రౌరవో-
త్కరపంకప్రవిలీనకీటకముఁగాఁ గల్పింతు రన్నట్టిచో
నరయన్ భక్తుల శక్తి యెట్లు గుఱి సేయ న్వచ్చు సర్వేశ్వరా! 36

త్వత్-భక్తైః, తుష్టైః, స-దయైః =నీ భక్తులు సంతోషిస్తే, దయగలవారై, రౌరవ-సంస్థితః,అపి, ఇంద్ర-ఆసనే, స్థాప్యతే = రౌరవనరకంలో కూరుకొని ఉన్నవాడినికూడ ఇంద్రుడి పీఠంమీదకు ఎక్కిస్తారు.

త్వత్-భక్తైః, కుపితైః, అమర-ఈశ్వరః, అపి, రౌరవే, సంపాత్యతే = నీ భక్తులు కోపగించుకొంటే, ఇంద్రుడినైనా రౌరవంలో పడవేస్తారు.

భవత్-సేవకాః లోకాః = నీ సేవకులైన వాళ్ళు, ,

ప్రీతి-క్రోధ-ఫల-ప్రదాన-పటవః=సంతోషానికి, కోపానికి, ఫలితాన్ని ఈయగలరు
తేషాం, పాటవం, ఊహితుం ,భువి, కః,అపీ, ఈశః, న, అస్తి = వాళ్ళ శక్తిని
ఊహించటానికి లోకంలో ఎవ్వడూ సమర్థుడు కాడు.

శివభక్తులు సంతసపడి మెచ్చితే, నరకంలో మ్రగ్గుతున్న వాడికి ఇంద్రపదవిని కట్టబెడతారు. కోపించితేనా, ఇంద్రుడిని నరకంలో పడవేస్తారు. వాళ్ళ మెచ్చుగాని అలుకగాని ఊరకే పోవు. వాళ్ళ శక్తిని ఎవడూ ఊహించలేడు.

37 పూర్ణాయు ర్మహతో నృపస్య చ చతుర్మాసాః మహేంద్రాయుషః ,
తస్యేంద్రస్య చ నాడికాద్వయమితం బ్రహ్మాయుషో వర్తతే,
బ్రహ్మా త్వత్క్షణకాలవా నితి భవత్సాలోక్యసామీప్యభాక్,
తాన్ సర్వాన్ హసతి, ధ్రువం తవ పదం సంప్రాప్య సర్వేశ్వర !

మ. రమణీయక్షితిపాలుఁ డింద్రుని చతుర్మాసక్రమాయుష్యుఁ డా
యమరేంద్రుం డజునాడికాద్వయము వాఁ డా బ్రహ్మ యుష్మన్నిమే-
షమువాఁ డంచును వీరినెల్ల నగు నీ సాలోక్యసామీప్యస-
త్తమరాజ్యస్థితిపట్టభద్రుఁ డగు సద్భక్తుండు సర్వేశ్వరా! 37

భవత్-సాలోక్య-సామీప్య-భాక్, ధ్రువం, తవ, పదం, సంప్రాప్య = నీ లోకాన్ని , నీ సమీపస్థానాన్ని అందుకొన్నవాడు, స్థిరమైన నీ నెలవును చేరి,
మహతః, నృపస్య, పూర్ణ-ఆయుః = "ఒక మహారాజు ఆయుర్దాయం అంతా..."
మహేంద్ర-ఆయుషః , చతుః-మాసాః =" ఇంద్రుడి ఆయువుయొక్క నాలుగు నెలలే..."
తస్య,ఇంద్రస్య, చ, పూర్ణ-ఆయుః = "ఆ ఇంద్రుడి పూర్ణాయువు కూడ..."

బ్రహ్మ-ఆయుషః, నాడికా-ద్వయ-మితం,వర్తతే="బ్రహ్మ పూర్ణాయువుయొక్క రెండు గడియల పాటిదిగా ఉంటుంది..."

బ్రహ్మ, త్వత్-క్షణ-కాలవాన్, ఇతి, తాన్,సర్వాన్, హసతి='బ్రహ్మ, నీకు క్షణం అంటే ఎంతో అంత కాలం ఉండేవాడు." అని వారినందరను ఎల్లిదం చేస్తాడు. నీ సేవ చేసి, శాశ్వతమైన నీ లోకం చేరి, నీ సామీప్యాన్ని అందుకొన్న వాడికి, మానవోత్తముల ఆయువులు గాని, ఇంద్రబ్రహ్మదుల ఆయువులు గాని, లెక్కలోనికి రావు. అంత చిరకాలం వారి స్థానాల ఉనికి ఉంటుంది.

38** త్వత్పూజార్పిత మేకమ ప్యఘుతతిం హంతి ప్రసూనం స్వయం,
మాహాత్మ్యం భవదంఘ్రిపూజనపర స్యైతావది త్యస్తి కిం?
పంథానం కతమం గతా అపి భవద్భక్తా హి శుద్ధాః సదా,
తద్దోషప్రథనో జన, స్త్రిజగతాం పాపః స, సర్వేశ్వర !

మ. ప్రకటింపంగ సమస్తపాతకములం బాపంగ నీ పూజయం-
దొక పుష్పాంశము చాలునన్న మహిలో నూహింపఁగా నీ పదా-
ర్చకు లేమార్గమునందు శుద్ధులు మదిం జర్చింపఁ దద్దుర్గుణ-
ప్రకరం బెన్నెడివాఁడు లోకములలోఁ బాపిష్ఠి సర్వేశ్వరా! 38

( ఈ పద్యపు పూర్వార్ధవిషయానికి, ఉత్తరార్ధవిషయానికి, సంగతమైన సంబంధం నాకు స్పష్టం కాలేదు. నాకు తోచిన సంబంధాన్ని కలిపి వ్రాసాను.)

త్వత్-పూజా-అర్పితం,, ఏకం, ప్రసూనం,అపి, స్వయం, అఘు-తతిం,హంతి=నీ పూజలలో అర్పించిన ఒక్క పూవే తాను అన్ని పాపాలనూ పోగొట్టుతుంది.

భవత్-అంఘ్రి-పూజనపరస్య , మాహాత్మ్యం , ఏతావత్,ఇతి, అస్తి కిం? = నీ

పాదాలను కొలవటంలో మునిగి ఉండేవాడి గొప్పదనం ఇంత అని ఉంటుందా?
కతమం,పంథానం , గతాః, అపి, భవత్-భక్తాః, సదా, శుద్ధాః, హి = ఏ పద్ధతిని అనుసరించినాగాని, నీ భక్తులు ఎప్పుడూ శుద్ధులే సుమా!
తత్-దోష-ప్రథనః, సః, జనః, త్రి-జగతాం, పాపః = వాళ్ళ తప్పులను ఎన్నేవాడు ముల్లోకాలకూ పాపి.
మీ పూజకు వాడిన ఒక పూవే పాపాలను పోగొట్టేదైనప్పుడు, నీ పూజలో మునిగి ఉండేవాడి మహత్త్వం ఇంతంతా? ఏ పద్ధతిని పాటించినా, నీ భక్తులు ఎప్పుడూ శుద్ధులే. వాళ్ళను తప్పుబట్టే వాడు లోకాలలోకెల్ల పాపి.

39 నిష్ఠాపూజితతావకాంఘ్రియుగళాన్ దృష్ట్వా సురా మానవాన్
ఊర్ధ్వస్థా నధరీకృతస్వమహస , స్తేషాం పదేప్సీప్సయా,
కర్తుం సర్వవిధైశ్చ తై రివ కృతాం పూజాం సమగ్రాం తవ,
క్ష్మాలోకే ఉ_ప్యవరే స్వయం నరజనిం వాంఛంతి సర్వేశ్వర !

మ. తమ తేజంబుఁ దృణీకరించుచు సముద్యత్తేజులై మీఁదిలో-
కములందున్ జరియించు నీ యచలభక్తశ్రేష్ఠులం జూచి సె-
య్యమునం దారును దద్విధంబునను నిన్నర్చింప నూహించి మ-
ర్త్యమునం బుట్టఁగ వాంఛసేయుదు రమర్త్యశ్రేణి సర్వేశ్వరా! 39

నిష్ఠా-పూజిత-తావక-అంఘ్రి-యుగళాన్ = శ్రద్ధగా నీ పాదాలను అర్చించిన,
ఊర్ధ్వస్థాన్ = (తమకు ) పై స్థానాలలో ఉన్న ,
అధరీకృత-స్వ-మహసః = తమయొక్క తేజస్సులను అధఃకరించిన ,
మానవాన్, దృష్ట్వా = మానవులను చూచి

తేషాం, పదేషు, ఈహయా , సురాః = వాళ్ళ స్థానాలమీది కోరికతో, దేవతలు, సర్వవిధైః, తైః, కృతాం, ఇవ, తవ, సమగ్రాం, పూజాం, కర్తుం = అన్ని విధాలా వాళ్ళు చేసినటువంటి నీ పరిపూర్ణపూజను చేయటానికి,

అ-వరే, అపి, క్ష్మా-లోకే, నరజనిం, స్వయం, వాంఛంతి = తమకు క్రింది లోకం ఐనప్పటికి, భూలోకంలో మానవజన్మను తమకు తామే కోరుకొంటున్నారు. నిన్ను కొలిచిన నీ భక్తులు, దేవతలకంటె ఉన్నతస్థానాలను అందుకోవటం చూచి, వాళ్ళ లాగే శివపూజలు చేసి ఆ తావులకు చేరుదామని ఊంచి,తమకు క్రిందిలోకమే ఐనా సరే భూలోకంలో మానవులుగా పుట్టాలని తమకు తామే ( ఏ శాపమో మరొకటో లేకుండనే) అనుకొంటున్నారు.

40 భక్తానాం హృదయం స్వయం త్వమసి, యత్తేషాం తవాప్యాస్తి తత్,
తేషాం ప్రీతి రపి ప్రియం తవ భవేత్, సౌఖ్యం చ తేషాం తవ,
తేషాం రోషణమేవ దేవవినుతా త్వద్రుద్రతా భీషణా,
తేషాం వాగపి నా ఽపరా ఖలు భవద్వాగేవ సర్వేశ్వర !

మ. అమరన్ భక్తులకెల్ల నీవ హృదయంబై యుండుట న్వారి సౌ-
ఖ్యము నీ సౌఖ్యము వారి కూర్మియు సమగ్రంబైన నీ కూర్మిత-
త్త్వము భావింపఁగ వారి కోపము భవత్ప్రఖ్యాతరౌద్రప్రభా-
వము దా వారల వాక్యనిర్ణయము నీ వాక్యంబు సర్వేశ్వరా! 40

త్వం, స్వయం, భక్తానాం, హృదయం, అసి = నీవు సాక్షాత్తు భక్తుల హృదయానివి.

తేషాం, యత్, తత్, తవ,అపి,అస్తి = వాళ్ళకు ఏది ఐతే, అది నీకు కూడ

ఔతుంది (ఐనట్లే).

తేషాం, ప్రీతిః, అపి, తవ, ప్రియం, భవేత్ = వాళ్ళ సంతసం కూడ నీ సంతసం ఔతుంది.

తేషాం,సౌఖ్యం,చ, తవ, సౌఖ్యం,భవతి=వాళ్ళ సుఖంకూడ నీ సుఖం ఔతుంది.

తేషాం, రోషణం, ఏవ, దేవ-వినుతా, భీషణా, త్వత్-రుద్రతా,భవతి = వాళ్ళ కోపమే, దేవతలు స్తుతించిన భీకరమైన నీ రుద్రత్వం ఔతుంది.

తేషాం, వాక్, అపి, భవత్, వాక్, ఏవ, అపరా, న, ఖలు = వాళ్ళ మాటకూడ, నీ మాటే ఔతుంది. మరొకటి కాదు.

నీవు అంటే, నీ భక్తుల మనస్సే. వాళ్ళకు ఏదైతే నీకు అది ఐనట్లే. వాళ్ళ సంతోషం, సుఖం, కోపం, మాట, కేవలం నీ సంతోషం, నీ సుఖం, నీ కోపమే.

41 దుర్భాగ్యస్య మహానిధి ర్న భవతి ప్రత్యక్షదృశ్యః , క్షమా-
గర్భే దుర్లభ ఏవ ముద్రితముఖే భాండే యథా ఉఉస్తే, తథా,
భక్త స్త్వత్ప్రతిబింబమూర్తిరపి నో సంసారబద్ధాత్మభి-
ర్జ్ఞేయః, ప్రత్యుత దృశ్యతే ఉల్పనరవ ల్లోకైస్తు సర్వేశ్వర !

మ. అవనిం బెన్నిధి భాగ్యహీనునకుఁ బ్రత్యక్షంబు గాకప్పు డొం-
డవ భాండాకృతిఁ దాల్చి మాఁటువడి మాయావృత్తి నున్నట్లు దా
భవదీయప్రతిబింబమూర్తియగు సద్భక్తుండు సంసారదు-
ర్వ్యవయసాయాత్ముల కెల్లఁ గేవలనరుండై తోఁచు సర్వేశ్వరా! 41

మహత్-నిధిః, దుర్భాగ్యస్య , యథా, ప్రత్యక్ష-దృశ్యః, న,భవతి = పెన్నిధి , దురదృష్టవంతుడికి ఎలా ఐతే కంటికి కానరాదో,

క్షమా-గర్భే, ముద్రిత-ముఖే, భాండే,దుర్లభః, ఏవ, యథా,ఆస్తే,తథా = నేలలో మూత బిగించిన కుండలో అందకుండ ఎలా ఉంటుందో, ఆ విధంగా,

భక్తః, త్వత్-ప్రతిబింబ-మూర్తిః,అపి = భక్తుడు నీ ప్రతిబింబమే ఐనప్పటికి,

సంసార-బద్ధ-ఆత్మభిః, లోకైః, తు, జ్ఞేయః, నో = సంసారంలో మనస్సు చిక్కుబడ్డ వాళ్ళకు తెలియరాడు.

ప్రత్యుత, అల్ప-నరవత్, దృశ్యతే = పై పెచ్చు, అల్పుడైన మనిషిలాగ కనబడతాడు.

నెలలో మూసిన కుడలో ఉన్న నిధి ఎలా ఐతే అదృష్టవంతులకు తప్ప మిగిలిన అందరకు అందదో, నీ భక్తుడు కూడ ఆలాగే, ఈ సంసారబంధాలలో చిక్కుకొన్న సామాన్యులకు అర్థం కాడు, పైగా, ఒక సాధారణుడిలాగే కనిపిస్తాడు.

42** శ్వేతాఖ్యం యమినం నిహంతు మవశో ఘోరః క్రుధా రాక్షసో
గత్వా , తన్మునిరక్షకత్వదలికోద్భూతాగ్నిదగ్ధో ఽభవత్,
త్వత్పాదాశ్రయమాత్రవేదిసుజనాన్ త్రాతుం స్థితే త్వయ్యహో!
తచ్ఛాయాఽఽక్రమణే ఽపి వా నహి పటుః కోవా ఽపి సర్వేశ్వర !

మ. క్షితిపై శ్వేతమునీంద్రుఁ జంప నలుకం గీనాశుఁ డేతెంచి నీ
యతికోపోజ్జ్వలనాహుతి న్మడిసెఁ దథ్యం బేకనిష్ఠాసమ-
న్వితులం జేకొని భక్తవత్సలుఁడవై నీవెప్పుడు న్గావఁగాఁ
బ్రతిపక్షావలి కెట్లు వారి దెసఁ జేరన్వచ్చు సర్వేశ్వరా! 42

( ఈ శ్వేతముని కథ ఎక్కడిదో తెలియలేదు.శివమహాపురాణంలో కనబడ లేదు.)

క్రూర-ధీః, ఘోరః, రాక్షసః,, క్రుధా, అవశః = క్రూరబుద్ధి, భయంకరుడు, ఐన రాక్షసుడు ఒకడు,

శ్వేత-ఆఖ్యం, యమినం, నిహంతుం, గత్వా = శ్వేతుడు అనే మునిని చంపటానికి పోయి,

తత్-ముని-రక్షక-త్వత్-అలిక-ఉద్భూత-అగ్ని-దగ్ధః, అభవత్ = ఆ మునికి రక్షకుడవైన నీ నొసటినుండి పుట్టిన మంటలో కాలిపోయాడు.

త్వత్-పాద్-ఆశ్రయ-మాత్ర-వేది-సుజనాన్,త్రాతుం,త్వయి,స్థితే=నీ పాదాలను ఆశ్రయించటం మాత్రమే తెలిసిన సజ్జనులను కాపాడటానికి నీవు ఉండగా,

అహో! = అబ్బా! ఆశ్చర్యం!

కః వా, అపి, తత్-ఛాయా-ఆక్రమణే, అపి, వా, నహి, పటుః = ఎవదు గూడ, వాళ్ళ నీడను త్రొక్కటానికైన చాలడు గదా!

రాక్షసుడు ఒకడు శ్వేతుడు అనే మునిని చంపటానికి ప్రయత్నించాడు. కాని, ఆ ముని నీ రక్షణలో ఉన్నాడు కాబట్టి, నీ కంటి మంట ఆ రాక్షసుడిని కాల్చింది. నిన్నే నమ్ముకొన్న వాళ్ళకు దిక్కుగా నీవే ఉండగా, వాళ్ళ నీడనైనా తొక్కగల మొనగాడు ఎవడు?

43** విష్ణో ముంచతి చక్ర ముద్ధతరిపుధ్వంసప్రసిద్ధే చ, తత్,
నిశ్శంకం శకలీచకార సమరే భక్తో దధీచి స్తవ,
భక్తానాం తవ శాశ్వతో హి విభవ, స్తేషాం న కావాపి భీః,
చేతోజాతమహామహోగహనదావాకార ! సర్వేశ్వర !

శా. కింకం దన్ను నదల్చి చక్రమునఁ దాఁ గృష్ణుండని న్వైచినం

బొంకంబొప్పఁగ దానిఁ దుత్తుఋముగాఁ బోఁదట్టి యుప్పొంగె ని-
శ్శంకాత్ముండు దధీచి శాశ్వతులు నీ సద్భక్తు లూహింపఁగా
సంకల్పప్రభవప్రతాపవనభాస్వద్దావ సర్వేశ్వరా! 43

( ఇది శివమహాపురాణంలో ఉన్న క్షుపదధీచుల కథ. )

చేతోజాత-మహత్-మహస్-గహన-దావ-ఆకార = మన్మథుడి గొప్ప తేజస్సు అనే అడవికి దావరూపం ఐనవాడా!

ఉద్ధత-రిపు-ధ్వంస-ప్రసిద్ధే, విష్ణౌ, సమరే, చక్రం,ముంచతి, చ = చెలరేగిన శత్రువులను చంపటంలో పేరుపడ్డ విష్ణువు యుద్ధంలో చక్రాన్ని వదలినా గాని,

తవ, భక్తః, దధీచిః, తత్, నిః-శంకం, శకలీచకార = నీ భక్తుడైన దధీచి దానిని జంకు లేకుండ ముక్కలు చేసాడు.

తవ, భక్తానాం విభవ,శాశ్వతః, హి = నీ భక్తుల చెల్లుబడి శాశ్వతమైనది గదా!

తేషాం, కా,వా, భీః, అపి, న = వాళ్ళకు ఏ భయమూ ఉండదు.

విష్ణువంతటివాడు ప్రయోగించిన చక్రానికి కూడ, నీ భక్తుడు దధీచి జంకలేదు. దానిని తునుకలు చేసాడు. నీ భక్తుల శక్తి నిత్యమైనది. వాళ్ళకు భయం అనేదే ఉండదు.

44 దధ్నా ఽల్పేన పయో ఘటప్రమితమే వా ఽఽతంచ్యతే ఽయత్నతః,
క్షీరాబ్ధిం తు తనక్తి నైవ కియదప్యాతంచనం యత్నతః,
అల్పో భ్రశ్యతి దుష్టసంగతివశో, భక్తో న తే భ్రశ్యతి
స్థైర్యాఢ్యో, విషయేణ కేన కియతా స్పృష్టో ఽపి సర్వేశ్వర !

మ. ఘటదుగ్ధంబులు పేరుఁగాక వెలయంగా నెంత తోడంటి న-

న్నట దుగ్ధాంబుధి పేరునే జగములో నల్పుండు దుస్సంగతిం
జటులాత్ముండగుఁ గాక యెయ్యెడల నీ సద్భక్తుఁ డేకార్య ము-
త్కటమై తాఁకిన నన్యచిత్తుఁడగునే తర్కింప సర్వేశ్వరా! 44

ఘట-ప్రమితం, పయః, ఏవ = కుండెడన్ని పాలు ఐతే మాత్రమే
అల్పేన, దధ్నా, అయత్నతః, ఆతంచ్యతే = కొద్దిపాటి పెరుగుతో సుకరంగా తోడుకొంటాయి (= పెరుగుగా ఔతాయి.)
కియత్, ఆతంచనం,అపి, = ఎంత తోడు ఐనప్పటికీ,
యత్నతః , క్షీర-అబ్ధిం, తు, న, తనక్తి, ఏవ = ప్రయత్నం మీద ఐనా, పాలసముద్రాన్ని తోడుపరచ లేవు.
దుష్ట-సంగతి-వశః, అల్పః, భ్రశ్యతి = చెడ్డవాళ్ళ కూడికవలన అల్పుడు చెడిపోతాడు.
స్థైర్య-ఆఢ్యః, తే, భక్తః = నిలుకడ మీరిన వాడు, నీ భక్తుడు, ఐనవాడు,
కేన, కియతా, విషయేణ, స్పృష్టః, అపి, న, భ్రశ్యతి = ఏ విషయం ఎంతటిది వచ్చి తాకినప్పటికి, చెడిపోడు.
ఒక కుండెడు పాలలో , కొంచెం పెరుగు తగిలిస్తే అదే తోడుకొని పెరుగు ఔతుంది. కాని, పాల సముద్రంలో ఎంత తోడు వేసినా అది తోడుకోదు గదా!
ఒకరి సహవాసంవలన చెడిపోతే అల్పుడు చెడిపోతాడేమో కాని, నీ భక్తుడు దేనికీ ఎంతటి దానికీ లొంగడు, చెడడు.
కాగి చల్లారిన పాలలో కొద్దిగా మజ్జిగ కాని పెరుగు కాని వేస్తే అవి పెరుగుగా ఔతాయి. అలా పెరుగు/మజ్జిగ వేయటమే తోడు పెట్టటం, తోడు వేయటం. పాలు అలా

పెరుగుగా మారటాన్ని తోడుకోవటం అని పేరటం/పేరుకొనటం అనీ అంటారు. తోడు అనే దానికి చేమిరి ( చేమిరి బొట్టు/చేమిరి చుక్క)అని ఒక చక్కని నిక్కమైన పల్లె మాట ఉన్నది. ఆ మాట ఈ తరంలో ఎంత మందికి తెలుసో!

45 భర్తా సంగమ మీహతే కులసతీ , హర్తుం తదర్థాన్ నతు,
త్వద్భక్తో ౽పి సమీహతే ఖలు సదా త్వయ్యేవ భక్తిం స్థిరాం,
త్వత్పాదార్చనలోలధన్యహృదయాః కాంక్షంతి నిత్యం సుఖం ,
నత్వేతత్ క్షణభంగురైహికసుఖం వాంఛంతి సర్వేశ్వర !

మ. సతి వేడ్కం దన ప్రాణవల్లభునితో సంయోగ మర్థించుఁ గా-
కతనిం బ్రార్థనసేసి సొమ్ముగొనిపో నట్టాడునే భక్తుఁ డీ -
క్షితి నీ భక్తియ వేఁడుఁ గాక మఱి నీ శ్రీపాదము ల్గొల్చి కు-
త్సితకామ్యార్థము లొండు వేఁడుకొనునే చింతింప సర్వేశ్వరా! 45

కులసతీ, భర్తా, సంగమం, ఈహతే = ఇల్లాలు తన భర్తతో కూటమిని కోరుతుంది.

తత్-అర్థాన్, హర్తుం,తు, న, ఈహతే = వాడి సొమ్ములను కాజేయాలని మాత్రం అనుకోదు.

త్వత్-భక్తః, అపి, సదా, త్వయి-ఏవ, స్థిరాం, భక్తిం, సమీహతే, ఖలు = నీ భక్తుడుకూడ, ఎప్పుడూ నీ పట్ల చెదరని భక్తినే కోరతాడు సుమా!

త్వత్-పాద్-అర్చన-లోల-ధన్య-హృదయాః = నీ పాదాలను అర్చించటంలో మునిగిపోయి ఉండే భాగ్యశాలులు,

నిత్యం, సుఖం, కాంక్షంతి = శాశ్వతసుఖాన్ని కోరుతారు,

క్షణ-భంగుర-ఐహిక-సుఖం,ఏతత్, న తు, వాంఛంతి = క్షణం పాటు మెరిసే ఈ లోకపు సుఖానం మాత్రం కోరరు.

ఇల్లాలు తన భర్తతో సుఖించగోరుతుంది తప్ప, వెలయాలి లాగా అతడి సొత్తును లాగుకోవాలని చూడదు. భక్తుడు కూడ అంతే. స్థిరమైన భక్తిని ముక్తిని కోరుతాడుగాని, తాత్కాలికాలైన లౌకిక సుఖాలను తలచడు.

46 నిర్బద్ధో భ్రమరేణ తేన విహితాన్ ఝుంకారనాదాన్ యది
శ్రుత్వా మానసబంధయోగబలతః కీటో భవేద్బంభరః,
నిత్యత్వత్స్మరణ స్త్వదర్పితమనా స్తత్త్వే పరవ్యోమ్ని తే
భక్తో లీయత ఏవ చిత్రమితి కిం నామాత్ర సర్వేశ్వర !

మ. భ్రమరధ్యానము దాల్చి కీటకము సద్భావాదిసంయుక్తిఁ దా
భ్రమరంబై ఖగవీథి నాడుననిన, న్భాటించి నిన్నాత్మ నె-
య్యముతో ధ్యానము సేయు మర్త్యుఁడును నీయట్లే పరవ్యో-
మతత్త్వమునం దవ్యయలీల నుండు టరుదే భావింప సర్వేశ్వరా! 46

భ్రమరేణ, నిర్బద్ధః, కీటః = తుమ్మెదకు కట్టుబడ్డ పురుగు,
తేన, విహితాన్, ఝుంకార-నాదాన్, శ్రుత్వా = ఆ తుమ్మెద చేసిన ఝుంకారశబ్దాలను విని,
మానస-బంధ-యోగ-బలతః, బంభరః, భవేత్, యది = మానసికమైన బంధం కలగినంత పాటి శక్తివలననే, తుమ్మెద గా ఔతూ ఉంటే,
నిత్య-త్వత్-స్మరణః, త్వత్-అర్పిత-మనాః, భక్తః = సదా నిన్నే తలచుకొనే వాడు, నీ పట్ల మనసును అర్పించిన వాడు, ఐన భక్తుడు,

తే, పర-వ్యోమ్ని స్తత్త్వే, లీయత ఏవ = నీ పరమవ్యోమతత్త్వములో లీనం కానే పోతాడు.

చిత్రం,ఇతి, కిం నామ, అత్ర ? = వింత అంటూ ఏముంది దీనిలో?

తుమ్మెదకు చిక్కి, దాని ఝుంకారాలను వింటూ ఉన్న పురుగు, మానసికంగా మాత్రమే దానితో ఏర్పడ్డ బంధంవలననే తుమ్మెదగా మారగలిగినప్పుడు, నిన్నే తలచుకొంటూ మనసును నీ మీదనే లగ్నం చేసిన భక్తుడు నీలో కలిసిపోతాడన్న మాట ఏమైనా వింతా విడ్డూరమా?

47 పీతాస్వాత్మకళాసు పంచదశసు స్వైరం సుధాంశుః సురైః ,
లోకే పూజిత ఏవ తిష్ఠతి కళామాత్రావశిష్టో యథా,
భక్తానాం బహుసేవనాని సుచిరం కృత్వా కృశః సన్స్తథా
లోకై ర్మాన్యత ఏవ తావకజనో దీనో ௨పి సర్వేశ్వర !

మ. అమరశ్రేణులకు న్సుధామయకళాఘూత్మీయసారంబు ర-
మ్యముగాఁ గ్రోలఁగ నిచ్చి తానొక కళామాత్రాంగుఁడై యున్న చం-
ద్రమునిం జూచి జగమ్ము మ్రొక్కుగతినారన్ భక్తపూజావిధి-
క్రమభారాకృశుఁ జూచి మ్రొక్కుదురు లోకంబెల్ల సర్వేశ్వరా! 47

ఆత్మ-కళాసు, పంచదశసు(ఇది సతి సప్తమి)=తన కళలను పదునైదిటిని (ఇది సతి సప్తమి)

సురైః, స్వైరం, పీతాసు (ఇది సతి సప్తమి)= దేవతలు స్వేచ్ఛగా త్రాగగా,

కళామాత్ర-అవశిష్టః, సుధాంశుః = ఒక కళతో మాత్రమే మిగిలిన చంద్రుడు

లోకే, పూజితః, ఏవ, యథా, తిష్ఠతి,తథా = లోకంలో పూజితుడై ఎలా

ఉంటాడో , ఆ విధంగా,

భక్తానాం,బహు-సేవనాని,సుచిరం,కృత్వా, కృశః,సన్,తావక-జనః= భక్తులకు ఎన్నెన్నో సేవలను ఎంతో కాలం చేసి, బలహీనుడై ఉన్న నీ భక్తుడు, దీనః, అపి, లోకైః, మాన్యతే, ఏవ = దరిద్రుడై కూడ జనంచేత ఆదరింపబడుతాడు.

తనకు ఉన్న పదునారు కళలలో పదేనిటిని దేవతలు త్రాగగా, ఒక కళతో మిగిలిన చంద్రుడికి ఎలా ఐతే పూజార్హత ఉన్నదో, భక్తుల సేవ చేసి చేసి ఎత్తుబడి దరిద్రుడైన నీ భక్తుడికి కూడ ఆ విధంగానే, లోకంలో గౌరవం ఉంటూనే ఉంటుంది.

48** నీరోధం చలతో దశాపి మరుతో ధృత్వా సుషుమ్నా పదే
చంద్రార్కావపి సంనియమ్య యమవాన్, ధ్యానైకనిష్ఠావశః,
త్వాం సంస్థాప్య మన స్వచంచలధియా నాడీపరిజ్ఞానవాన్
ఆత్మానందరసప్లుతో ౽స్తి శివయోగీంద్రస్తు సర్వేశ్వర !

మ. చెదరం బాఱు దశప్రభంజనములన్ శిక్షన్ సుషుమ్నంబునం
గుదియం బట్టి చలింపకుండ శశినర్కుం గట్టి భాస్వన్మన-
స్పదనస్థానమునందు నిన్నెలమి సంస్థాప్యంబుగాఁ జేసి తా
హృదయానందరసాబ్ధిఁ దేలు శివయోగీంద్రుండు సర్వేశ్వరా! 48

( దీనిలో, దశవాయువులు, ఇళా పింగళా సుషుమ్నా నాడులు, హృదయానందం/ఆత్మానందం అనే యోగపరిభాష ఉన్నది.)

నాడీ-పరిజ్ఞానవాన్,శివయోగి-ఇంద్రః,తు=నాడీజ్ఞానం ఉన్న శివయోగి మాత్రం,

యమవాన్ = యమం కలిగి,

నిః-రోధం, చలతః, దశ, మరుతః, అపి, సుషుమ్నా-పదే, ధృత్వా = అడ్డు లేకుండా తిరుగుతూ ఉన్న పది వాయువులను సుషుమ్నాస్థానంలో నిలిపి,

చంద్ర-అర్కౌ, అపి, సంనియమ్య = సూర్యచంద్రులను ( రెండు నాడులను ) కూడ అదుపు చేసి,

అ-చంచల-ధియా, ధ్యాన-ఏక-నిష్ఠా-వశః, త్వాం, మనసి, సంస్థాప్య= చెదరని మనసుతో, కేవలం ధ్యాననిష్ఠలో మునిగి, నిన్ను మనసులో నిలుపుకొని,

ఆత్మ-ఆనంద-రస-ప్లుతః,అస్తి = ఆత్మానందం అనే రసంలో తేలుతాడు.

నాడీజ్ఞానం కల యోగి, దశవాయువులను ( ప్రాణ,అపాన,వ్యాన,ఉదాన, సమానములు అనే ఐదు ప్రాణవాయువులు ; నాగ,కూర్మ,కృకర,దేవదత్త, ధనంజయములు అనే ఐదు ఉపవాయువులు) కట్టి, సూర్యచంద్రనాడులను అదుపులో ఉంచి, మనసులో నిన్నే నిలుపుకొని నీ ధ్యానంలో మునిగి, ఆత్మానందాన్ని అనుభవిస్తాడు.

49 పశ్యత్యేవ బహి ర్నిరీక్ష్య తవ విస్పష్టం స్వరూపం పరం,
దృష్ట్వాంతశ్చ సమీక్షతే తవ పున ర్వ్యక్తం స్వరూపం స్వయం,
దృష్ట్యా వా మనసాఽపి వా త్వదనిశధ్యానాచల స్త్వాం వినా
నాత్మానం, న జగచ్చ పశ్యతి జనః స్వప్నేఽపి సర్వేశ్వర !

మ. వెలి వీక్షించిన నీ స్వరూపమె మహావిస్పష్టమై యాత్మలో-
పల భావించిన నీ స్వరూపమె మహాప్రవ్యక్తమై దృష్టులం
దలఁపం జేకొని యున్న నీ యచలితధ్యానంబునం జేసి తాఁ

**తెలుగు మూలము :: యథావాక్కుల అన్నమయ్య-13 వ శతాబ్ది.**

గలనైన న్నివయోగి తన్ను జగముం గానండు సర్వేశ్వరా! 49

బహిః, నిరీక్ష్య, తవ, విస్పష్టం, స్వరూపం, పరం, పశ్యతి,ఏవ= బయట చూచి, నీ స్పష్టమైన స్వరూపాన్నే కనుగొంటాడు.

అంతః, దృష్ట్వా,చ, పునః, స్వయం, తవ, వ్యక్తం, స్వరూపం,సమీక్షతే =లోపల చూచినా కూడ,స్పష్టంగా నీ రూపాన్నే కనుగొంటాడు.

త్వత్-అనిశ-ధ్యాన-అచలః, జనః = మనసు చెదరక, నిన్నే సర్వదా తలచుకొంటూ ఉండే వాడు,

దృష్ట్యా, వా, మనసా, అపి వా, స్వప్నేఽపి = చూపుతో గాని, మనసుతో గాని, కలలోనైనా సరే,

త్వాం, వినా , ఆత్మానం,న, జగత్ చ, న, పశ్యతి = నిన్ను తప్ప, తననుగాని లోకాన్నిగాని, చూడనే చూడడు.

నీ ధ్యానంలో నిమగ్నుడై ఉండే వాడు, కనులతో బయట చూచినా, మనసుతో తన అంతర్ముఖంగా చూచినా, మేలుకొని ఉన్నా, కలలోనైనా, వాడికి నీవే కనబడుతావు గాని, తానూ కనబడడు, ఈ లోకమూ కానరాదు..

50 త్వద్భక్తో నిరతత్వదాశ్రితహృదా దృక్కర్ణవాగింద్రియైః
రూపం తే, తవ సంస్తుతిం, తవ కథాం పశ్యన్శృణ్వన్ వదన్
ద్రష్టుం దుర్విషయప్రవృత్తివివశం శ్రోతుం చ వక్తుం చ వా
* నో ఽంధో వా బధిరో ఽథ మూక ఇవ వా యాత్యేవ సర్వేశ్వర !

మ. భవదాకారమె కాంచు నీ స్తవకదంబశ్రేష్ఠసద్వాక్యముల్
చెవులార న్విను నిన్నె చెప్పు మది దుశ్శీలేంద్రియాటోపదు-

ర్వ్యవసాయాత్ముల౯ గాంచుచో వినెడిచో వర్ణించుచో౯ జీ౯కునుం

జెవిటి న్మూగయునై చరించు మహి నీ శీలుండు సర్వేశ్వరా! 50

త్వత్-భక్తః, నిరత-త్వత్-ఆశ్రిత-హృదా = నీ భక్తుడు, ఎప్పుడూ నీన్నే చేరిన మనసుతో ,

దృక్-కర్ణ-వాక్-ఇంద్రియైః = కన్ను, చెవి, వాక్కు అనే ఇంద్రియాలతో,

తే, రూపం, పశ్యన్, చ, తవ,సంస్తుతిం,శృణ్వన్,చ, తవ, కథాం, వదన్,చ= నీ రూపాన్ని చూస్తూ, నీ స్తుతి చేస్తూ, నీ చరిత్రను చెప్పుతూ, ఉంటాడు.

దుః-విషయి-ప్రవృత్తి-వివశం, ద్రష్టుం, శ్రోతుం, వక్తుం,చ,వా=పాడు ఇంద్రియాల పోకడలచేత వశం తప్పిన వాడిని చూడటానికి, వినటానికి, చెప్పటానికి గాని,

సః, అంధః,వా, బధిరః,వా, అథ, మూక, ఇవ, వా, యాతి, ఏవ = ఆ భక్తుడు, గ్రుడ్డివాడో లేక చెవిటివాడో లేక మూగవాని లాగనో పోతాడు, అంతే.

మనసులో నిన్నే తలచుకొంటూ ఉండే నీ భక్తుడు నీ రూపాన్నే చూస్తాడు, నీ స్తోత్రాలే వింటాడు, నీ మాటలే చెపుతాడు. ఇంద్రియాలకు లొంగి పట్టు తప్పిన వాడిని చూడాలంటే గ్రుడ్డి ఔతాడు, వాడినిగురించి వినాలంటే చెవిటి ఔతాడు, వాదినిగురించి మాటలాడాలంటే మూగ ఔతాడు. అలాంటివారికి సర్వధా దూరంగా ఉంటాడని భావం.

51 నిత్యం బాహ్యసమర్చనం తవ దివారాత్రం కరోత్వేవ వా,

నిష్కామేత్య వ్రతాని చాచరతువా, ప్రౌఢః కళాస్వస్తు వా,

వాగీశత్వ ముపైతు వా, కిమపి వా ప్రాప్నోతు యత్నై ర్నరః,

త్వద్భక్తిం తు, వినా తవైవ దయయా నాప్నోతి సర్వేశ్వర !

**తెలుగు మూలము :: యథావాక్కుల అన్నమయ్య-13 వ శతాబ్ది.**

మ. అతిలాలిత్యముగా నహర్నిశము నిన్నర్చింపగా వచ్చు సు-
వ్రతుఁడై యుండఁగవచ్చు నెల్లకళలం బ్రౌఢుఁడు గావచ్చు వా-
క్పతి గానైనను వచ్చుఁ గాని మఱి నీ భక్తుండు గారాదు సు-
స్థితిగా నీ దయ లేని మానవునకుం జింతింప సర్వేశ్వరా ! 51

నరః, నిత్యం, దివారాత్రం, తవ, బాహ్య-సమర్చనం, కరోతు, ఏవ,వా= మనిషి, ఎప్పుడూ, రేయింబవళ్ళు నీ బాహ్యపూజ చేస్తే చేయవచ్చు గాక!

నిష్ఠాం ఏత్య, వ్రతాని,చ, ఆచరతు,వా = నిష్ఠను పూని, వ్రతాలు చేస్తే చేయవచ్చుగాక!

కళాసు, ప్రౌఢః, అస్తు, వా = కళలలో దిట్ట ఐతే కావచ్చు గాక!

వాక్-ఈశత్వం, ఉపైతు, వా = భాషలమీద అధికారం (లేదా బ్రహ్మత్వం) పొందితే పొందవచ్చు గాక!

యత్నైః, కిం అపి, ప్రాప్నోతు, వా = ప్రయత్నించి దేనినైనా పొందితే పొందవచ్చు గాక!

త్వత్-భక్తిం, తు = నీ భక్తిని మాత్రం,

తవ, దయయా, వినా, ఏవ, ఆప్నోతి, న = నీ దయ లేకుండా పొందనే లేడు.

మనిషి, దేనినైనా తనకు తాను సాధించుకోగలడేమో కాని, నీ మీద భక్తిని మాత్రం, నీ దయ లేకుండా పొందనే చాలడు. .

52** పాపో ఽపి ప్రియభక్తబంధు రివ, సంజాతే తు భక్త్యంకురే;
జాతే భక్తిసుమే సమేతి సవిశేషాత్మేశ్వరత్వస్థితిం,
జాతే భక్తిఫలే వికల్పరహితాం గత్వా మహోచ్చస్థితిం

త్వద్భావం త్వదభిన్నతాం చ క్రమశః ప్రాప్నోతి సర్వేశ్వర !

మ. భవికిన్ భక్తి మహత్త్వ మంకురితమై పాటిల్ల భక్తుండు బాం-
ధవమాత్రుండగు భక్తి పుష్పితముగాఁ దద్భక్తుఁ డాత్మేశుఁడై
సవిశేషస్థితిఁ దోఁచు భక్తి సఫలోత్సాహంబునుం బొందఁగా
నవికల్పస్థితి నంత భక్తుఁడును నీవై యుండు సర్వేశ్వరా! 52

భక్తి-అంకురే, సంజాతే, తు = భక్తి అనే మొగ్గ కనుక పుట్టితే,

పాపః, అపి, ప్రియ-భక్త-బంధుః, ఇవ=పాపి కూడ,భక్తులకు ఇష్టబంధువుగా ఔతాడు..

భక్తి-సుమే, జాతే, స-విశేష-ఆత్మా-ఈశ్వరత్వ-స్థితిం, సమేతి = భక్తి అనే పుష్పం కలిగితే, తనకు శివుడికి కొంత భేదం ఉన్నది అనే స్థితికి చేరుతాడు.

భక్తి-ఫలే, జాతే, వికల్ప-రహితాం, మహత్-ఉచ్చ-స్థితిం, గత్వా = భక్తి అనే ఫలం కలిగితే, భేదం లేని మహోన్నత స్థితిని పొంది,

త్వత్-భావం, త్వత్-అ-భిన్నతాం, చ, క్రమశః, ప్రాప్నోతి = నీతో ఉనికిని, నీతో అభిన్నత్వాన్ని కూడ క్రమంగా పొందుతాడు.

భక్తి మొగ్గ దశలో ఉంటే భక్తసమత్వాన్ని, పూవు దశలో ఉంటే ఈశ్వ రభిన్నాత్మస్థితిని, భక్తి పండు దశలో ఉంటే ఆత్మేశ్వరైక్యభావాన్ని, పొందుతాడు భక్తుడు.

53 ఆదత్తం శివయోగినా ఉఉదరధియా బిక్షం గృహస్థార్పితం
కోటిబ్రాహ్మణవర్యభోజనఫలం పుణ్యం దదాతీతి చేత్,

దిష్ట్యా స స్వయ మాగతో యది మహాన్ భుంక్తే గృహే గేహినః
తత్పుణ్యం పరిమాతు మీశ ఇతి నో లోకే ఽస్తి సర్వేశ్వర !

మ. సుముఖుండై శివయోగి మోదము మదిన్ శోభిల్లఁ జేకొన్న భి-
క్షము విప్రోత్తమకోటిభోజనసదృక్షంబన్న సౌభాగ్యయో-
గమునం దారయ నమ్మహామహుఁడు వేడ్కం గోరి యారోగిణం-
బమరం జేసిన పుణ్యమెట్లు గుణిసేయ న్వచ్చు సర్వేశ్వరా! 53

గృహస్థ-అర్పితం, శివ-యోగినా, ఆదర-ధియా, ఆదత్తం, బిక్షం = గృహస్థులు అర్పిస్తే, శివయోగి ఆదరంతో తీసుకొన్న భిక్షము,
కోటి-బ్రాహ్మణ-వర్య-భోజన-ఫలం, పుణ్యం, దదాతి, ఇతి,చేత్ = కోటి మంది ఉత్తమబ్రాహ్మణులకు భోజనం పెట్టినంత ఫలం ఇస్తుంది అని అంటే,ఇక,
దిష్ట్యా, స, మహాన్, స్వయం, ఆగతః, గేహినః ,గృహే, భుంక్తే, యది = అదృష్టం కొద్ది, ఆ మహాత్ముడు స్వయంగా వచి గృహస్థుడి ఇంట ఆరగించితే గనుక,
తత్-పుణ్యం, పరిమాతుం, ఈశః, ఇతి, లోకే, నో, అస్తి =ఆ పుణ్యాన్ని కొలవటానికి చాలినవాడు అంటూ లోకంలో ఉండడు.

గృహస్థు ఇచ్చిన భిక్షం శివభక్తుడు పుచ్చుకొంటేనే కోటి బ్రాహ్మణభోజనఫలితం వస్తుందంటే, ఇక ఆ భక్తుడు స్వయంగా వచ్చి గేస్తు ఇంట భుజిస్తే వచ్చే పుణ్యానికి కొలత చెప్పగల వాడు ఎవడూ లోకంలో లేడు.

54 త్వం తత్రాసి సదా, త్వదేకహృదయో యత్రాస్తి భక్త స్తవ,
త్వద్ధ్యానైకపరా భవన్మనుజపా స్తత్రాసతే మౌనినః,
తీర్థక్షేత్రగణోఽపి తత్ర వసతి ప్రధ్వస్తపాపో ఽఖిలః,

సర్వామ్నాయవచో వివర్తన మిదం నామైవ సర్వేశ్వర !

శా. ఎచ్చో నీ పదభక్తుఁ డుండు మది నింపెక్కం బ్రయత్నంబుతో

నచ్చో నీ వనిశంబు నుండుదు త్వదీయధ్యానచిన్మూర్తులై

యచ్చో సన్మునులెల్ల నుండుదురు మంత్రాంగాక్షరాయుక్తులై

యచ్చోఁ దీర్థములెల్ల నుండు నిది వేదార్థంబు సర్వేశ్వరా! 54

త్వత్-ఏక-హృదయః, తవ,భక్తః, యత్రా,అస్తి, తత్ర, త్వం ,సదా, అపి = నిన్నే మదిలో నిలుపుకొన్న నీ భక్తుడు ఎక్కడ ఉంటే నీవు సదా అక్కడే ఉంటావు.

త్వత్-ధ్యాన-ఏక-పరాః, భవత్-మను-జపాః, మౌనినః, తత్ర, ఆసతే= నీ ధ్యానంలో మునిగి మంత్రజపపం చేసుకొనే మునులు కూడ అక్కడే ఉంటారు.

ప్రధ్వస్త-పాపః, అఖిలః, తీర్థ-క్షేత్ర-గణః, అపి, తత్ర, వసతి = పాపాలను నాశనం చేస్న్ను అన్ని తీర్థాలుకూడ అక్కడే ఉంటాయి.

సర్వ-ఆమ్నాయ-వచస్-వివర్తనమ్, ఇదం నామ ఏవ = అన్ని వేదాల మాటల వివరణం ఇదే.

నీ భక్తుడున్న తావే, నీతావు, నిన్నే తలచే మంత్రజపాసక్తులైన మునుల తావు, సర్చతీర్థాల తావు కూడ. అన్నివేదాలు చెప్పేది ఇదే.

55 సత్యం ముంచతి నైవ చేత్, యది దురాచారానుసారీ న చేత్,

ఔచిత్యం న కదాపి విస్మరతి చేత్, దుస్సంగతిం నైతి చేత్,

సక్తిం భక్తజనై ర్న సంత్యజతి చేత్, పంచాస్త్రతంత్రో న చేత్,

భక్త స్తే స నర స్త్రిలోకవినుతిం ప్రాప్నోతి సర్వేశ్వర !

శా. సత్యం బెప్పుడుఁ దప్పఁడేనియు దురాచారుండు గాఁడేని యౌ-

చిత్యం బేమఱఁడేని దుర్జనుల గోష్ఠిం బొందఁడే భక్తసాం-
గత్యం బాదటఁ బాయఁడేని మదనగ్రస్తుండు గాఁడేని నీ
భృత్యుం డాతఁడు మూఁడులోకములలోఁ బెంపొందు సర్వేశ్వరా! 55

సత్యం, న ఏవ, ముంచతి, చేత్ = సత్యాన్ని వదలక పోతే ,
దుః-ఆచార-అనుసారీ, యది, న చేత్ = చెడు ఆచారాలను అనుసరించకపోతే,
ఔచిత్యం, కదాపి, విస్మరతి, న చేత్ = యుక్తతను ఎప్పుడు మరువకపోతే,
దుః-సంగతిం, న,ఏతి, చేత్ = చెడు సహవాసాలను చేరకపోతే,
భక్త-జనైః, సక్తిం, సంత్యజతి, న చేత్ = భక్తజనులతో సాంగత్యాన్ని వీడకపోతే,
పంచాస్త్ర-తంత్రః, న చేత్ = కామానికి లోబడకపోతే,
సః, నరః, తే,భక్తః. =వాడు నీకు భక్తుడు.
సః, త్రిలోక-వినుతిం, ప్రాప్నోతి = వాడు మూడు లోకాలలోను పొగడ్తలను అందుకొంటాడు.

నీకు పూజలు చేస్తేనే నీ భక్తుడు, అంటే కాడు. సత్యాన్ని వదలని వాడు, చెడు పనులు చేయని వాడు, ఔగాములను మరువని వాడు, చెడు చెలుములు చేయని వాడు,  భక్తులతో కూటమిని వీడని వాడు, కోరికలకు లొంగని వాడు, అలాంటివాడు ఎవడైనా నీ భక్తుడే. వాడిని సర్వత్ర  మెచ్చుతారు.

56 మాతా పాలయితుం, రుజాప్రభవదుష్పీడానివారే భిషక్,
తాతో వారయితుం కుమార్గచరణాత్, శాస్తా చ సద్వర్తనే
దాతా సంపదుపార్జనే, దురవగాహాధ్యాత్మబోధే గురుః,
భక్తానాం త్వయి భక్తిరేవ వివిధా రక్షాస్తి సర్వేశ్వర !

శా.　పెంపన్ దల్లి యగున్ రుజాపటలదుష్పీడావిధి క్షోభ వా-
రింపన్ వైద్యుఁ డగుం గుమార్గవిధులం గ్రీడింపఁబోకుండ శి-
క్షింపన్ బల్లిదుఁడైన తండ్రి యగుచున్ శ్రీమంతుఁగా నెంతయున్
సంపద్వృద్ధి యొనర్ప దాతయగు నీ సద్భక్తి సర్వేశ్వరా!　56

పాలయితుం, మాతా = పెంచటానికి తల్లి,

రుజా-ప్రభవ-దుష్పీడా-నివారే, భిషక్ = రోగాలనుండి వచ్చే బాధలను పోగొట్టటానికి వెజ్జు,

కు-మార్గ-చరణాత్, వారయితుం, తాతః = చెడు దారులలో నడవకుండ వారించటానికి తండ్రి,

సత్-వర్తనే, శాస్తా, చ = సత్ప్రవర్తన విషయంలో శాసకుడు,

సంపత్-ఉపార్జనే, దాతా = సంపదలను ఆర్జించే విషయంలో దాత,

దురవగాహ-అధ్యాత్మ-బోధే, గురుః = అర్థం కావటం కష్టమైన అధ్యాత్మవిద్యలో గురువు.

త్వయి, భక్తిః, ఏవ, భక్తానాం, వివిధా, రక్షా, అస్తి = నీ పట్ల ఉన్న భక్తియే, నీ భక్తులకు రకరకాలైన రక్షణ.

నీ మీది భక్తి, భక్తులను రకరకాలుగా కాపాడుతూ ఉంటుంది. తల్లిలాగ పెంచుతుంది, తండ్రిలాగ చెడు దారినుంది మరలిస్తుంది, బోధకుడిలాగా సత్ప్రవర్తనను నేర్పుతుంది, దాతలాగా ధనార్జనను కలిగిస్తుంది, గురువులాగ క్లిష్టమైన అధ్యాత్మవిద్యను తెలుపుతుంది.

57 సంసారోగ్రమదేభకుంభదళనక్రీడాస్ఫురత్కేసరీ,
నానారూపశరీరబంధతరువిచ్ఛిందత్కుఠారాంచలః,
ఘోరక్లేశపరంపరాశలభసంతానానలజ్వాలికా,
త్వద్భక్తి ర్దురితౌఘమేఘబలవద్వాయు శ్చ సర్వేశ్వర !

మ. ఉరుసంసారగజేంద్రదర్పదళన వ్యాఢప్రతాపోగ్రకే-
సరి దుష్ప్రాపశరీరబంధవిపులక్ష్మాజవ్రజచ్ఛేదవి-
స్ఫురితక్రూర కుఠారధార దురితప్రోద్భూతజీమూతదు-
స్తరసంఘాతవిఘాత మారుతము నీ సద్భక్తి సర్వేశ్వరా! 57

త్వత్-భక్తిః = నీమీది భక్తి అనేది,

సంసార-ఉగ్ర-మద-ఇభ-కుంభ-దళన-క్రీడా-స్ఫురత్-కేసరీ = సంసారం అనే భయంకరమైన మదపుటేనిక తలదిమ్మెలను బద్దలు చేసే ఆటలో సింహం.

నానా-రూప-శరీర-బంధ-తరు-విచ్ఛిందత్-కుఠార-అంచలః = అనేక రూపాల శరీరాలతో బంధనాలు అనే చెట్లను నరుకుతూ ఉన్న గొడ్డలి వాదర.

ఘోర-క్లేశ-పరంపరా-శలభ-సంతాన-అనల-జ్వాలికా =భయంకరమైన పెక్కు కష్టాలు అనే మిడుతల మందకు అగ్గి మంట.

దురిత-ఓఘ-మేఘ-బలవత్-వాయుః, చ = పాపాలు అనే మేఘసమూహానికి పెనుగాలి.

నీ భక్తి ఉంటే, సంసారం అనే ఏనుగు తలను సింహంలాగా చీల్చవచ్చు. దేహబంధాలు అనే చెట్లను గొడ్డలిలాగా నరక వచ్చు. కష్టాలనే మిడుతలను మంటలాగా కాల్చివేయ వచ్చు. పాపాలు అనే మేఘాలను గాలిలాగా తూల

గొట్ట వచ్చు.

58 ఘోరావార్యవిరోధివీరవిసరే యోద్ధుం సమక్షం స్థితే,
శార్దూలోరగసింహసింధురముఖైః క్రూరై ర్వృతే జీవిభిః,
ఆవృణ్వత్సు దురంతసంసృతిభవక్లేశే ష్వనేకేషు చ,
త్వద్భక్తిః ఖలు వజ్రపంజరసమం సంపాతి సర్వేశ్వర !

మ. అరివీరప్రకరంబు భీకరతరంబై తాఁకుచో సింహసిం-
ధురశార్దూలమృగోరగాది భయము ల్దోతెంచుచో ఘోరదు-
స్తరసంసారవికారవేదనలు మీఁదం బర్వుచో వజ్రపం-
జరమై చేకొని తన్ను నెత్తుకొను నీ సద్భక్తి సర్వేశ్వరా! 58

ఘోర-అవార్య-విరోధి-వీర-విసరే, యోద్ధుం, సమక్షం, స్థితే = అడ్డగించరాని భయంకరులైన శత్రువులు పోరటానికి వచ్చి ఎదుట నిలచినప్పుడు,
శార్దూల-ఉరగ-సింహ-సింధుర-ముఖైః , క్రూరైః, జీవిభిః,వృతే = పులి,పాము,సింగం,ఏనిక మొదలైన క్రూరజీవులు చుట్టుముట్టినప్పుడు,
దురంత-సంసృతి-భవ-క్లేశేషు, అనేకేషు, ఆవృణ్వత్సు, చ = గారించే సంసారకష్టాలు ఎన్నెన్నో క్రమ్ముకొన్నప్పుడు,
త్వత్-భక్తిః, వజ్ర-పంజర-సమం, సంపాతి, ఖలు = నీమీది భక్తి, వజ్రపు పంజరం లాగ కాపాడుతుంది కదా!
నీమీద భక్తి ఉంటే వజ్రపంజరంలో ఉన్నట్లే. శత్రువులు ఏమీ చెయలేరు, క్రూర జంతువులకు జంకని లేదు, సంసారదుఃఖాలకు వెరవనక్కర లేదు.

59 క్షీయంతే శశితారకానలవిభాః భానౌ యద్వైవోదితే,
జాతా చేత్ హృదయే తద్వైవ విమలా భక్తిః ప్రధానే త్వయి,
నానాన్యాల్పనిలింపమంత్రభజనధ్యానాద్యపార్థక్రియా-
సందోహా అభితః స్వయం ప్రశమనం యాంత్యేవ సర్వేశ్వర !

మ. కమలాప్తుం డుదయింపఁగా ననలనక్షత్రక్షపాధీశతే-
జములెల్లం బెడఁబాసిపోవు గతి నీ సద్భక్తిభావంబు చి-
త్తములోనం బ్రభవింపఁగా నితరమంత్రధ్యాన తద్దేవతా-
క్రమమాయాపటలంబు లన్నియును వీఁకం గ్రాఁగు సర్వేశ్వరా! 59

భానౌ, ఉదితే ( ఇది సతి సప్తమి)= సూర్యుడు ఉదయించగా,

శశి-తారక-అనల-విభాః, యద్వైవ, క్షీయంతే, తద్వైవ = చంద్రుడి కాంతి, చుక్కల నిగ్గు, అగ్ని వెలుగు, ఎలా ఐతే తగ్గిపోతాయో, అలాగే,

ప్రధానే, త్వయి, విమలా, భక్తిః, హృదయే, జాతా, చేత్ = ప్రధానుడవైన నీ మీద భక్తి గనుక మనసులో కలిగితే,

నానా-అన్య-అల్ప-నిలింప-మంత్ర-భజన-ధ్యాన-ఆది-అపార్థ-క్రియా-సందోహాః= పెక్కురు ఇతర క్షుద్రదేవతల మంత్రాలు భజనలు ధ్యానాలు మొదలైన నిరుపయోగపు పనులన్నీ

స్వయం, అభితః, ప్రశమనం, యాంతి,ఏవ = తమకు తామే పూర్తిగా ఉడిగిపోనే పోతాయి.

ముఖ్యుడవైన నీ మీద భక్తి కుదిరితే, ఇతర దేవతల ఉపాసన అనే వ్యర్థచర్యలు వాటికవే ఆగిపోతాయి. సూర్యుడు ఉదయించిన తరువాత, చంద్రుడి వెలుగు

గాని, అగ్ని వెలుగు గాని, చుక్కల వెలుగుగాని, వాటికై అవే తగ్గి పోవా?

60 దుర్వారేంద్రియలోలదుర్బలధియాం భక్తి ర్న సంజాయతే
భక్త్యావిష్టహృదాం న చేంద్రియవశం చిత్తం చలం వర్తతే,
భావో నామ కదాపి నాస్తి యుగప ద్భానో స్తమిస్రస్య , తత్,
త్వద్భక్తిః కరణం దమే విషయిణాం వారస్య సర్వేశ్వర!

మ. చటులప్రాయగుణేంద్రియాత్ములకు వాంఛావృత్తి నీ భక్తి సం-
స్ఫుటమై యుండదు భక్తితత్పరులకుం బొల్పొందఁగాఁ జిత్త ము-
త్కటదుష్టేంద్రియవర్గతామసపరిగ్రస్తంబు గా, దెట్లు చీ-
కటికిం దిగ్మమరీచికిం గలదె సాంగత్యంబు సర్వేశ్వరా! 60

దుర్వార-ఇంద్రియ-లోల-దుర్బల-ధియాం, భక్తిః, న, సంజాయతే = ఆపరాని ఇంద్రియాలకు లోగిన చులుకని మనసు వాళ్ళకు భక్తి కలుగదు.

భక్తి-ఆవిష్ట-హృదాం, చ, చిత్తం , ఇంద్రియ-వశం, చలం, న, వర్తతే = భక్తి ఎక్కిన మనసుగల వాళ్ళ మనసేమో ఇంద్రియాలకు లోగదు, చంచలం కాదు.

భానోః, తమిస్రస్య, యుగపత్, భావః, నామ, కదాపి, నాస్తి = సూర్యుడికి చీకటికి ఒకేసారి ఉనికి ఎప్పుడుకూడ ఉండదు.

తత్ = కాబట్టి,

విషయిణాం, వారస్య, దమే, త్వత్-భక్తిః, కరణం = ఇన్రియాల గుంపును అణచాలంటే, నీమీది భక్తియే సాధనం.

ఇంద్రియాలకు లోబడ్డ మనసుకు భక్తి పట్టదు. భక్తి పట్టిన మనసు ఇంద్రియాలకు లోగదు. సూర్యుడు,చీకటి కలిసి ఒకేసారి ఎప్పుడూ ఉండవు

కదా! కాబట్టి, భక్తితోనే ఇంద్రియాలను అణగద్రొక్కాలి.

61 శక్తో వాఽస్తు సుదుర్బలో, భవతు వా ప్రౌఢోఽథ మూఢో ఽపి వా,
సంజాతో ఽస్త్వవరే కులే, భవతు వా జాతో మహత్యన్వయే
క్రూరో వా సదయో ఽస్తు వా, చపలధీ ర్వా ఽస్తు స్థిరాత్మాఽస్తువా
భక్తి శ్చే ద్ధృది జాయతే త్వయి, సమః సర్వో ఽపి సర్వేశ్వర !

మ. బలవంతుండును దుర్బలుండును మహాప్రౌఢుండు మూఢుండునుం
గులహీనాత్మకుడున్ మహాకులజుండుం గ్రూరుండు శాంతాతిని-
శ్చలచిత్తుండును నొక్కరూప మది నీ సద్భక్తి చిత్తంబులో-
పల వర్ధిల్లిన మీఁద నేవిధమునన్ భావింప సర్వేశ్వరా! 61

శక్తో వా, అస్తు, సుదుర్బలో, భవతు వా=బలవంతుడే కానీ, బలహీనుడే కానీ,
ప్రౌఢః, అథ, మూఢః, అపి, వా = దిట్టయే కానీ, మేదకుడే కానీ,
అవరే, కులే, సంజాతః,అస్తు, మహతి-అన్వయే, జాతః, భవతు, వా = తక్కువ
కులంలో పుట్టినవాడు కానీ, పెద్ద కులంలో పుట్టిన వాడు కానీ,
క్రూరః, వా, స-దయః, అస్తు వా = క్రూరుడే కానీ, జాలిగలవాడే కానీ,
చపల-ధీః, వా,అస్తు, స్థిర-ఆత్మా,అస్తు వా =చపలచిత్తుడే కానీ కాక,
దృఢ మనస్కుడే కానీ,
హృది, త్వయి, భక్తిః, జాయతే, చేత్= మనసులో నీమీద భక్తి కలిగితే గనుక,
సర్వః, అపి, సమః = ప్రతి ఒక్కడు సమానుడే.
నీ భక్తుడై తే చాలు, వాడు అంతకు మునుపు ఎమైనా ఐ ఉండనీ. మొనగాడు
ఐనా బలహీనుడైనా, నేర్పరి ఐనా అమాయికుడైనా, చిన్న కులం వాడైనా

పెద్ద కులం వాడైనా, కూళ ఐనా జాలిగుండె వాడైనా, చలచిత్తుడైనా స్థిరబుద్ధి ఐనా, అదంతా ఒకటే, తేడా ఏమీ ఉండదు.

62 కామక్రోధమదోద్ధతిం, ప్రసరణం మోహస్య లోభస్య వా,
మాత్సర్యస్య బలం నియమ్య చ, మహత్పంచేంద్రియాకర్షణం,
తత్వజ్ఞానసమార్జనార్తహృదయో య స్తస్య సంజాయతే ,
సామాన్యస్య న యస్యకస్య చ, భవద్భక్తి స్తు సర్వేశ్వర !

శా. కామోద్రేకవిజృంభణంబును సమగ్రక్రోధమున్ లోభమున్
వ్యామోహంబు మదంబు మచ్చరము దీవ్రంబైన పంచేంద్రియో-
ద్దామాటోపము గ్రాఁచి పెంపెసఁగు తత్త్వజ్ఞానికిం గాక తా
సామాన్యాత్ముల కేల నూలుకొను నీ సద్భక్తి సర్వేశ్వరా! 62

భవత్-భక్తిః, తు = నీ మీద భక్తి అనేది మాత్రం,

కామ-క్రోధ-మద-ఉద్ధతిం = కామము క్రోధము మదము అనే వాటి దూకుడును,

మోహస్య, ప్రసరణం, లోభస్య, ప్రసరణం, వా = మోహం, లోభం అనే వాటి సాగుదలను,

మాత్సర్యస్య, బలం, చ = మచ్చరం అనే దాని బలిమిని,

మహత్, పంచ-ఇంద్రియ-ఆకర్షణం, చ, నియమ్య = బలవంతాలైన ఐదు ఇంద్రియాల ఆకర్షణను కూడ, అదుపు చేసి,

తత్వ-జ్ఞాన-సమార్జన-ఆర్త-హృదయః, యః, తస్య, సంజాయతే = తత్త్వజ్ఞానాన్ని సాధించాలి అని ఆర్తి పడే మనసు ఉన్నవాడికి కలుగుతుంది.

**తెలుగు మూలము :: యథావాక్కుల అన్నమయ్య-13 వ శతాబ్ది.**

సామాన్యస్య, యస్య, కస్య, చ, న, సంజాయతే = సాధారణుడికి ఎవడికి పట్టితే వాడికి కలగదు.

ప్రతి ఒక్క సాధారణ మానవుడికీ కీ నీ మీద భక్తి ఊరకే కలగదు. దానిని పట్టాలంట్, ఆరు అంతఃశత్రువులను అణచాలి. ఐదు ఇంద్రియాలను అదుపు చేయాలి. జ్ఞానార్జన మీద ఆకాంక్ష ప్రబలమై ఉండాలి. అప్పుడు, భక్తి కలిగేది.

63 ఆపక్షప్రభవం విహంగమశిశు ర్నిశ్చేష్టవత్కోటరే
సంచారాక్షమ ఏవ నిత్య మవితో మాత్రా యథా ఉఉష్టే , తథా,
యావద్భక్తి రుదేతి చ త్వయి, జనః సంసారకారాగృహే
తావద్బద్ధవదస్తి దుస్తరతమోగ్రస్తో హి సర్వేశ్వర !

మ. ఉరుపక్షంబులు వచ్చునంతకు నిరుద్యోగంబున న్వృక్షకో-
టరమధ్యంబున నుండు పక్షిగతి నిష్ఠం గోరి నీ భక్తి వి-
స్తర మాత్మం బ్రభవించు నంతకును నీ సంసారకారాగృహాం-
తరగేహంబున నుండి జీవుఁ డతివంతన్ బొందు సర్వేశ్వరా! 63

విహంగమ-శిశుః = పక్షి పిల్ల,

ఆ-పక్ష-ప్రభవం, సంచార-అక్షమః, ఏవ, నిశ్చేష్టవత్ = రెక్కలు మొలిచే వరకు, కదలనే లేక, చేష్టలు ఉడిగినదానిలాగ,

కోటరే, మాత్రా, నిత్యం, అవితః , యథా,ఆస్తే, తథా = చెట్టు తొర్రలో, నిత్యం తల్లి రక్షణలో ఎలా ఐతే ఉంటుందో, ఆ విధంగా,

జనః =మనిషి,

త్వయి, భక్తిః, యావత్ ఉదేతి, చ, తావత్ = నీ పట్ల భక్తి కలిగే అంత వరకు,

సంసార-కారా-గృహే, బద్ధవత్, దుస్తర-తమస్-గ్రస్తః, అస్తి,హి = సంసారం అనే చెరలో కట్టు బడ్డట్లు, దాటరాని అజ్ఞానానికి చిక్కి ఉంటాడు గదా!

రెక్కలు వచ్చే దాక ఎలా ఐతే పక్షి పిల్ల తొర్రలోపల తల్లి రక్షణలో, కదలలేక ఉంటుందో, భక్తి కలిగే వరకు మనిషి కూడ సంసారపు చెరలో పడి అజ్ఞానంలో మునిగి ఉంటాడు. భక్తి కలిగితే, అక్కడినుండి విముక్తి.

64 దేహప్రాణసమానతాముపగతం బాహ్యాంతరస్థానకం
లింగారాధనజంగమార్చనయుగం భక్తేస్తు తత్త్వార్థతః,
తస్మాజ్జంగమపూజయా విరహితా లింగార్చనైకాన్వితా
భక్తిః సా శవభూషణార్పణసమా వ్యర్థైవ సర్వేశ్వర !

శా. లింగారాధన జంగమార్చనము లోలిన్ భక్తి కంగంబు ప్రా-
ణాంగవ్యాప్తియునై స్ఫురించు నిది తత్త్వార్థంబగుం గాన నా
యంగాభ్యర్చన జంగమాహితకరుండై చేసినం దా శవ-
శృంగారంబగు వాని భక్తి మదిఁ జర్చింపంగ సర్వేశ్వరా! 64

తత్త్వ-అర్థతః, భక్తేః, తు = నిజంగా చూస్తే, భక్తికి,
లింగ-ఆరాధన-జంగమ-అర్చన-యుగం = లింగపూజ జంగమపూజ అనే జంట
బాహ్య-అంతర-స్థానకం, దేహ-ప్రాణ-సమానతాం, ఉపగతం = బయటి పట్టు, లోపలి పట్టు కలిగి, శరీరంతోను, ప్రాణాలతోను సమానమై ఉంటుంది.
తస్మాత్ = కాబట్టి,
జంగమ-పూజయా-విరహితా-లింగ-అర్చన-ఏక-అన్వితా, భక్తిః = జంగమపూజ లేని లింగార్చనతో మాత్రమే ఉండే భక్తి,

స్సా, శవ-భూషణ-అర్పణ-సమా వ్యర్థా, ఏవ =అది పీనుగుకు నగలు పెట్టటంతో సమానం, కేవలం నిష్ప్రయోజనం.

భక్తికి శరీరం వంటిది లింగపూజ, ప్రాణాలవంటిది భక్తపూజ. కాబట్టి, భక్తపూజ లేకుండ కేవలం లింగపూజ ఉండే భక్తి, శవానికి చేసిన అలంకారం లాగ, కొరగానిదే.

65 జ్ఞానం ధ్యాన మథ, స్వకర్మ చ తతో భక్తి శ్చ , యోగా ఇమే
చత్వారః, పరతత్త్వమార్గచరణే తత్త్వార్థబోధార్థినాం,
వ్యర్థం సర్వ మభక్తికం యది మహాబాహ్యక్రియావర్తనం ,
తత్, ప్రాణా ఇతరత్రయస్య మహితా భక్తిస్తు సర్వేశ్వర !

మ. ధరణిం గర్మవిధానభక్తివిభవధ్యానోత్తమజ్ఞానముల్
వరుసన్ బేర్కొన నాల్గుయోగములు తత్త్వంబెందు నీ భక్తి వి-
స్తరబాహ్యక్రియలెల్లఁ బొల్లులగుటం దద్భక్తియోగంబు తాఁ
బరగం దక్కిన మూఁడుయోగములకుం బ్రాణంబు సర్వేశ్వరా! 65

జ్ఞానం, ధ్యానం, అథ, స్వ-కర్మ, చ, తతః, భక్తిః, చ , ఇమే చత్వారః = జ్ఞానము, ధ్యానము, కర్మ, మరియు భక్తి - ఈ నాలుగు,

పర-తత్త్వ-మార్గ-చరణే, తత్త్వ-అర్థ-బోధ-అర్థినాం,యోగాః = పరతత్త్వమార్గం పట్టుకోవటానికి యోగాలు.

అ-భక్తికం, యది, మహా-బాహ్య-క్రియా-వర్తనం, సర్వం ,వ్యర్థం= భక్తి లేకుండ ఉండేటట్లైతే, పై పై పెద్ద పెద్ద పనులు నడపటం అంతా వ్యర్థం.

తత్ = కాబట్టి,

మహితా, భక్తిః, తు, ఇతర-త్రయస్య, ప్రాణాః = గొప్ప భక్తి అనేది మాత్రం, మిగిలిన మూడు యోగాలకు ఊపిరి వంటిది.

ముక్తిమార్గానికి నాలుగు యోగాలు ఉన్నాయి. జ్ఞానం, ధ్యానం,కర్మ, భక్తి అని. భక్తి లేనప్పుడు పై పై పనులు ఎన్ని చేసినా ఎంతెంతవి చేసినా వ్యర్థమే. కాబట్టి, భక్తి అనేది మిగిలిన మూడు యోగాలకు ఆయువు పట్టు. అది లేక ఇవి నిలువవు.

66 ప్రాణాన్ సర్వధనేన రక్షతి ఖలు ప్రీత్యా, ధనేనోపరి
ప్రాణై రప్యభిమాన మిచ్ఛతి పరిత్రాతుం జనో జీవనే,
త్వద్భక్తా జనవంద్యపుణ్య చరితాః ప్రాణై ర్ధనై ర్యత్నతో
మానేనాపిచ భక్తిమేవ ముదితా రక్షంతి సర్వేశ్వ ర !

మ. అమరంగా ధనమిచ్చి కాతురు మహీయఃప్రీతిఁ బ్రాణంబుఁ బ్రా-
ణము నర్థంబును నిచ్చి కాతు రభిమానంబు న్విశేషించి మా-
నము బ్రాణంబును నర్థమున్నొసగి సన్మానంబుగా నుత్తమో-
త్తమచారిత్రులు భక్తిఁ గాతురు ప్రమోదంబంది సర్వేశ్వరా! 66

జనః, జీవనే = మనిషి, జీవితంలో,

సర్వ-ధనేన, ప్రాణాన్, ప్రీత్యా, రక్షతి, ఖలు = డబ్బంతటితోను తన ప్రాణాలను ఇష్టంతో కాచుకొంటాడు.

ధనేన, ఉపరి, ప్రాణైః, అపి, అభిమానం, పరిత్రాతుం, ఇచ్ఛతి = ధనంతోనే కాక, పై పెచ్చు ప్రాణాలతో కూడ తన అభిమానాన్ని కాచుకొంటాడు.

జన-వంద్య-పుణ్య-చరితాః, త్వత్-భక్తాః = జనం మెచ్చిన మేలి నడవడి గల

నీ భక్తులు,

ధనైః, ప్రాణైః,మానేన,అపిచ,యత్న తః,భక్తిమ్,ఏవ,ముదితాః,రక్షంతి = ధనాలతో, ప్రాణాలతో, అభిమానంతో కూడ, భక్తినే సంతసంగా కాచుకొంటారు.

మనిషి తన ప్రాణాలకోసం ధనాన్ని వదలుకొంటాడు. అభిమానం కోసం ధనాన్ని ప్రాణాలను కూడ వదలుకొంటాడు. కాని, నీ భక్తులైతే, ధనాన్ని ప్రాణాలను, అభిమానాన్ని సైతం, తమ భక్తికొరకు వదలుకొంటారు.

67 ఉచ్చాట్యేంద్రియభూతవర్గ మభితో యోగోరుమంత్రాశ్రయాత్,
ఆచార్యోక్తిమహాంజనాన్వితసుధీదృష్ట్యా విలోక్యాఖిలం,
యత్నేన ప్రయతాత్మనా సుమహతా , జిజ్ఞాసునా ప్రార్థినా
సాధ్యో భక్తినిధి స్తు, నైవ సుగమః సర్వస్య సర్వేశ్వర !

మ. అనుబద్ధేంద్రియభూతవర్గము యమాద్యష్టాంగమంత్రోరుసా-
ధన నుచ్చాటన సేసి పాపి, గురుసద్వాక్యప్రకాశోత్తమాం-
జనదృష్టిం బరికించి యేర్పఱిచి వాంఛం గోరి సాధించి చే-
కొను చిన్మూర్తికి గాని భక్తివిధి గీల్కొదెందు సర్వేశ్వరా! 67

భక్తి-నిధిః, తు = భక్తి అనే నిధి మాత్రము,

యోగ-ఉరు-మంత్ర-ఆశ్రయాత్, ఇంద్రియ-భూత-వర్గం, అభితః, ఉచ్చాట్య = యోగం అనే పెనుమంత్రంతో ఇంద్రియాలు అనే భూతాలను పారద్రోలి,

ఆచార్య-ఉక్తి-మహత్-అంజన-అన్విత-సుధీ-దృష్ట్యా,అఖిలం,విలోక్య = గురువు మాట అనే కాటుక ఉన్న సద్బుద్ధి అనే కంటితో అంతట చూచి,

జిజ్ఞాసునా, ప్రార్థినా, ప్రయతాత్మనా = తెలియగోరిన,పొందగోరిన, మనసును

అదుపు చేసిన వాడికి,

సుమహతా ,యత్నేన,సాధ్యః = ఎంతో పెద్ద ప్రయత్నం మీద దొరుకుతుంది.

సర్వస్య, సుగమః , న ఏవ = ప్రతి ఒక్కడికి తేలికగా దొరికేది కానే కాదు.

భక్తి అనేది ప్రతివాడికి చులకనగా అందేది కానే కాదు. అది ఒక నిధి వంటిది. నిధిని పొందాలంటే, ముందు అది మనకు కావాలి అనే తలంపు రావాలి. దానిని చూపి తీయించగల మంత్రసిద్ధుడు దొరకాలి. తరువాత దానిని కాచి ఉన్న భూతాలను పారద్రోలాలి, అంజనం పెట్టుకొని బాగా చూడాలి. అప్పుడు నిధి దొరికేది. భక్తినిధిని సాధించాలన్నా కూడ , దానికి చుట్టు అడ్డంకిగా ఉన్న ఇంద్రియాలు అనేభూతాలను ముందు తరమాలి. గురూపదేశం అనే అంజనం ఉండాలి. సద్బుద్ధి అనే కన్నుచూపు ఉండాలి.అప్పుడు భక్తినిధి వశమౌతుంది.

68 న ప్రక్షాళనతో న మార్జనవిధే ర్నైవా ప్రలేపాధిభిః-
ర్మాలిన్యం కనకస్య, వహ్నిపుటసంతాపైః పరం నశ్యతి,
త్వద్భక్త్యైవ తథా వినశ్యతితమాం పాపం మహ జ్జీవినాం
హృద్వాక్కాయకృతం , న కేన విధినాప్యన్యేన సర్వేశ్వర !

( మొదటి పాదం అమూలకం. పూర్తికోసం కలిపాను.)

మ. కనకంబందు ఘనీభవించిన కళంకంబెల్ల సువ్యక్తిగా
ననలాస్యంబునఁ గ్రాగిపోవు గతి జీవాత్మం బ్రవేశించి చే-
కొని వర్తించిన దుర్మలత్రయపరిక్షోభంబు నీ భక్తిచే-
తను బాపంబడుఁ గాని వేరొకటిచేతం బోదు సర్వేశ్వరా! 68

కనకస్య, మాలిన్యం = బంగారంయొక్క మాలిన్యం,

ప్రక్షాళనతః, న, నశ్యతి = కడగటంతో పోదు,

మార్జన-విధేః, న,నశ్యతి = తోమటంతో పోదు,

ప్రలేప-ఆధిభిః, వా, నో, నశ్యతి = పూతలవంటి వాటితోనూ పోదు.

వహ్ని-పుట-సంతాపైః, పరం, నశ్యతి = అగ్నిలో పుటాలు వేయటంతో మాత్రమె పోతుంది.

తథా, హృత్-వాక్-కాయ-కృతం, జీవినాం, మహత్, పాపం= అలాగే, మనసు మాట చేత అనే మూడితో చేసుకొన్న జీవుల మహాపాపం కూడ,

త్వత్-భక్త్యా, ఏవ, వినశ్యతితమాం = నీభక్తితోనే పూర్తిగా పోతుంది.

అన్యేన, కేన, విధినా, అపి, న, నశ్యతి = ఇంకొక ఏ విధానంతో కూడ పోదు.

బంగారంలో ఉన్న కందు పోవాలంటే, కడిగితేనో తోమితేనో పూతలు పూస్తేనో పోదు. అగ్నిలో పుటం పెట్టి కాల్చితేనే పోతుంది. అలాగే, జీవులు త్రికరణాలతో చేసుకొన్న పాపాలు కూడ, నీ మీది భక్తితోనే తొలగుతాయి.మరొక దారి లేదు.

69** ముక్తో దేశికదత్తసన్మనుమహాచాపా న్మనఃసాయకో,
యోగాభ్యాసదృఢత్వముష్టికలితో, విజ్ఞానవద్ధన్వినా,
ఛిత్వా ఽజాణ్డచయాదితత్త్వపటలం, త్వత్సూక్ష్మతత్త్వం గతః
కైవల్యాభిధలక్ష్యభేదనఫలం ప్రాప్నోతి సర్వేశ్వర !

మ. అమరంగా గురుమంత్రకార్ముకమునం దాత్మాస్త్ర మష్టాంగయో-
గమహాముష్టి వివేకి యేయుటయుఁ దత్కాండం బజాండాది త-
త్త్వములెల్ల న్వడి నుచ్చిపాఱి భవదుద్యత్సూక్ష్మకైవల్యల-
క్ష్యమునం దద్భుతశక్తితోడఁ గమియంగా నాఁటు సర్వేశ్వరా! 69

విజ్ఞానవత్-ధన్వినా = విజ్ఞాని అనే విలుకాడు ( ...విలుకానిచేత)

యోగ-అభ్యాస-దృఢత్వ-ముష్టి-కలితః = యోగాభ్యాసంలో నిలుకడ అనే వ్రేళ్ళ పట్టుతో కూర్చి ( ... కూర్చబడి)

దేశిక-దత్త-సత్-మను-మహత్-చాపాత్, ముక్తః = గురువు ఇచ్చిన మంచి మంత్రం అనే వింటినుండి వదలగా ( ...వదలబడినదై)

మనః-సాయకః = మనస్సు అనే బాణము,

అజాణ్డ-చయ-ఆది-తత్త్వ-పటలం, ఛిత్వా = బ్రహ్మాండసమూహం మొదలైన అన్ని తత్త్వాలను దూసుకొని పోయి,

త్వత్-సూక్ష్మ-తత్త్వం, గతః = నీ సూక్ష్మతత్త్వాన్ని చేరుకొని (...చేరినదై)

కైవల్య-అభిధ-లక్ష్య-భేదన-ఫలం, ప్రాప్నోతి = కైవల్యం అనే పేరున్న గురిని కొట్టిన ఫలితాన్ని పొందుతుంది.

ముక్తి అనే లక్ష్యాన్ని కొట్టటనికి విధానం ఏమిటంటే, జ్ఞాని అనే విలుకాడు, గురుదత్తమైన మంత్రం అనే వింటికి, మనస్సు అనే బాణాన్ని తొడిగి, యోగాభ్యాసం అనే పిడికిట పట్టి లాగి విడిస్తే, అది బ్రహ్మాండసంతతి అనే తత్త్వాలను చీల్చుకొంటూ, కైవల్యం అనే గురిమీద నాటుకొంటుంది.

70 అస్మిన్ దేహతరౌ నిఖాయ హృదయస్థూణాం, నిబద్ధ్వాఽచల-
త్వద్ధ్యానాక్షతదీర్ఘవాతవసనం, భక్త్యాశుగాచోదితః
తత్త్వజ్ఞానపథప్రయాణకుశలో జీవీ తర త్యాపదు-
ల్లోలాభీలతరంగసంసృతిమహావార్ధిం తు సర్వేశ్వర !

మ. తనరం గాయవహిత్రమందు హృదయస్తంభాభిసంస్థానమై

చను నీ ధ్యానపటంబు నూల్కొలిపి భాస్వద్భక్తివాతాహతి-
న్వినుతజ్ఞానపథంబు చేకొని సముద్వేగంబునన్ జీవుఁ డీ
ఘనసంసారమహార్ణవంబుఁ గడుపంగాఁ బాలు సర్వేశ్వరా! 70

అస్మిన్, దేహ-తరౌ = ఈ శరీరం అనే ఓడమీద (తరిః=ఓడ),
హృదయ-స్థూణాం, నిఖాయ = మనస్సు అనే కొయ్యను పాతి,
అ-చల-త్వత్-ధ్యాన-అక్షత-దీర్ఘ-వాతవసనం,నిబద్ధ్య= నిశ్చలమైన నీ ధ్యానం అనే, చినుగులు లేని తెరచాప గుడ్డను కట్టి,
భక్తి-ఆశుగ-ఆచోదితః = భక్తి అనే వాయువు త్రోయగా ( ...త్రోయబడినవాడై )
తత్త్వ-జ్ఞాన-పథ-ప్రయాణ-కుశలః, జీవీ = తత్త్వజ్ఞానం అనే మార్గంలో పయనించే నేర్పరి ఐ, జీవి,
ఆపత్-ఉల్లోల-ఆభీల-తరంగ-సంసృతి-మహా-వార్ధిం, తు, తరతి = ఆపదలు అనే, ఎగసిపడే భీకరతరంగాలు ఉన్న , సంసారమనే సముద్రాన్ని దాటుతాడు.
సంసారసముద్రాన్ని దాటాలంటే, జీవికి తన శరీరమే ఒక ఓడ. మనసే దానికి నడుకొయ్య (తెరచాపకొయ్య). దైవధ్యానమే తెరచాప. భక్తియే వాలుగాలి. ఎడపెడ వచ్చిపడే ఆపదలే ఎగసిపడే అలలలుగా ఉండే సంసారసముద్రంలో, ఆ ఓడతో జ్ఞానార్జనమార్గంలో నిపుణంగా పయనిస్తూ, దాటిపోతాడు జీవి.

71 అశ్రాంతస్థిరభక్తిభావసహితో త్వద్ధ్యానపూజావశో,
యోగోపార్జితచిత్తశుద్ధిమహితః సాధు, స్తవేష్టో జనః
అన్యో దుర్విషయప్రవృత్తిచపలః కుర్వన్ బకధ్యానవత్
కర్మాణి ప్రకటం, కథం భవతి తే తోషాయ సర్వేశ్వర !

మ.	అకలంకస్థిరభక్తి మున్నొగయ నిన్నశ్రాంతముం జూచి పా-
యక పూజించు మహామహుండు భవదభ్యర్చ్యుం డగుంగాక దా
సకలేచ్ఛావిషయంబులం బొరయుచుం జాపల్యతం జేయు నా
బకవేషార్చనలేల నిన్ను నొగయింపం జాలు సర్వేశ్వరా!	71

అశ్రాంత-స్థిర-భక్తి-భావ-సహితః = ఎడ తెగని గట్టి భక్తిభావం కలిగి(న వాడు),
త్వత్-ధ్యాన-పూజా-వశః = నీ ధ్యానంలోను పూజకోను మునిగి(నవాడు),
యోగ-ఉపార్జిత-చిత్త-శుద్ధి-మహితః , సాధుః = యోగంతో చిత్తశుద్ధిని సాధించిన వాడు, ఐన సజ్జనుడు,
తవ-ఇష్టః, జనః = నీకు ఇష్టుడైన వాడు.
దుః-విషయ-ప్రవృత్తి-చపలః=పాడు ఇంద్రియాల పనులతో చంచలుడైనవాడు,
బకధ్యానవత్ కర్మాణి ప్రకటం కుర్వన్, అన్యః = బకధ్యానంలాగా, కర్మలు బహిరంగంగా చేసేవాడు, ఐన, మరొకడు
కథం, తే, తోషాయ, భవతి ? = ఎలా నిన్ను మెప్పించగలడు ?
యోగాభ్యాసంతో చిత్తశోధన చేసుకొన్న వాడు, ఎప్పుడూ నిన్ను ధ్యానిస్తూనో పూజిస్తూనో ఉండే వాడు నీకు ఇష్టుడు గాని, ఇంద్రియాలకు చిక్కుబడి, కొంగజపంలాగ, పైకి దొంగపూజలు చేసే వాళ్ళు నీకు నచ్చరు.

72	విత్తేచ్ఛా , విభవస్పృహా, సుఖరుచిః, సంసారవర్తిభ్రమాః,
రాజ్యాదిష్వపి కామనా, క్రతుఫలే స్వర్గే సమీహేతి చ,
కామ్యాని ప్రసభం ముహుర్ముహురపి స్థైర్యం హరంత్యాత్మనః,
త్వద్భక్తేః పర మంతరాయకరణానీమాని సర్వేశ్వర !

**తెలుగు మూలము :: యథావాక్కుల అన్నమయ్య-13 వ శతాబ్ది.**

మ.  సమదోత్సాహసుఖాభిలాషలును నీ సంసారమాయావినో-
దములు న్స్వర్గఫలాపవర్గఫలచిత్తభ్రాంతులుం బూజ్యరా-
జ్యమహాకాంక్షలు నెన్ని చూడ నివి నీ సద్భక్తి కత్యంతరా-
యములై మాటికిమాటి కడ్డపడుఁ గామ్యశ్రేణి సర్వేశ్వరా!  72

విత్త-ఇచ్ఛా = డబ్బు మీద కోరిక,

విభవ-స్పృహా = వైభవాల మీద ఆశ,

సుఖ-రుచిః = సుఖాల మీద ఆసక్తి,

సంసార-వర్తి-భ్రమాః = సంసారంలో ఉండే భ్రాంతులు,

రాజ్య-ఆదిషు,అపి,కామనా = రాజ్యం మొదలైనవాటి మీది కోరిక,

క్రతు-ఫలే,యజ్ఞే, సమీహా, ఇతి, చ = యజ్ఞాలకు ఫలముగా లభించే స్వర్గం మీద కోరిక అని (ఈ ప్రకారంగా ఉండే)

ఇమాని,కామ్యాని = ఈ కామ్యాలు,

ముహుః, ముహుః , ప్రసభం = మాటి మాటికి, బలంగా

ఆత్మనః, స్థైర్యం, హరంతి(ఇది విశేషణశబ్దము-తృచ్.),=మనసు యొక్క నిలుకడను పోగొట్టేవి,

త్వత్-భక్తేః,పరం,అంతరాయ-కరణాని = నీ పట్ల భక్తికి మిక్కిలి అంతరాయాలను కలిగించేవి.

లౌకికమైన రకరకాల కోరికలు ఎప్పుడూ మనస్సును చెదరగొట్టుతూ, భక్తికి బలమైన ప్రతిబంధకాలుగా ఉంటాయి. వాటిపట్ల జాగరూకత కావాలి.

73  లోకో మోహనిమగ్నమూఢహృదయో భ్రష్టో వదన్ సో ఉహమి-

త్యాఽఽత్మా,ఽఽత్మాన మహంతయైవ భవతో దూరీకరోత్యుచ్చకైః

త్యక్త్వా ఽహంకృతి మన్యదూరమనసా దాసో ఽహ మిత్యాలపన్

త్వత్పాదార్చనత స్త్వయైవ సమతాం ప్రాప్నోతి సర్వేశ్వర!

( ఇది అద్వైతతత్త్వంలోని 'సో ఽహమ్' అనే వాక్యంమీద ఒక చెణుకు. కాని, ఈ మహా వాక్యానికి శివతత్త్వపరమైన అర్థం కూడ ఉంది.)

శా. మోహధ్వాంతములో మునింగిన మహామూఢుం డతిభ్రష్టుఁడై

సోహంబంచుఁ దొడంగి నీకుఁ గడు దూరాత్ముం డగుంగాని దు-

ష్టాహంకారగుణంబు మాని మది సొంపారంగ సద్భక్తి దా-

సోహంబన్న భవత్పదార్చకుఁడు నీపై యుండు సర్వేశ్వరా! 73

మోహ-నిమగ్న-మూఢ-హృదయః, భ్రష్టః,లోకః = మోహంలో మునిగి అవివేకంతో భ్రష్టుడైన వాడు,

సో ఽహం, ఇతి , వదన్ = 'సో ఽహం' (=ఆ బ్రహ్మం నేనే) అని పలుకుతూ

అహంతయా, ఏవ, అత్మానం, ఆత్మా, భవతః, ఉచ్చకైః, దూరీకరోతి=కేవలం అహంకారంతో, తనను తాను నీనుండి బాగా దూరం చేసుకొంటున్నాడు.

త్వత్-పాద-అర్చనతః, అహంకృతిం, త్యక్త్వా, అన్య-దూర-మనసా = నీ పాద పూజవలన అహంకారాన్ని వదలి, వేరొకదానిని తలవని మనసుతో,

దాసో ఽహం, ఇతి, ఆలపన్ = ' నేను దాసుడను' అని పలుకుతూ

త్వయా, ఏవ, సమతాం, ప్రాప్నోతి = నీతో సమత్వాన్ని పొందుతాడు.

సోహం అని అహంకారంతో పలికే మూఢుడు తనకు తానే నీకు ఎడమై పోతాడు. దాసోహం అని నిరహంకారంగా పలికే భక్తుడేమో సాక్షాత్తు నీవే.

74 మూఢో జన్మ మృతేరుప, ర్యథ మృతిం పశ్చా ద్వ్రజన్ జన్మనో,
నా ఽఽత్మానం తు జుగుప్సతే నిపతనాత్ సంసారఘోరాంబుధౌ,
జ్ఞానం కీదృశమేత్య వా ! ప్రకటశో వక్తి 'త్వమేవాహ' మి-
త్యేతాదృక్షకుతర్కణం జగతి కిం క్వాప్యస్తి సర్వేశ్వర !

( ఇది కూడ అద్వైతతత్త్వం మీద చెణుకే. ఈ మహావాక్యానికి కూడ శివతత్త్వ పరమైన అర్థం ఉంది.)

శా. చావంబుట్టుచుఁ బుట్టఁజచ్చుచు మహాచండాలసంసారపా-
రావారంబునఁ గూలి తాఁ జెడుటకుం బ్రవ్యక్తిగా నాత్మలో-
నేవం బొందక యేను నీవనుట తా నేజ్ఞానమో శ్రీమహా-
దేవా యిట్టి కుతర్కముం గలదే చింతింపంగ సర్వేశ్వరా! 74

మృతేః, రుపరి,జన్మ,అథ, జన్మనః,పశ్చాత్, మృతిం, వ్రజన్,మూఢః = చావుకు తరువాత పుట్టుకను, పుట్టుకకు తరువాత చావును,పొందుతూ మూఢుడు, సంసార-ఘోర-అంబుధౌ, నిపతనాత్, ఆత్మానం,తు, న,జుగుప్సతే = సంసారం అనే ఘోరసముద్రంలో కూలినందుకు తనను తాను ఏవగించుకోడు.

కీదృశం, జ్ఞానం, ఏత్య,వా, 'త్వం,ఏవ,అహం', ఇతి,ప్రకటశః, వక్తి= ఏ రకమైన జ్ఞానాన్ని సంపాదించియో మరి, 'నీవే నేను' అని తెగ అంటూ ఉంటాడు.

ఏతాదృక్ష-కు-తర్కణం, జగతి, క్వ, అపి, అస్తి, కిం? = ఇలాంటి పిచ్చి వాదన లోకంలో ఎక్కడన్నా ఉంటుందా?

పుట్టి చస్తూ, చచ్చి పుట్టుతూ, ఇలా సంసారంలో దిగబడ్డందుకు తనమీద తాను చీదర పడవలసింది పోయి, పైగా, అదేమి జ్ఞానమో ఏమో కాని,

'త్వమేవాహం' (= పరబ్రహ్మనివైన నీవే నేను) అని ఎలుగెత్తి చెప్పుకొంటాడు. ఏమిటి ఈ పిచ్చి వాదం?

75 కుర్వన్నేవ తవార్చనం బహువిధం బాహ్యప్రవృత్త్యా జనో,
లగ్నో దుర్వ్యసనేషు చే ద్వికలధీ ర్దుష్టేంద్రియేచ్ఛావశః,
యావద్వాపి, మనోవిశుద్ధిరహితం గణ్యం న తస్యార్చనం,
తుల్యం తత్కుతృణప్రవృద్ధిసహితక్షేత్రస్య సర్వేశ్వర !

మ. రసికుండై భవదంఘ్రిపద్మయుగ మారాధించుచో దుర్మద-
వ్యసనాటోపము చిక్కులం బొరలుచు న్వర్తించుచున్నట్టి పా-
లసు పూజావిభవం బదొప్పునె మహిన్ లక్షింప నారంభముం
గసవుం బెంచిన చేనుఁ బోలుఁ దలఁపంగా మీఁద సర్వేశ్వరా! 75

బాహ్య-ప్రవృత్త్యా, తవ-అర్చనం, బహు-విధం, కుర్వన్, ఏవ, జనః = బయటి ప్రవర్తన రీత్యా నీ పూజ రకరకాలుగా చేస్తూనే, జనుడు,

దుష్ట-ఇంద్రియ-ఇచ్ఛా-వశః, వికల-ధీః = పాడు ఇంద్రియాలకు లోబడి, చెదరిన మనసు గలిగి,

దుర్వ్యసనేషు, లగ్నః, చేత్ = చెడు వ్యసనాలలో చిక్కుబడ్డవాడైతే గనుక,

మనః-విశుద్ధి-రహితం, తస్య-అర్చనం, యావత్,వా,అపి, గణ్యం న = చిత్త శుద్ధి లేని వాడి పూజ ఎంతటిదైనా గాని, లెక్కించదగ్గది కాదు.

తత్, కుతృణ-ప్రవృద్ధి-సహిత-క్షేత్రస్య, తుల్యం = అది, కలుపు గడ్డి పెరిగిన పంటచేనితో సమానం.

ఒక ప్రక్క బయటకు పూజలు పెద్ద ఎత్తున చేస్తూ ఉన్న వాడే, మరొక ప్రక్క

మనసు చెడి చెడ్డ విషయాలలో తగులుకొంటే, చిత్తశుద్ధి లేని అటువంటి వాడు ఎంత ఆడంబరంగా పూజ చేసినా, లెక్కకు రాదు. అది,  కలుపు పెరిగిన పంటపొలంతో సమానం .

76 సర్వస్వస్య తవార్పణా, ద్ధనరుచిం త్యక్త్వా మహానిష్ఠయా;
ప్రాణానాం చ సమర్పణా త్తవ, మహాభక్త్యుద్భవాత్సాహసాత్ ;
చిత్తస్యైవ తవార్పణం, భవపథం త్యక్త్వా  ధృత్తై రింద్రియై-,
రౌదార్యం నరజన్మన స్తు పరమం పశ్యామి సర్వేశ్వర !

మ. అమితోత్సాహమునంది నీకుఁ దన సర్వార్థంబులుం గూర్చి నే-
మముతో నిచ్చుటకంటె శౌర్యగుణసామర్థ్యంబునం జేసి ప్రా-
ణము నీ కిచ్చుటకంటె దుస్తరభవోన్మాదంబు మర్దించి చి-
త్తము నీ కిచ్చుట పెక్కుభంగుల మహౌదార్యంబు సర్వేశ్వరా! 76

ధన-రుచిం, త్యక్త్వా, మహత్-నిష్ఠయా, సర్వ-స్వస్య, తవ, అర్పణాత్ = ధనం మీది ఆసక్తిని విడిచి, నిష్ఠతో, తనకు ఉన్నదంతా నీకు అర్పించటంకంటె, మహత్-భక్తి-ఉద్భవాత్, సాహసాత్, తవ, ప్రాణానాం సమర్పణాత్, చ= మహాభక్తివలన వచ్చిన సాహసంతో నీకు ప్రాణాలను అర్పించటంకంటె, భవ-పథం, త్యక్త్వా, ధృత్తై, ఇంద్రియైః, తవ, చిత్తస్య, అర్పణం, ఏవ= పాపమార్గాన్ని వదలి, ఇంద్రియాలను అణచి, నీకు మనసును అర్పించటమే నర-జన్మనః, తు, పరమం, ఔదార్యం, పశ్యామి = మానవజన్మ ఎత్తిన వాడికి అత్యుత్తమమైన ఔదార్యం అని అనుకొంటాను.

ఉన్నదంతా నీకి అర్పించటం పెద్ద ఔదార్యం కాదు,. భక్తి మేర మీరి, సాహసం

ఎక్కువై, ప్రాణాలు నీకు అర్పించినా ఔదార్యం కాదు. కాని, పాపాలు చేయకుండ, ఇంద్రియాలను అదుపులో ఉంచి, మనస్సును నీకు అర్పించటం అనేది, మానవుడైనవాడికి పరమౌదార్యం .

77 యుద్ధే క్రుద్ధవిరోధినా మపి వధాత్, బంధా న్మృగేంద్రస్య వా,
యుద్ధా ద్దిగ్ద్విరదైః కరాకరి, కరక్షేపాచ్చ ఘోరాశనేః,
దుశ్చర్యాచరణా న్నివార్య యమనం చిత్తస్య, చర్యా పరా
సంసారభ్రమవర్తినాం ఖలు నృణాం శౌర్యస్య సర్వేశ్వర !

మ. ఘనవైరిప్రకరంబుఁ దాకి యనిలో ఖండించు కంటెన్ మృగేం-
ద్రుని జేపట్టుటకంటె,*దిగ్గజముతోఁ ద్రోపాడుకంటెన్, మహా-
శనిఁ దా వ్రేయుటకంటె ఘోరభవదుశ్చారిత్ర వారించి రం-
జనతోఁ జిత్తము శిక్షసేయుట మహాశౌర్యంబు సర్వేశ్వరా! 77

*(వారినిధిలోఁ దోగాడుకంటెన్ --- ఆకూలం తరణాచ్చ వార్ధిషు.)

యుద్ధే, క్రుద్ధ-విరోధినాం, వధాత్, అపి = యుద్ధంలో, కోపంతో ఉన్న శత్రువులను చంపటంకంటె కూడ,

మృగేంద్రస్య, బంధాత్, వా = సింహాన్ని కట్టివేయటం కంటె కూడ,

దిక్-ద్విరదైః,కరాకరి,యుద్ధాత్= దిగ్గజాలతో పట్టిచేతులతో పోరటంకంటె కూడ,

*(వార్ధిషు,ఆకూలం, తరణాత్,చ =సముద్రాలలో దరిదాక ఈదటం కంటె,)

ఘోర-అశనేః,కర-క్షేపాత్,చ=ఘోరమైన పిడుగును చేతితో త్రోసివేయటంకంటె,

దుశ్చర్యా-ఆచరణాత్, నివార్య, చిత్తస్య, యమనం = చెడు పనులనుండి వారించి, మనసును అణచటం

సంసార-భ్రమ-వర్తినాం, నృణాం,శౌర్యస్య, పరా, చర్యా, ఖలు = సంసారపు సుడిగుండంలో పడి తిరుగుతూ ఉన్న మానవుల శౌర్యంయొక్క అత్యున్నత చర్య గదా!

యుద్ధంలో శత్రువులను నరకటంకంటె, సింహాన్ని కట్టివేయటం కంటె, దిగ్గజాలతో పోరటంకంటె, (సముద్రాలలో ఆవలి ఒడ్డుదాక ఈదటంకంటె), పిడుగును చేత్తితో విసరటంకంటె - ఇంద్రియాలను నిగ్రహించి మనసును నీకు అర్పించటమే  సంసారపు సుడిలో పడి కొట్టుకొంటున్న మానవులకు అతి పెద్ద శూరకార్యం.

78 పుష్పైః పూజయతః సుగంధభరితైః, స్త్వత్సేవనే గాయతః,
పద్యైః ప్రస్తువతో ఒ పి గద్యరచనైః, నాట్యై ర్భృశం నృత్యతః,
రుచ్యాహారనివేదనాని దదతో, భక్తస్య సర్వస్య చ,
త్వం గృహ్ణాసి మనఃస్థభక్తి రితి యా తామేవ సర్వేశ్వర !

మ. అమితామోదనవప్రసూనముల నిన్నర్చించుచో గద్యప-
ద్యము లూహించి నుతించుచో వివిధగీతవ్రాతము లాడుచో
నమృతాహారము లిచ్చుచో నిపుణుఁడై యాటాడుచో నందుఁ జి-
త్తము సద్భక్తియె నీవు చేకొను పదార్థంబెల్ల సర్వేశ్వరా! 78

త్వత్-సేవనే = నిన్ను సేవించటంలో,

సుగంధ-భరితైః, పుష్పైః, పూజయతః = సువాసనగల పూజించేవాడికి గాని,

గాయతః = సంగీతంపాడే వాడికి గాని,

పద్యైః, గద్య-రచనైః, ప్రస్తువతః, అపి =  పద్యాలతోను గద్యాలతోను స్తోత్రాలు

చేసేవాడికి గాని,

నాట్యైః, భృశం, నృత్యతః = మిక్కిగా నృత్యం చేసే వాడికి గాని,

రుచ్య-ఆహార-నివేదనాని, దదతః = రుచికరమైన ఆహారాల నివేదనలు ఇచ్చే వాడికి గాని,

సర్వస్య, భక్తస్య, చ = ప్రతి ఒక్క భక్తుడికి కూడ,

మనః-స్థ-భక్తిః, ఇతి, యా, తాం, ఏవ, త్వం, గృహ్ణాసి = మనసులో ఉన్న భక్తి అనేది ఏదో, దానిని మాత్రమే నీవు కైకొంటావు.

నీ సేవ చేసే భక్తుడు, వలపు మీరిన అలరులతో అర్చించనీ, పాటలు పాడనీ, ఆటలు ఆడనీ, స్తోత్రాలు పన్ననీ, నైవేద్యాలు పెట్టనీ - నీవు చూసి గ్రహించేది మాత్రం, వాడి మనసులో ఉన్న భక్తి అనే దానిని మాత్రమే. అది లేనప్పుడు ఏమి చేసినా వమ్మే.

79 కోశ శ్చిత్రమనోహరాకృతి రపి చ్ఛేత్తుం న శక్తః స్వయం,
తస్యాంత ర్నిహితో ఒసి రేవ భవతి చ్ఛేదక్రియాయాం పటుః,
చిత్తే నాసి యది త్వ, ముజ్జ్వలవపుః కస్యాస్తి వా సాధకం ?
నిత్యాపాయిబహిఃస్వరూపరుచయో వ్యర్థా హి సర్వేశ్వర!

మ. కడుఁ జిత్రంబుగఁ జేయఁగా నొఱ సురంగంబయ్యెనే ఖడ్గమం-
దిడకున్నం జెడురూపదేమి కొఱ? దానిం బెక్కు పాటింపఁగా
నొడ లెబ్బంగుల నోపునే నియతితో నూహించి నిన్నాత్మలో
నిడకున్నం జనురూపు లేమికొఱ తా నీక్షింప సర్వేశ్వరా! 79

చిత్ర-మనోహర-ఆకృతిః, అపి, కోశః, స్వయం, ఛేత్తుం, న, శక్తః = వచిత్రంగా,

మనోజ్ఞంగా కనబడ్డప్పటికీ, ఒర , తనకు తానుగా నరక జాలదు.

తస్య,అంతః, నిహితః, అసిః, ఏవ, ఛేద-క్రియాయాం, పటుః, భవతి = దానిలో ఉంచిన కత్తి మాత్రమే నరకే పనికి పనికి వస్తుంది.

చిత్తే, త్వం, యది, న,అసి = మనసులో నీవు లేకపోతే గనుక,

ఉజ్జ్వల-వపుః, కస్య, సాధకం,అస్తి,వా? =మెరిసే రూపం, దేనిని సాధించటానికి పనికి వస్తుందని !

నిత్య-అపాయి-బహిః-స్వరూప-రుచయః, వ్యర్థాః , హి = తప్పక నశించిపోయే బాహ్యరూపపు మెరుగులు, నిరుపయోగాలు గదా!

ఎంత అందంగా ఉన్న ఒర మాత్రం కోయటానికి పనికి రాదు. ఆ పనిని చేయ గలిగేది ఆ ఒరలోపల ఉన్న కత్తి మాత్రమే. అలానే, బయట దేహరూపం ఎంత బాగా ఉన్నా, లోపల మనసులో నీవు లేనప్పుడు, ఏమి లాభం ? ఎప్పుడో ఒకప్పుడు తప్పక నశించే పై పై రూపాల తళుకులు ఉపయోగం లేనివి.

80 భోక్తుం కుత్సయతే యథా జ్వరభరక్లిష్టాత్మదేహో జనో,
నానాన్నాని సుధాసమానరసవం త్యాహృత్య దత్తాన్యపి,
దుర్వారేంద్రియమోహితో ౾పి పతితః సంసారవార్ధౌ, ధియం
న త్వక్షయ్యసుఖే త్వదంఘ్రిభజనే బధ్నాతి సర్వేశ్వర !

మ. జ్వరసంతాపవిశోషితాంగుఁడు సుధాసంకాశదివ్యాన్నపా-
నరసశ్రేణి భుజింప రోయుగతి నున్మాదేంద్రియధ్వాంతదు-
స్తరసంసారమదప్రమత్తుఁడు మహాసౌఖ్యోత్సవంబైన మీ
చరణారాధనయందు బుద్ధిఁ జొనుపం జాలండు సర్వేశ్వరా! 80

జ్వర-భర-క్లిష్ట-ఆత్మ-దేహః జనః = జ్వరం ఎక్కువై, ఒదలు మనసు కూడ కష్టపడి ఉన్న వాడు,

సుధా-సమాన-రసవంతి,నానా-అన్నాని,ఆహృత్య, దత్తాని,అపి= అమృతంతో సమానమైన రుచిగల రకరకాల అన్నాలను, తెచ్చి ఇచ్చిన వాటిని కూడ,

భోక్తుం, కుత్సయతే,యథా = తినటానికి ఏవగించుకొన్నట్లు,

దుర్వార-ఇంద్రియ-మోహితః, సంసార-వార్ధౌ, పతితః, జనః, అపి = ఆపరాని ఇంద్రియాలచే మోహపెట్టబడి, సంసారసముద్రంలో పడ్డ జనుడు కూడ,

అక్షయ్య-సుఖే, త్వత్-అంఘ్రి-భజనే, ధియం ,తు, న, బధ్నాతి = శాశ్వత సుఖాన్ని ఇచ్చే నీ పాదసేవమీద మనసును కట్టివేయడు.

జ్వరబాధలో ఉన్న వాడికి, రుచిగల ఆహారాలు తెచ్చి మరీ ఇచ్చినా గాని వాడు వాటిని తినజాలనట్లు, ఇంద్రియవ్యామోహానికి చిక్కి సంసారసముద్రంలో పడ్డవాడు గూడ, నిత్యసుఖాన్ని ఇచ్చే నీ పాదసేవ మీద బుద్ధిని పెట్టలేడు.

81* జాతో ఽగ్ని ర్దహతి ద్వికాష్ఠమథనాత్ కాష్ఠే ఉభే తే యథా,
జాతః కర్మచయేన కాయమథనాత్ త్వద్భక్తివహ్ని స్తథా,
కాయం కర్మ దహత్యశేషమితి విజ్ఞానం పరం, త,జ్జనః
సత్కర్మా ఽఽచరతు త్వదేకహృదయః కాయేన సర్వేశ్వర !

మ. కలయం గాష్ఠయుగంబుఁ గూర్చి తరువంగా బుట్టి తత్సాధనం-
బుల రెంటిన్ దహియించు వహ్నిగతిఁ దాఁ బొల్పొందఁ గాయంబు సం
ధిల సత్కర్మముతో మథింపఁగ భవచ్చిద్భక్తిసద్వహ్ని యు-
జ్జ్వలమై కాయముఁ గర్మముం జెఱుచుఁ దత్త్వంబెన్న సర్వేశ్వరా! 81

తెలుగు మూలము :: యథావాక్కుల అన్నమయ్య-13 వ శతాబ్ది.

ద్వి-కాష్ఠ-మథనాత్, జాతః, అగ్ని, తే, కాష్ఠే, ఉభే, దహతి, యథా,తథా= రెండు కట్టెలను రాచగా పుట్టిన నిప్పు, ఆ రెండు కట్టెలను కాల్చినట్లు,

కర్మచయేన కాయమథనాత్ జాతః త్వత్-భక్తి-వహ్నిః =కర్మలతో శరీరాన్ని మథించగా పుట్టిన 'నీ భక్తి' అనే నిప్పు,

కాయం ,కర్మ, అశేషం, దహతి, ఇతి, పరం, విజ్ఞానం = శరీరాన్ని, కర్మలను, రెండిటిని పూర్తిగా కాల్చివేస్తుంది. అనేది ఉత్తమమైన జ్ఞానం.

తత్, జనః, త్వత్-ఏక-హృదయః , కాయేన, సత్-కర్మ-ఆచరతు = కాబట్టి, జనుడు, నీ మీదనే మనసును ఉంచి, ఈ శరీరంతో మంచి పనులను చేయాలి. రెండు కర్రల రాపాడగా నిప్పు పుట్టి, ఆ రెండు కర్రలనూ కాలుస్తుంది. అలాగే, దేహం అనే కర్రను, కర్మలు అనే కర్రతో మథిస్తే, భక్తి అనే నిప్పు పుట్టి, దేహాన్ని కర్మలనూ రెండిటినీ పోగొట్టుతుంది. భక్తితో కర్మనాశనం, జన్మరాహిత్యమూ కూడ వస్తుందని భావం.

82 ఉప్త్వా స్వీయధనాని భక్తజనతాక్షేత్రేషు బీజం యథా,
పశ్చాదాప్నుతి పక్వసస్యఫలవ ల్లోకః శ్రియం భూయసీం,
అంతఃశాత్రవసాత్కరోతి యదిచే ద్దుష్టేంద్రియాకృష్టధీః,
పశ్చాత్ ప్రార్థయతే నిరర్థకతయా కం నామ సర్వేశ్వర !

మ. స్థిరబుద్ధిం దన సొమ్ము భక్తవరసుక్షేత్రంబులన్ బీజమై
పరగంగా వెదపెట్టి మీఁద నతిసంపన్నుండగుం గాక దా-
నరిషడ్వర్గము పాలుసేసి భవమాయాగ్రస్తుఁడై యిచ్చ నె-
వ్వరి వేఁడం జనువాఁడొకో విషయదుర్వ్యాపారి సర్వేశ్వరా! 82

లోకః, స్వీయ-ధనాని, భక్త-జనతా-క్షేత్రేషు, బీజం, యథా, ఉప్త్వా = మనిషి, తన సంపదలను భక్తజనులు అనే పొలాలలో విత్తులలాగా వెద చల్లి,
పశ్చాత్, పక్వ-సస్య-ఫలవత్, భూయసీం, శ్రియం, ఆప్స్యతి = తరువాత పండిన పంటను పొందినట్లు, గొప్ప సంపదను పొందుతాడు.
యది, దుష్ట-ఇంద్రియ-ఆకృష్ట-ధీః=ఒకవేళ, పాడు ఇంద్రియాల లాగుడుకు లోబడ్డమనసుతో
అంతఃశాత్రవసాత్, కరోతి, చేత్ = అంతఃశత్రువులపాలు చేస్తే గనుక,
పశ్చాత్, నిరర్థకతయా, కం నామ, ప్రార్థయతే = ఆ తరువాత, వ్యర్థత్వం కారణంగా, ఎవడినని అడుగుతాడు?
పొలంలో విత్తులు వెదజల్లినట్లు, తనకు ఉన్న ధనాన్ని భక్తులనే పొలాలతో చల్లితే, ఆ పైన పంట చేతికి వచ్చినట్లు, గొప్ప సంపద వస్తుంది. అలా కాక, అంతఃశత్రువుల పాలు చేసి, వ్యర్థమైపోయిన తరువాత, ఎవరిని అడుగుతాడు?

83 కాయం వారిసముత్థబుద్బుదనిభం, శంపాసమం యౌవనం,
సర్వం శారదనీరదావళిచలం సంపత్సుఖం భ్రాంతివత్,
జ్ఞాత్వా ఉ_ప్యేవ మహో జనో వ్రజతి న త్వత్పాదసంసేవన-
ధ్యానాసక్తి మలంఘ్యసంసృతివశో మౌఢ్యేన సర్వేశ్వర !

శా. కాయంబన్నది వారిబుద్బుదసదృక్షం బందు రూపింప లేఁ-
బ్రాయంబన్నది శారదాంబుదతటిత్ప్రాయంబు సంపత్సుఖ-
శ్రేయంబన్నది మాయ యిట్లెఱిఁగియున్ శీఘ్రంబె నీ ధ్యానసం-
స్థాయీభావనఁ బొందఁ డేమిటి కయో సంసారి సర్వేశ్వరా! 83

కాయం, వారి-సముత్థ-బుద్బుద-నిభం = శరీరం అనేది, నీటిపై పొడమిన బుడగ వంటిది.

యౌవనం ,శంపా-సమం = వయసేమో మెరుపు వంటిది.

సంపత్-సుఖం, సర్వం, భ్రాంతివత్, శారద-నీరద-ఆవళి-చలం = సంపదలవలన వచ్చే సుఖం, మాయవంటిది,శరత్కాలమేఘాలలాగ చంచలం.

అహో! ఏవం, జ్ఞాత్వా, అపి, జనః = అయ్యో! ఇలా తెలిసి కూడ , జనుడు, అలంఘ్య-సంసృతి-వశః,మౌఢ్యేన=దాటరాని సంసారానికి లోబడి, మూఢతతో, త్వత్-పాద-సంసేవన-ధ్యాన-ఆసక్తిం, వ్రజతి, న = నీ పాదాలను సేవించటం మీద ఆసక్తిని చూపటం లేదు.

మేను నీటి బుడగ వంటిది. ఎప్పుడు పోతుందో తెలియదు. వయసు మెరుపు వంటిది. తాత్కాలికం. సంపదలు తెచ్చే సుఖాలు మాయావంటివి, శరదృతువులోని మేఘాల వంటివి. నిలుకడ లేనివి. ఇదంతా తెలిసి కూడ మనిషి మోహానికి చిక్కి సంసారంలో కొట్టుకొంటూ, నీ మీద మనసు పెట్టడు.

84* త్వత్పాదస్థిరభక్తిలబ్ధి రచలత్వద్భక్తగోష్ఠీసుఖం,
నిత్యత్వత్స్మరణానుమోదన మితి త్రీణ్యేవ నిత్యాని నః,
బ్రహ్మేంద్రాదిమరుద్వరేణ్యజగతీసౌఖ్యాని సర్వాణ్యపి
వ్యోమాంబూపరిలిఖ్యమానలిపివ న్మిథ్యైవ సర్వేశ్వర !

మ. భవదీయస్థిరభక్తి లబ్ధియు భవద్భక్తైకగోష్ఠీమహో-
త్సవలీలావిభవంబు నీ యచలితధ్యానానుమోదంబులౌ-
నివి నిత్యస్థితు లారయంగ విధిదేవేంద్రాదిభూతాఖిలో-

త్స్వవభోగస్థితులెల్ల మిథ్యలవి తత్త్వంబెన్న సర్వేశ్వరా! 84

త్వత్-పాద-స్థిర-భక్తి-లబ్ధిః = నీ పాదాలమీద నిలుకడగల భక్తి దొరకటం,

అచల-త్వత్-భక్త-గోష్ఠి-సుఖం = చెదరని నీ భక్తుల గోష్ఠివలన సుఖం,

నిత్య-త్వత్-స్మరణ-అనుమోదనం, ఇతి= ఎప్పుడూ నిన్ను తలచుకోవటంతో వచ్చే సంతోషము, అనే

త్రీణి, ఏవ, నః, నిత్యాని = మూడే మాకు నిత్యసుఖాలు.

బ్రహ్మ-ఇంద్ర-ఆది-మరుత్-వరేణ్య-జగతీ-సౌఖ్యాని, సర్వాణి, అపి = బ్రహ్మ,ఇంద్రుడు మొదలైన దేవతావర్యుల లోకాలలోని సౌఖ్యాలు అన్ని కూడ

వ్యోమ-అంబు-ఉపరి-లిఖ్యమాన-లిపివత్, మిథ్యా, ఏవ = ఆకాశంలోను, నీటిమీద, వ్రాస్తూ ఉన్న వ్రాతలాగ, మిథ్య మాత్రమే.

నీ మీద దృఢమైన భక్తి, నీ భక్తులతో నిరంతరాయమైన గోష్ఠి,సదా నీ స్మరణం- ఈ మూడే మాకు శాశ్వతసుఖాలంటే. ఇంద్రలోకంలోనో బ్రహ్మలోకంలోనో వచ్చే సుఖాలన్ని, నీటిమీద, గాలిలో, వ్రాస్తున్న వ్రాతలలాగా మిథ్య.

85 త్వద్భక్తో యది పాప మాచరతి చేత్, పుణ్యం భవత్యేవ తత్,
సాక్షీ తద్విషయే త్వదంతికచర శ్చండీశ్వరో వర్తతే,
త్వద్ద్వేషీ నిగమోక్త మాచరతు వా, పాపం భవత్యేవ తత్,
సాక్షీ తద్విషయే త్వయైవ నిహతో దక్షో హి సర్వేశ్వర !

మ. తన యుక్తి న్భవదంఘ్రిపంకరుహసద్భక్తుండు పాపంబు చే-
సినఁ బుణ్యంబగు భక్తిహీనుఁడు శ్రుతు ల్చేపట్టి పుణ్యంబు చే-
సినఁ బాపంబగు దీనికంతటికిఁ జర్చింపంగఁ జండీశ్వరుం

డును దక్షుండును సాక్షులెన్న నగరాట్కోదండ సర్వేశ్వరా!      85

త్వత్-భక్తః, యది, పాపం, ఆచరతి చేత్, తత్, పుణ్యం, భవతి, ఏవ = నీ భక్తుడు ఒకవేళ పాపం చేస్తే అది పుణ్యంగానే ఔతుంది.

తత్-విషయే, సాక్షీ, త్వత్-అంతిక-చరః, శ్చండీశ్వరః, వర్తతే = ఆ విషయంలో, నీ సమీపంలో తిరిగే చండీశ్వరుడు సాక్షి.

( ఈ చండీశ్వరుడి కథ ఏమిటో నాకు తెలియలేదు.)

త్వత్-ద్వేషీ, నిగమ-ఉక్తం,ఆచరతు, వా, తత్, పాపం, భవతి, ఏవ = నిన్ను ద్వేషించేవాడు, వేదకర్మ చేయనీ కాక, అది పాపంగానే ఔతుంది.

తత్-విషయే, సాక్షీ, త్వయా, ఏవ, నిహతః, దక్షః, హి = ఆ విషయంలో నీవే చంపిన దక్షుడు సాక్షి గదా!

నీ భక్తుడైనవాడు పాపం చేయబోయినా పుణ్యంగా పరిణమిస్తుంది. నీ అనుచరుడు చండీశ్వరుడు దానికి సాక్షి. నీ మీద ద్వేషంతో వేదోక్తకర్మ చేసినా అది పాపంగా ఫలిస్తుంది. దానికి సాక్షి, నీ చేతిలో చచ్చిన దక్షుడు.

86*  యత్నా ద్బాలచకోరకః పరిణతజ్యోత్స్నాసు మాద్యన్నివ
త్వద్ధ్యానే ౨ ప్యవిరామకం మమ మనో లగ్నం భృశం మాద్యతు
దేహ్యేత న్మమ వాంఛితం, తదితరే కాంక్షా ౨ పి నైవాస్తి మే,
గౌరీలోచననర్తకీనటనరంగాస్థాన సర్వేశ్వర !

శా.  ప్రారంభించి చకోరపోతము మహీయోజ్యోత్స్నయం దుత్సవ-
శ్రీ రంజిల్లుచు సోలుచుండు గతి నా చిత్తంబు నీ దివ్యశృం-
గారధ్యానమునం దహర్నిశముఁ జొక్కంజేయవే దేవ శ్రీ-

గౌరీలోచననర్తకీనటనరంగస్థాన సర్వేశ్వరా! 86

గౌరీ-లోచన-నర్తకీ-నటన-రంగ-ఆస్థాన ! సర్వేశ్వర ! = గౌరి నేత్రాలు అనే నర్తకికి నటనరంగపు ఆస్థానమైనవాడా! సర్వేశ్వర!

( భక్తిరసం పరవడి త్రొక్కే ఈ రచనలో సంప్రదాయశుద్ధశృంగారరసస్ఫోరకమైన ఇటువంటి సొగసైన సంబోధన ఉండటం అరుదే. వ్యంగ్యార్థం బాగున్నదని నేను దీనిని వదలక అనువదించాను. ఐనా ఇంత పెద్ద ఈ శతకంలో సంబోధన శబ్దాలు బాగా తక్కువ. సంకల్పప్రభవప్రతాపవనభాస్వద్దావ, శ్రీమహాదేవా, నగరాట్కోదండ, రౌప్యకుధరవ్యాపార, దివిజేంద్రస్తుత్య, జగద్రక్షణదక్ష, హర, ఇలా ఆరో ఏడో. కొన్ని శతకాలలో నామదశకం/ సంబోధనదశకం అని పది పద్యాలు సంబోధనలతోనే ఉంటాయి. ' శ్రీ రఘురామ!..' అని దాశరథిశతకంలో ఉన్నట్లు. వృషాధిపశతకంలోనైతే దాదాపు ఏబది పద్యాలు సంబోధనశబ్దాల్తోనే ఉంటాయి. )

పరిణత-జ్యోత్స్నాసు, యత్నాత్, మాద్యన్, బాల-చకోరకః, ఇవ = పండు వెన్నెలలో ప్రయత్నపూర్వకంగా చొక్కుతూ ఉండే చకోరపక్షి పిల్లలాగా, త్వత్-ధ్యానే, అవిరామకం, లగ్నం, మమ, మనః,అపి, భృశం, మాద్యతు = నీ ధ్యానంలో, తెంపు లేకుండ మునిగి నా మనసు కూడ, అలా బాగా చొక్కనీ. మమ, వాంఛితం, ఏతత్, దేహి, తత్-ఇతరే, కాంక్షా, అపి, మే,న,ఏవ,అస్తి=నా కోరిక ఇది. దీనిని ఇవ్వు. అది కాక వేరుదానిమీద నాకు కోరిక అన్నదే లేదు. వెన్నెల పులుగు పిల్ల ఆరగాచిన వెన్నెలలో మురిసి చొక్కినట్లు, నా మనసు ఎప్పుడూ నీ ధ్యానంలోనే మునిగి మురియనీ. అదే నా కోరిక. దానిని తీర్చు, మరి ఇంక దేనిమీద నాకు కోరిక లేనే లేదు.

87 వృక్షే యాంతి శలాటుతాం చ ఫలతాం పుష్పాణి తజ్జాతితః,
చిత్రం దేవ! సుమాని తాని తు, భవత్పూజోపయుక్తాని చేత్,
దంతిత్వం హయతా మనర్ఘమణితాం కర్పూరతాం హారతాం
కాంతాత్వం చ పటీరతాం చ బహుధా యాంతీతి సర్వేశ్వర !

మ. తరులం బువ్వులు పిందెలై యొదవి తత్తజ్జాతితోఁ బండ్లగున్
హర మీ పాదపయోజపూజితములై యత్యద్భుతం బవ్విరుల్
కరులౌ నశ్వములౌ ననర్ఘమణులౌఁ గర్పూరమౌ హారమౌఁ
దరుణీరత్నములౌఁ బటీరతరులౌఁ దథ్యంబు సర్వేశ్వరా! 87

( ఈ పద్యం వ్రాసే సందర్భంలోనే ఒక అద్భుతం జరిగిందని చెప్తుతారు.)

వృక్షే, పుష్పాణి, తత్-జాతితః, శలాటుతాం, చ, ఫలతాం, యాంతి= చెట్టుమీది పూవులు, వాటి జాతిని బట్టి, పిందెలుగా, పండ్లుగా ఔతాయి.

సుమాని, తాని, తు, భవత్-పూజా-ఉపయుక్తాని, చేత్ = ఆ పూవులు గనుక,నీ పూజలో వాడబడితే,

దంతిత్వం, హయతాం, అనర్ఘ-మణితాం, కర్పూరతాం,హారతాం= ఏనుగులుగా, గుర్రాలుగా, వెలలేని మణులుగా, కర్పూరముగా, ముత్యాలుగా,

కాంతాత్వం, చ, పటీరతాం, చ, బహుధా, యాంతి, ఇతి, చిత్రం, దేవ!=స్త్రీలుగా, చందనంగా, రకరకాలుగా ఔతాయి అనేది వింత స్వామీ!

చెట్లమీద ఉండే పూవులు తమ జాతినిబట్టి కాలక్రమేణ పిందెలుగా ఐ పండ్లుగా ఔతాయి. ఇది వింత కాదు. కాని,అవే పూలు,నీ పూజలో వాడితే, ఏనుగులు, గుర్రాలు,మణులు,ముత్యాలు, స్త్రీలు,చందనం, ఇలా రకరకాలుగా

మారుతాయి.ఇది వింత! నిన్ను పూజిస్తే,అన్ని సిద్ధిస్తాయని భావం.

88 సద్భక్త్యా సుమమేక మేవ పదయో రాధాయ తే, తావతా
పుణ్యేనా ప్యపునర్భవో భవతి చే త్త్వత్ప్రీతిపాత్రం జనో,
నిష్ఠావా న్తవ సోపచారమహితం కృత్వా త్రికాలార్చనం,
త్వత్సామ్యం వ్రజతీతి తత్కిమపివా చిత్రం న సర్వేశ్వర !

మ. ఒకపుష్పంబు భవత్పదద్వయముపై నొప్పంగ సద్భక్తిరం-
జకుఁడై పెట్టిన పుణ్యమూర్తికిఁ బునర్జన్మంబు లేదన్నఁ బా-
యక కాలత్రితయోపచారముల నిన్నర్చించుచున్ బెద్ద నై-
ష్ఠికుఁడై యుండెడువాఁడు నీవగుట దాఁ జిత్రంబె సర్వేశ్వరా! 88

సత్-భక్త్యా, ఏకం, సుమం, ఏవ, తే, పదయోః, రాధాయ = నిజమైన భక్తితో, ఒక్క పూవును నీ పాదాలమీద ఉంచి పూజించి,
తావతా, పుణ్యేన,అపి = ఆ మాత్రపు పుణ్యానికే,
త్వత్-ప్రీతి-పాత్రం, జనః, అ-పునర్భవః, భవతి, చేత్ = నీ ప్రీతికి పాత్రమై, జనుడు ఇక జన్మ లేని వాడౌతూ ఉంటే,
నిష్ఠావాన్, తవ, స-ఉపచార-మహితం- త్రి-కాల-అర్చనం, కృత్వా = నిష్ఠతో, నీకు అన్ని ఉపచారాలతో సహా గొప్పగా మూడు కాలాలలోను పూజ చేసి,
త్వత్-సామ్యం, వ్రజతి, ఇతి,తత్,కిమపి,వా,చిత్రం, న = నీతో సామ్యం పొందుతాడంటే అది ఏమాత్రం వింత కాదు.

89 ఆనందే చ, సుఖే చ, కష్టసమయే ప్రాప్తే, మహైశ్వర్యకృత్-
కార్యాలోచనసంభృతే మనసి, మిత్రామిత్రయోగే స్థితే,

రోగాపాయవిషాదసంభవమహాగ్లానౌ సుకార్యేషు చ,
త్వం ధ్యానే మమ గోచరో భవ మనోనేత్రస్య సర్వేశ్వర !

శా. ఆనందంబును బొందినప్పుడును నత్యాశ్చర్యకార్యార్థభా-
వానీకంబులు దోఁచునప్పుడును రోగాపాయదుఃఖాతుర-
గ్లానిం బొంది చరించునప్పుడును సత్కార్యంబున న్నీవు నా
ధ్యానంబం దుదయింపుమయ్య దివిజేంద్రస్తుత్య సర్వేశ్వరా! 89

ఆనందే, చ, సుఖే, చ = ఆనందంలోను, సుఖంలోను,
కష్ట-సమయే- ప్రాప్తే = కష్టకాలం వచ్చినప్పుడు,
మనసి, మహత్-ఆశ్చర్య-కృత్-కార్య-ఆలోచన-సంభృతే = మనసు, ఎంతో అచ్చెరువు గలిగించే పనుల చింతనలతో నిండి ఉన్నప్పుడు,
మిత్ర-అమిత్ర-యోగే, స్థితే = మిత్రులతోను , శత్రువులతోను, కలవటం తారసించినప్పుడు,
రోగ-అపాయ-విషాద-సంభవ-మహా-గ్లానౌ = రోగాయాల, అపాయాల, దుఃఖాలవలన కలిగిన బాధలోను,
సు-కార్యేషు, చ = మంచి పనులలోను కూడా,
త్వం, మమ, ధ్యానే, మనస్-నేత్రస్య, గోచరః, భవ = నీవు నాకు ధ్యానంలో మనోనేత్రానికి కనబడు.
సర్వావస్థలలోను సర్వ సమయాలలోను, నీవు నా ధ్యానంలో మనస్సుకు గోచరిస్తూ ఉండు.

90 పాండిత్యం విపులే పురాణనిచయే వేదేషు శాస్త్రేషు వా,
జ్ఞానధ్యానసమాధిషు స్వమతితో విద్వాన్ వ్రజత్వేవ వా,
ప్రాప్తుం నిష్ఫల మేవ తచ్చ సకలం త్వద్భక్తివిద్యాం తు, తాం
సాక్షాత్త్వద్దయయా వినా కథమివ ప్రాప్నోతి సర్వేశ్వర!

శా. నానాశాస్త్రసముచ్చయాగమపురాణప్రౌఢులై తత్త్వవి-
జ్ఞానధ్యానసమాధివిద్య లతివిస్పష్టంబుగా నేర్చి రే
దానీ నేర్పులనెల్ల నొప్పదు భవత్సద్భక్తివిద్యాసమా-
ధానప్రస్ఫుటశక్తి నీ కరుణచేతం గాని సర్వేశ్వరా! 90

విపులే, పురాణ-నిచయే, పాండిత్యం = అన్ని పురాణాలలో పాండిత్యాన్ని,
వేదేషు, శాస్త్రేషు, వా, పాండిత్యం = వేదాలలోనో శాస్త్రాలలోనో అపాండిత్యాన్ని,
జ్ఞాన-ధ్యాన-సమాధిషు,పాండిత్యం= ధ్యానంలోనో సమాధిలోనో పాండిత్యాన్ని,
స్వ-మతితః, విద్వాన్, వ్రజతు, ఏవ, వా = తన సొంత తెలివితో విద్వాంసుడు సాధించవచ్చు గాక,
త్వత్-భక్తి-విద్యాం, ప్రాప్తుం, తు, తత్, సకలం, చ, నిష్ఫలం, ఏవ = నీ భక్తి అనే విద్యను పొందటానికి మాత్రం, అదంతా నిష్ఫలమే.
సాక్షాత్, త్వత్-దయయా, వినా, తాం, కథమివ, ప్రాప్నోతి ? = స్వయంగా నీ దయ లేకుండా దానిని ఎట్లా అందుకోంటాడు?
ఎ విద్వాంసుడైనా. విద్యలలో దేనిలోనైనా పాండిత్యాన్ని తన సొంత తెలివితో సాధించుకోవచ్చేమో కాని, ఎవడికి కూడ, నీ భక్తి అనేది మాత్రం, నీ దయ లేకుండ పట్టు బడదు.

తెలుగు మూలము :: యథావాక్కుల అన్నమయ్య-13 వ శతాబ్ది.

91 చిత్తం మాద్యదిదం సదా వివశవ ద్దుష్టేంద్రియవ్యాపృతౌ,
భ్రామ్యత్యేవ, కదాపి నైతి భజనం త్వత్పాదకంజాతయోః,
స్థానే యుజ్యత ఏవ తత్ఖలు, మలే పూయే సదా మక్షికా
భ్రామ్యత్యేవహి, రోచతే మృగమద స్తస్యా న, సర్వేశ్వర !

మ. ప్రకటింపంగ మదీయచిత్త మది దాఁ బంచేంద్రియోద్వృత్తమై
ప్రకటప్రాప్తిని సోలుఁగాని మఱి నీ పాదాబ్జసంసేవనం-
బొకవేళ భజియింప నొల్లదు నిజం బూహింప నెట్లన్న యీఁ-
గకు దుర్గంధము గాక సహ్యమగునే కస్తూరి సర్వేశ్వరా! 91

ఇదం, చిత్తం, వివశవత్, సదా = ఈ మనసు, పట్టు దప్పినట్లు, ఎప్పుడూ
దుష్ట-ఇంద్రియ-వ్యాపృతౌ, మాద్యత్, భ్రామ్యతి, ఏవ = పాడు ఇంద్రియాల
పనులలో చొక్కుతూ తిరుగుతూనే ఉంటుంది.

త్వత్-పాద-కంజాతయోః , భజనం, కదాపి, న, ఏతి = నీ పాదపద్మాల యొక్క
సేవను ఎప్పుడూ చెందనే చెందదు.

తత్, స్థానే, యుజ్యతే, ఏవ, ఖలు =అది అంతే. సరిగానే ఉంది లే!

మక్షికా, సదా , మలే, పూయే, భ్రామ్యతి, ఏవ, హి = ఈగ ఎప్పుడు మురికిలో
చీములో తిరుగుతూనె ఉంతుంది గదా!

తస్యాః, మృగమదః, న రోచతే = దానికి కస్తూరి నచ్చదు.

ఈ మనస్సు అనేది ఎప్పుడు చూచినా ఇంద్రియాలకు లోగి వశంలో లేకుండ,
అవి చేసే పనులలోనే మునిగి తిరుగుతూ ఉంటుంది కాని, నీ పాదసేవను
తలచనే తలచదు. ఔను, అది అంతే కదా! మురికిలో తిరిగే ఈగకు కస్తూరి

ఎట్ల నచ్చుతుంది మరి?

92 కిం నింద్యా మలినాంగతా , యది మనోమార్గః సదా త్వత్పద-
ధ్యానైకోజ్జ్వలరత్నదీపసుగమో లోకస్య చేద్వర్తతే,
కిం మాన్యా బహుభూషణోజ్జ్వలతనుభ్రాజిష్ణుతా, మానసం
పాపం మోహవశాత్కృతం కిము తయా ముచ్యేత, సర్వేశ్వర !
(పీడితే చిత్తే మోహవశే ఉ_తిదుష్కృతితమోభారేణ సర్వేశ్వర ! )

మ. మలినాంగుం డగుటేమి కష్టము మనోమార్గంబు నీ భక్తిని-
ర్మలసౌభాగ్యనిధానదీపశిఖయై రంజిల్లదే భూషణో-
జ్జ్వలదేహుం డగుటేమి తేజము మనోవ్యావృత్తి దుర్మోహసం-
చలదుష్కర్మతమంబు వీడఁ బడునే చర్చింప సర్వేశ్వరా! 92
( ... తమంబు పీడఁ బడగాఁ జర్చింప...' )

లోకస్య = మనిషికి ,
మనస్-మార్గః,సదా = మనస్సు అనే దారి, ఎల్లప్పుడు,
త్వత్-పద-ధ్యాన-ఏక-ఉజ్జ్వల-రత్నదీప-సుగమః, యది వర్తతే,చేత్=కేవలం
నీ పాదాల ధ్యానం అనే ఉజ్జ్వలమైన రత్నదీపంవలన సుగమమై ఉంటే గనుక,
( దీపాలు ఉన్న దారిలో నడవటం సులువు.)
మలిన-అంగతా, నింద్యా కిం? = మురికి మేనితో ఉండటం ఏమైన నింద్యమా?
బహు-భూషణ-ఉజ్జ్వల-తను-భ్రాజిష్ణుతా, మాన్యా, కిం? = పెక్కు నగలతో
మెరిసే మేనితో వెలగటం ఏమైన పూజ్యమైనదా?
తయా,మోహవశాత్, కృతం, మానసం, పాపం,ముచ్యేత, కిము= ఆ వెలగటం

వలన, మోహంకొద్ది చేసిన మానసమైన పాపం వదలబడుతుందా ఏమి?
(మోహవశే(సతి), చిత్తే (సతి), అతి-దుష్కృతి-తమస్-భారేణ, పీడితే (సతి) = మోహానికి లొంగిన మనసు,పాపాలు,అజ్ఞానము అనే భారంతో కుంగి ఉండగా) మనస్సు నీ ధ్యానంతో నిర్మలమై ఉన్నప్పుడు శరీరం మలినమై ఉంటే ఏమి తక్కువ? ఒళ్ళంతా నగలతో తళతళలాడటం ఎమైనా గొప్పా? ఆ మెరుపులతో, మనసు చేసిన పాపాలు పోతాయా? మేని మెరుగుల కన్న మనసు మేలిమి ముఖ్యమని భావం.

93 యోగధ్యానపరిశ్రమా ద్భవతు మ చ్చిత్తం స్థిరం వా, న వా,
స్వచ్ఛందం యది ముచ్యతే తు, వివశం న ధ్యాయతి త్వత్కథాం,
ఏవంవర్తి మన శ్చలం, బహువిధై ర్యత్నై ర్వినా కేవలం
సంకల్పేన కథం వినీతవ దిదం వర్తేత, సర్వేశ్వర !

మ. ఇల నా చిత్తము యోగసాధనలయం దీదాడఁగాఁ గొంతని-
శ్చలతం జేరఁగవచ్చు లేక తన వాంఛావృత్తిఁ బోనిచ్చినం
బలుపై నీ దెసఁ జేర దట్టి దకటా భావించినం గాక కే-
వలసంబోధననేల నిల్చు ఋజువై వర్తిల్లి, సర్వేశ్వరా! 93

యోగ-ధ్యాన-పరిశ్రమాత్ = యోగాన్ని ధ్యానాన్ని అభ్యసించటంవలన, మత్-చిత్తం, స్థిరం,భవతు,వా,నవా= నా మనసు స్థిరపడుతుందో పడదో కాని, యది, స్వచ్ఛందం, ముచ్యతే, తు, వివశం, త్వత్-కథాం, న, ధ్యాయతి = ఒక వేళ దాని ఇచ్చ చొప్పున వదలితే మాత్రం, మీ మాటమే తలవదు.
ఏవంవర్తి, చలం, మనః, ఇదం = ఇలా నడచే చంచలమైన ఈ మనసు,

బహు-విధైః, యత్నైః , ర్వినా = రకరకాల ప్రయత్నాలు లేకుండ,

కేవలం, సంకల్పేన, వినీతవత్, కథం,వర్తేత = ఊరక అనుకొన్నంత మాత్రాన,

అణగినట్లు ఎలా ఉంటుంది?

మనస్సు చంచలం. ఎంతో ప్రయత్నం చేస్తే తప్ప అది మనం అనుకొన్నంతనే అణగి మణగి ఉండదు. యోగమో ధ్యానమో అభ్యసిస్తే దానికి కొంత కుదురు వస్తుందో రాదో కాని, దాని దారిన దానిని విడిస్తే మాత్రం, ఇక అది నీ మాటనే మరచిపోతుంది. కాబట్టి మనసును వశంలో పెట్టుకొనజూడాలని భావం.

94 శుష్కే వారి జలాశయే, తలగతో జంబాలలగ్నో ఝషో
నిశ్చేష్టో నివసన్, చిరేణ జలదే వృష్టే యథా తుష్యతి,
క్లిష్టః సంసృతివర్తనేన చ జన స్త్వామేవ చిత్తే సదా
ధ్యాయన్ నిర్వృతిమేతి తే కరుణయా కాలేన సర్వేశ్వర !

మ. ఉదకం బింకిన లావు దూలి,వడిఁ(మై యు)దా నుష్ణింపఁగా రొంపిలోఁ
గదలం జాలని మీను, వాన గురియం గ్రమ్మెక్కి పెన్నీటిలోఁ
బొదలం గన్న విధంబునన్ భవముతోఁ బొర్లాడు(బోరాడు)మర్త్యుండు దా
హృదయాబ్జంబున నిన్నుఁ గొల్వఁగనునే యింపొంద సర్వేశ్వరా! 94

జలాశయే, వారి , శుష్కే = చెరువులో నీరు ఎందిపోగా,

తల-గతః, జంబాల-లగ్నః, ఝషః, నిశ్చేష్టః, నివసన్= అడుగు బట్టి, బురదలో కూరుకొన్న మీను, కదలజాలనట్లు ఉండి,

చిరేణ,జలదే,వృష్టే,తుష్యతి,యథా=ఎప్పటికో వాన కురియగా సంతసించినట్లు,

సంసృతి-వర్తనేన,క్లిష్టః, జనః,చ, చిత్తే, సదా, త్వాం,ఏవ, ధ్యాయన్ = సంసారపు

పోకడతో కష్టపడ్డ మనిషి కూడ, మనసులో ఎప్పుడూ నిన్నే తలచుకొంటూ, కాలేన, తే, కరుణయా, నిర్వృతిం, ఏతి = సమయం వచ్చినప్పుడు నీ దయతో ఆనందాన్ని పొందుతాడు.

నీరు ఎండిన చెరువులో చేపలు, అడుగున బురదలో కూరుకొని, ఎంత కాలానికో వాన పడగా సంతసించినట్లు, సంసారపు పాట్లతో స్రుక్కిన మనిషి కూడ, మనసులో నీ ధ్యానాన్ని మాత్రం వదలక ఉంటే, ఏ నాటికైన నీ దయతో ఆనందాన్ని అందుకొంటాడు.

95∗ పూజాయాం ప్రథమం తవాస్తి కుసుమం సత్యం, ద్వితీయం దయా,
శ్రద్ధాసక్తివిశిష్టనిశ్చలమనోనిష్ఠా తృతీయం సుమం,
ఏవం భక్తిపథో, న తుష్యసి కృతై రేభిర్వినా పూజనైః,
కిం పుష్పై స్తరుజై, ర్యథార్థకుసుమం చిత్తం హి సర్వేశ్వర !

మ. భవదీయార్చన సేయుచోఁ బ్రథమపుష్పంబెన్న సత్యంబు రెం-
డవ పుష్పంబు దయాగుణం,బతివిశిష్టం బేకనిష్ఠాసమో-
త్సవసంపత్తి తృతీయ పుష్పమది భాస్వద్భక్తిసంయుక్తియో-
గవిధానం, బవిలేని పూజలు మహిం(దిం) గైకోవు సర్వేశ్వరా! 95

తవ, పూజాయాం ప్రథమం, కుసుమం, సత్యం, అస్తి = మీ పూజలో మొదటి పూవు సత్యం.

ద్వితీయం, దయా = రెండవది దయ.

శ్రద్ధా-ఆసక్తి-విశిష్ట-నిశ్చల-మనస్-నిష్ఠా, తృతీయం, సుమం = శ్రద్ధ, ఆసక్తితో కూడిన నిశ్చలమైన మనోనిష్ఠ , మూడవ పూవు.

భక్తి-పథః, ఏవం = భక్తిమార్గం ఇలా ఉంటుంది.

ఏభిః ,వినా, కృతైః, పూజనైః, న తుష్యసి = ఇవి లేకుండ చేసిన పూజలతో నీవు సంతసపడవు.

తరుజైః, పుష్పైః , కిం? యథార్థ-కుసుమం, చిత్తం, హి = చెట్లకు పుట్టిన పూలతో ఏమి పని? నిక్కమైన పూవు, మనసు గదా!

నీ పూజలో కావలసిన మొదటి పూవు సత్యం, రెండవది దయ,మూడవది మనసు నిలుకడ. భక్తిమార్గం ఇదే. ఇవి లేని పూజలు నీకు నచ్చవు. పూజకు ముఖ్యమైన పూవు మనసుగాని, చెట్లకు పూచే పూవులు కాదు.

96* చాపో మేరుగిరిః, శరో మధుహరో, యంతా విధిః, స్యందనో
భూమి, శ్చక్రయుగం దినేశశశినా, వశ్వా శ్చ వేదా స్తవ,
దగ్ధుం త్రీణి పురాణి; కింను తవ తత్కార్యం తు తావన్మహత్?
కార్యే ఽల్పే మహతీవ భూరి యతనం లీలైవ సర్వేశ్వర !

మ. అమరేంద్రాద్రి శరాసనంబు హరి దివ్యాస్త్రంబు భూమండలం-
బమరంగా రథ మర్కచంద్రులు తదీయాంగంబులై యొప్పఁ జి-
త్రము నీకుం బురలక్ష్య మేయునెడ నుద్యద్భాతి నత్యల్పకా-
ర్యములందైనను దా మహాఘనము నీ యత్నంబు సర్వేశ్వరా! 96

త్రీణి, పురాణి, దగ్ధుం, తవ = మూడు పురాలను కాల్చటానికి, నీకు,

చాపః,మేరు-గిరిః, శరః,మధుహరః= విల్లు-మేరుపర్వతము. బాణము-విష్ణువు.

యంతా, విధిః, స్యందనః, భూమి, చక్ర-యుగం, దినేశ-శశినౌ = సారథి-బ్రహ్మ. రథము-భూమి. చక్రాలు-సూర్యచంద్రులు.

**తెలుగు మూలము :: యథావాక్కుల అన్నమయ్య-13 వ శతాబ్ది.**

అశ్వాః, చ, వేదాః = గుర్రాలు-వేదాలు.

తత్, కార్యం, తు, తవ, తావత్, మహత్, కిం ను ? = ఆ పనిమాత్రం నీకు అంత పెద్దదా ఏమిటి?

అల్పే, కార్యే, మహతి, ఇవ, భూరి, యతనం, లీలా, ఏవ = చిన్న పని విషయంలో కూడ, పెద్ద పని విషయములో లాగ, పెద్ద ప్రయత్నము చేయటం,నీ లీలయే.

భూమి రథమా! సూర్యచంద్రులు చక్రాలా! బ్రహ్మ సారథియా! వేదాలు గుర్రాలా! మేరువు విల్లా! విష్ణువు బాణమా! ఒక మూడు పురాలను కాల్చాలంటే నీకు అంత పెద్ద సన్నాహం కావలసి వచ్చిందా? నిజంగా ఆ పని నీకు ఆ పాటి పెద్దదా? ఒక చిన్న పనికి సైతం, ఏదో పెద్ద పనికి చేసినట్లు, అంత పెద్ద అమరింపులు చేసుకోవటం, నీ లీల కాక ఇంకేమిటి?

97 ఇంద్రస్య త్రిజగత్పతే శ్చ, జగతాం కర్తుశ్చ ధాతుః పదే,
శశ్వద్విశ్వజగన్నివాసిజనతాసేవ్యస్య విష్ణో రపి,
త్వద్భక్తిప్రభవప్రవృద్ధిలవసంమేయే, ఽథ , జానాతి కో
మానం తస్య పదస్య భక్తిభరసంప్రాప్యస్య సర్వేశ్వర!

మ. దివిజేంద్రత్వముఁ బద్మజత్వము జగత్సేవ్యస్థిరానర్ఘకో-
త్సవరూపంబగు కేశవత్వమును నీ సద్భక్తి సంవృద్ధిలో
లవమాత్రస్థితు లన్న, భక్తిజనితోల్లాసావనోద్యత్సుఖో-
ద్భవసౌభాగ్యము మాన మెవ్వరికిఁ జెప్ప న్వచ్చు సర్వేశ్వరా! 97

త్రి-జగత్-పతేః, ఇంద్రస్య, పదే ( ఇది సతి సప్తమి) = మూడు లోకాలకు ఏలిక

ఐన ఇంద్రుడి స్థానము,

జగతాం,కర్తుః, ధాతుః, పదే( ఇది సతి సప్తమి),చ= లోకాలను సృష్టించే బ్రహ్మ స్థానము,

శశ్వత్-విశ్వ-జగత్-నివాసి-జనతా-సేవ్యస్య విష్ణో, పదే(ఇది సతి సప్తమి),అపి= ఎప్పుడూ అన్ని లోకాలలో ఉండే వాళ్ళు సేవించే విష్ణువుయొక్క స్థానం,

ఇక్కడ చూడదగ్గది ఏమంటే, కవి వీరశైవుడైనా విష్ణుద్వేషం చూపలేదు.

త్వత్-భక్తి-ప్రభవ-ప్రవృద్ధి-లవ-సంమేయే( ఇది సతి సప్తమి)= మీ భక్తివలన వచ్చే వృద్ధిలో లేశమాత్రమై ఉండగా,

అథ, భక్తి-భర-సంప్రాప్యస్య ,తస్య,పదస్య, మానం, కః జానాతి?= ఇక, అతిశయమైన భక్తివలన వచ్చే ఆ స్థానంయొక్క కొలత ఎవడికి తెలుసు?

ఇంద్రపదం గాని, బ్రహ్మపదం గాని, విష్ణుపదం గాని, ఇవన్ని నీ భక్తి ఇచ్చే వృద్ధిలో లవాంశాలే అంటే, ఇక పూర్ణభక్తివలన అందుకొనే స్థానం ఇంతటిది అని ఎవడైనా చెప్పగలడా?

98 భక్తి ర్న త్వయి జాయతే మమ సుఖం, జాతాపి నో వర్ధతే
వృద్ధా కించిది వాచిరాత్తులు తతః సంపూర్ణశో భ్రశ్యతి
శక్తో నాచరణే ఒపి తత్ప్రతివిధే, ర్జానామి హేతుం స్ఫుటం,
మూఢో ఒహం చపలో జడో బకజపీ చాస్మీతి సర్వేశ్వర !

మ. పరమార్థంబుగ నా మనంబున భవద్భక్తిప్రభావంబు వి-
స్తరమై పుట్టదు పుట్టినం బ్రబల దంతం గొంత వర్ధిల్లనే
విరసంబై యటమీఁదఁ జిక్కువడుఁ దా వేవేగ నెట్లన్న, న-

స్థిరుఁడం గాన జడుండఁ గాన బకవేషిం గాన సర్వేశ్వరా! 98

మమ, త్వయి, భక్తిః, సుఖం, న, జాయతే = మాకు, నీ పట్ల భక్తి, అంత సులువుగా కలగదు.

జాతా, అపి, నో, వర్ధతే = కలిగినా, పెరగదు.

కించిత్,ఇవ, వృద్ధ్వా, తతః, అచిరాత్, సంపూర్ణశః, భ్రశ్యతి, ఖలు = కొంచెం పెరిగినట్లు పెరిగి, అంతలోనే వెంటనే పూర్తిగా భ్రష్టమై పోతుంది.

తత్-ప్రతివిధేః, ఆచరణే, శక్తః,న,అపి= దానికి(చెప్పబోయే కారణానికి) విరుగుడు చేయటం చేతగాని వాడనైనా గాని,

హేతుం, స్ఫుటం, జానామి= కారణాన్ని మాత్రం బాగా ఎరుగుదును.

అహం, మూఢః, చపలః, జడః, బకజపీ, చ, అస్మి, ఇతి = నేను మూఢుడను, చపలుడను, జడుడను, కొంగజపం గాడను, అని ( కారణం తెలుసు.).

నాకు భక్తి అనేదే సులువుగా కలగదు. కలిగెనా, పెరగదు. పెరిగినట్లే పెరిగి, అతలో అంతరిస్తుంది. నేను చపలుడను, మూఢుడను, చంచలుడను కావటము, నాది కొంగ జపం కావటము, దానికి కారణం అని నాకు బాగా తెలుసు. కాని, దానికి విరుగుడుగా ఏమి చేయాలో మాత్రం నాకు చేతకాదు.

99 'శ్రీకంఠాయ నమః, పదానతసురజ్యేష్ఠాయ రుద్రాయ తే,
లింగాకారభృతే నమో హర నమః సంసారదూరాయ తే
ధ్వస్తాఘాయ నమో నమో ఽర్కశశితారాళీవిభూషాయ తే'
త్వామిత్థం హృది య స్తవీతి భవతి త్వద్వత్స సర్వేశ్వర !

శా. శ్రీకంఠాయ నమో నమో నతసురజ్యేష్ఠాయ రుద్రాయ లిం-
గాకారాయ నమో నమో విగతసంసారాయ శాంతాయ చం-
ద్రాకల్పాయ నమోనమో దురితసంహారాయ తే యంచు ని-
న్నాకాంక్షం బ్రణుతించు మానవుఁడు నీపై యుండు సర్వేశ్వరా! 99

హర ! = శివా!

శ్రీకంఠాయ,తే, నమః = " శ్రీకంఠునికి నీకు నమస్కారము. ...."

పద-ఆనత-సురజ్యేష్ఠాయ, రుద్రాయ, తే,నమః = " పాదాల చెంత చేరి బ్రహ్మ నమస్కరించే నీకు నమస్కారము. ...."

లింగాకారభృతే,తే, నమః = " లింగరూపునికి నీకు నమస్కారము. ..."

సంసారదూరాయ, తే,నమః = " సంసారదూరునికి నీకు నమస్కారము...."

ధ్వస్త-అఘాయ,తే,నమః="పాపాలను ధ్వంసం చేసిన నీకు నమస్కారము...."

అర్క-శశి-తారా-ఆళీ-విభూషాయ, తే, నమః = " సూర్యుడు చంద్రుడు నక్షత్రాలు అలంకారాలైన నీకు నమస్కారము."

ఇత్థం, త్వాం, హృది, యః, స్తవీతి, సః, త్వద్వత్, భవతి = ఇలా నిన్ను మనసులో ఎవడైతే స్తుతిస్తాడో, వాడు, నీవే అన్నట్లు ఔతాడు.

నీ తత్వాన్ని వెల్లడి చేసే రకరకాల పేర్లతో ఎప్పుడూ నిన్నే స్మరిస్తూ ఉండే వాడు, సాక్షాత్తూ నీవే అన్నట్లు ఔతాడు.

100 ఉత్పత్తౌ జగతాం భవో ఽసి, భరణే తేషాం మృడో వర్తసే,
సంహారే జగతాం హరో ఽసి చ, రజః, సత్త్వం, తమో ఽపి వ్రజన్,
అంతే త్వం త్రిగుణానుషంగపరమం ధత్సే శివేత్యాహ్వయం,

భిన్నోపాధితయా త్వదీయమహిమా చిత్రో హి సర్వేశ్వర !

మ. భువనోత్పత్తి విధించుచో భవుఁడవై పొల్పొందఁగా దాని ను-
త్సవలీలం బ్రభవించుచో మృడుఁడవై సర్వంబుఁ గల్పాంతభై-
రవసంక్షోభ నటించుచో హరుఁడవై త్రైగుణ్యశక్తిం దుదిన్
శివనామాంకముఁ దాల్చు నీ మహిమ దాఁ జిత్రంబు సర్వేశ్వరా! 100

(ఈ పద్యంవంటిదే, నారాయణశతకంలోని ' భూతవ్రాతమును ... అనే పద్యం కూడ.).

రజః, సత్త్వం, తమః,అపి, వ్రజన్,త్వం = రజోగుణాన్ని, సత్త్వగుణాన్ని తమోగుణాన్ని కూడ పొందుతూ ఉండే, నీవు,

జగతాం, ఉత్పత్తౌ, భవః, అసి = లోకాల ఉత్పత్తి విషయంలో భవుడవు.

తేషాం, భరణే, మృడః, వర్తసే =ఆ లోకాలను భరించే విషయంలో మృడుడవు.

జగతాం, సంహారే, హరః, అసి, చ = లోకాల సంహారం విషయంలో, హరుడవు.

అంతే, త్రి-గుణ-అనుషంగ-పరమం, శివ-ఇతి-ఆహ్వాయం, ధత్సే =తుదకు, మూడు గుణాలతోను కలిసిన పరమమైన శివ అనే పేరును తాల్చుతావు.

భిన్న-ఉపాధితయా, త్వదీయ-మహిమా, చిత్రః,హి= వేరు వేరు ఉపాధులతో, నీ మహిమ చిత్రమైనది సుమా!

సృష్టిసమయంలో రజోగుణం గల భవుడవు నీవే. లోకాల ఉనికిని కాచే సమయంలో సత్త్వగుణంతో ఉండే మృడుడవు నీవే. సంహారసమయంలో తమోగుణంతో ఉండే హరుడవు నీవే. ఇలా రకరకాల ఉపాధులతో నీ మహిమ విచిత్రమై ఉంటుంది.

101 ఉన్మూలా నిపతంతు వా కులధరాః సర్వాసు దిక్షు చ్యుతాః,
ఉద్వేలా జలరాశయో ధరణి మాక్రామంతు వా ప్రోద్ధతాః
వ్యత్యస్తా గతి రస్తు వా ఽర్కశశినో-; ర్భక్తస్తు తే
నోద్వేగం న సముద్ధతిం న కుగతిం ప్రాప్నోతి సర్వేశ్వర!

మ. కులశైలంబులు పాదు పెల్లగిలి దిక్కూలంబునం గూలినన్,
జలజాతప్రియశీతభానులు యథాసంచారము ల్దప్పినన్,
జలధు ల్మేరల నాక్రమించి సముదంచద్భంగి నుప్పొంగినన్,
దలఁకం డుబ్బఁడు చొప్పుఁ దప్పఁడు భవద్భక్తుండు సర్వేశ్వరా! 101

కులధరాః, ఉన్మూలాః, చ్యుతాః, సర్వాసు, దిక్షు, నిపతంతు,వా= కులగిరులు మూలాలు తప్పి జారి అన్ని దిక్కులకు పడిపోనీ కాక.

జలరాశయః, ప్రోద్ధతాః, ఉద్వేలాః, ధరణిం, ఆక్రామంతు, వా = సముద్రాలు ఎగసి, తీరాలను మీరి, భూమిని ఆక్రమించనీ కాక.

అర్క-శశినోః, గతిః, వ్యత్యస్తా, అస్తు, వా = సూర్యచంద్రుల నడక తారుమారు కానీ కాక.

తే, భక్తః, తు = నీ భక్తుడు మాత్రము,

ఉద్వేగం, న,ప్రాప్నోతి = కలత పొందదు.

సముద్ధతిం, న,ప్రాప్నోతి = మిడిసి పాటును పొందడు.

కుగతిం,న, ప్రాప్నోతి = తప్పు దారిని పొందడు.

కులపర్వతాలు పెళ్ళగిలితే పెళ్ళగిల్లుతయేమో కాని, నీ భక్తుడు మాత్రం కలతకు తావు ఈయడు. కడళ్లు పొంగి చెలియలి కట్టలను దాటి నేలను

**తెలుగు మూలము :: యథావాక్కుల అన్నమయ్య-13 వ శతాబ్ది.**

ముంచితే ముంచవచ్చునేమో కాని, నీ భక్తుడు మిడిసి పడడు. సూర్యుడు చంద్రుడు, తమ నడకలను తప్పితే తప్పవచ్చేమో కాని, నీ భక్తుడు మాత్రం పెడదారి బట్టడు.

102 శూలప్రోతనరో ఽపి వాతచలనాభావా న్నచే త్కంపతే
శూలం, తన్మనుతే యథైవ సుఖవత్, దుఃఖం గత స్తాదృశం ;
లోకాః సంసృతిఘోరపావకశిఖాతంతప్యమానా స్తథా
స్త్రీసంపత్పటభూషణాని సుఖవత్ పశ్యంతి సర్వేశ్వర !

శా. శూలస్థాపితుఁడైన మానవునకున్ శూలంబు దుర్వారవా-
త్యాలిం గంపము నొందకుండుట సుఖంబై తోఁచు మాడ్కిన్ భవా-
భీలజ్వాలలఁ గ్రాఁగు మానవునకున్ బింబాధరల్ హారవ-
స్త్రాలంకారము లించుకించుక సుఖంబై తోఁచు సర్వేశ్వరా! 102

శూల-ప్రోత-నరః , తాదృశం, దుఃఖం, గతః, అపి = శూలానికి గుచ్చి ఉన్న మనిషి, అంతటి బాధలో ఉన్నప్పటికి,

వాత-చలన-అభావాత్, శూలం, న, కంపతే చేత్=గాలి కదలిక లేని కారణంగా శూలం గనుక ఊగకుండ ఉంటే,

తత్, సుఖవత్, యథా, ఏవ, మనుతే = దానినే సుఖంలాగా ఎలా ఐతే అనుకొంటాడో,

సంసృతి-ఘోర-పావక-శిఖా-తంతప్యమానాః, లోకాః, తథా =సంసారం అనే భయంకరమైన అగ్నికీలలలో మాడిపోతూ ఉన్న మనుషులు కూడ అలాగే,

స్త్రీ-సంపత్-పట-భూషణాని, సుఖవత్, పశ్యంతి = స్త్రీలు, సంపదలు, వస్త్రాలు,

అలంకారాలు , అనే వాటిని సుఖాలు అనే చూస్తారు.

103 ఆకాశానిలపావకాంబుధరణీసూర్యేందు యజ్వాత్మకం,
నానాజాండకటాహసర్వవిధజీవానీకసృష్టిక్షమం,
అత్యాశ్చర్యకరం సమస్తజగదాధారక్రియాకర్మఠం,
స్థూలం రూప మిదం తవ ప్రకటితం బాభాతి సర్వేశ్వర !

శా. ఆకాశానలచంద్రసూర్యపవమానాత్మాంబువిశ్వంభరా-
ప్రాకామ్యాంచితమూర్తి భేదముల నీ బ్రహ్మాండనానాఘటా-
నీకప్రాకట జీవభావవిలసన్నిర్మాణకర్మాద్భుతా-
స్తోకశ్రీకరమూర్తియై నెగడు నీ స్థూలంబు సర్వేశ్వరా! 103

( 9 వ పద్యంలో లాగనే ఇక్కడ కూడ. అష్టమూర్తులలో ఎనిమిదవది యజమానుడు అని సంప్రదాయం. అందుకే ను 'యాజీ' అన్నాను. కాని నిమిదవదిగా జీవాత్మను చెప్పాడు. అలానే కావాలనుకొంటే, పైన, యాజీ అన్నదానికి మారుగా జీవీ అని చేర్చి, 'సూర్యేందు జీవ్యాత్మకం' అని మార్చుకోవచ్చు.)

ఆకాశ-అనిల-పావక-అంబు-ధరణీ-సూర్య-ఇందు-యజ్వా-ఆత్మకం=ఆకాశం, వాయువు, అగ్ని,జలం, భూమి,సూర్యుడు,చంద్రుడు, యజమానుడు - వీటితో కూడినది,

నానా-అజాండ-కటాహ-సర్వ-విధ-జీవ-అనీక-సృష్టి-క్షమం = పెక్కు బ్రహ్మాండాభాండాలలోని అన్ని జీవరాసులను సృష్టింప జాలినది,

సమస్త-జగత్-ఆధార-క్రియా-కర్మఠం = అన్నిలోకాలకు ఆధారమైన పనులను చేసేది,

అతి-ఆశ్చర్య-కరం = మిక్కిలి అచ్చెరువు కొలిపేది ఐన
తవ, ఇదం, స్థూలం, రూపం, ప్రకటితం, బాభాతి = నీ ఈ స్థూలరూపం ప్రకటితమై దేదీప్యమానంగా ఉన్నది.

అష్టమూర్తులతో కనబడేది, సృష్టిస్థితులకు ఆధారమైనది, ఐన నీ స్థూలరూపం స్పష్టంగా వెలిగిపోతూ ఉన్నది.

104* అధ్యాత్మస్థితనిష్కళంక మగుణం భాస్వత్సహస్రప్రభం,
న జ్ఞేయం వచసా ௨పి, నైవ మనసా, ௨ప్యాద్యంతమధ్యైర్వినా,
యోగిధ్యేయ మనేకమంత్రనివహై రోంకారముఖ్యైః స్తుతం,
సూక్ష్మం రూప మిదం తవర్షివినుతం బాభాతి సర్వేశ్వర!

మ. అతివాఙ్మానసమై యజాండనిలయంబై యాదిమధ్యాంతవ-
ర్జితమై నిర్గుణనిష్కలంకపదమై సిద్ధాంత మధ్యాత్మసం-
యుతమై కోటిరవిప్రకాశయుతమై యోంకారమంత్రాదిసం-
స్తుతమై యెంచ నచింత్యమై వెలుఁగు నీ సూక్ష్మంబు సర్వేశ్వరా! 104

అధ్యాత్మ-స్థిత-నిష్కళంకం = అధ్యాత్మంలో ఉన్నది, నిష్కళంకమై ఉన్నది,
అ-గుణం,భాస్వత్-సహస్ర-ప్రభం=నిర్గుణము, వేయి సూర్యుల వెలుగు కలది,
వచసా ௨పి, న జ్ఞేయం మనసా,అపి నైవ జ్ఞేయం= మాటతో గాని, మనసుతో గాని తెలియరానిది,

ఆది-అంత-మధ్యైః,వినా = మొదలు నడిమి తుద అంటూ లేనిది,

యోగి-ధ్యేయం = యోగులు ధ్యానించేది,

ఓంకార-ముఖ్యైః , అనేక-మంత్ర-నివహైః, స్తుతం = ఓంకారం మొదలైన

మంత్రాలచేత స్తుతింప బడ్డది,

ఋషి-వినుతం =ఋషులు పొగడినది, ఐన

తవ,ఇదం, సూక్ష్మం,రూపం, బాభాతి= నీ ఈ సూక్ష్మరూపం వెలిగిపోతూ ఉంది.

105 భూత్వా పద్మభవః కరోతి సకలాం సృష్టేః క్రియాం రాజసీం,
భూత్వా కైటభజిత్ కరోతి సకలాం రక్షాక్రియాం సాత్త్వికీం ,
భూత్వా కాలహరః కరోతి సకలాం ధ్వంసక్రియాం తామసీం,
తుర్యా తత్త్రియుతా విభాతి తవ యా సా ఉ_జ్ఞైవ సర్వేశ్వర

మ. అజుఁడై సృష్టి యొనర్చు రాజసముచే నందంబుగాఁ, దా నధో-
క్షజుఁడై వర్ధిలఁజేయు సాత్త్వికము సంప్రవ్యక్తిగా, గోపతి-
ధ్వజుఁడై సంహృతిసేయుఁ దామసమునం, దత్సర్వముం గూడఁగా
నిజవిస్ఫూర్తి వెలుంగుఁ దుర్యమగుచున్ నీ యాజ్ఞ సర్వేశ్వరా! 105

తవ, ఆజ్ఞా,యా,సా,ఏవ = నీ ఆజ్ఞ అనేదే ,

పద్మభవః, భూత్వా, రాజసీం, సృష్టేః, క్రియాం, సకలాం, కరోతి=బ్రహ్మగా ఐ,

రజోగుణాత్మకమైన స్సృష్టియొక్క చర్యను మొత్తం చేస్తుంది.

కైటభజిత్,భూత్వా, సాత్త్వికీం, రక్షా-క్రియాం, సకలాం, కరోతి= విష్ణువుగా ఐ,

సత్త్వగుణాత్మకమైన రక్షాచర్యను చేస్తుంది.

కాలహరః, భూత్వా, తామసీం, ధ్వంస-క్రియాం, సకలాం, కరోతి= హరుడిగా ఐ,

తామసగుణాత్మకమైన సంహారచార్యను చేస్తుంది.

తత్-త్రి-యుతా, తుర్యా, విభాతి = ఆ ముగ్గురితో కూడి, నాలుగవదిగా ఐ,

వెలుగుతూ ఉంటుంది.

నీ ఆజ్ఞాశక్తియే, మూడు గుణాలతో మూడు ఉపాధులను పొంది, సృష్టి, స్థితి,సంహారం అనే మూడు పనులను చేస్తుంది. చివరకు, ఆ మూడు మూర్తులూ కలిసి, నాలుగవ రూపమై వెలుగుతూ ఉంటుంది.

106 సర్వాధీశ్వరతావిభాసితపదో భిక్షాం చర, స్యుచ్చకై-
ర్యోగీశో ఽంబికయా సహైవ రమసే, రుద్రో ఽపి శాంతో ఽసి చ,
సర్వాన ప్యసమేక్షణో ఽపి సమయా దృష్ట్యా పరం వీక్షసే,
చిత్రం త్వచ్చరితం తు కై రపి జనై ర్జ్ఞేయం న సర్వేశ్వర !

మ. సకలాధీశ్వరపట్టభద్రుఁడవు భిక్షాగామి, వత్యంతశాం-
తకళాత్ముండవు రౌద్రమూర్తి, వతిసౌందర్యాంబికాసంగమా-
ధికలోలుండవు దివ్యయోగివి, మదిం దెల్లంబుగా నెట్టివా-
రికిఁ దా శక్యమె నీ నిజం బరసి చర్చింపంగ సర్వేశ్వరా ! 106

సర్వ-అధీశ్వరతా-విభాసిత-పదః, భిక్షాం, చరసి = అంతటికీ అధిపతి అనే లక్షణంతో వెలిగే స్థానం గలవాడవు, భిక్షాటనం చేస్తావు.

ఉచ్చకైః,యోగి-ఈశః, అంబికయా, సహ, ఏవ, రమసే =గొప్ప యోగీశ్వరుడవు, అంబికతో కలిసి విహరిస్తూ ఉంటావు.

రుద్రః, అపి, శాంతః,అసి, చ = రుద్రుడవైనా శాంతుడవు కూడ.

అ-సమ-ఈక్షణః, అపి, సర్వాన్,అపి, పరం,సమయా,దృష్ట్యా. వీక్షసే = అసమ నేత్రాలుకలవాడవైనా, అందరినీ సమదృష్టితోనే చూస్తావు.

త్వత్-చరితం, తు, చిత్రం. కైః, జనైః, అపి, జ్ఞేయం న = నీ చరిత్రం ఎవరికి కూడ తెలియరానిది.

నీవు, సర్వాధిపతివైనా బిచ్చం ఎత్తుకొంటావు. యోగీశ్వరుడవైనా అంబికతో కలిసి తిరుగుతావు. రుద్రుడనే పేరు ఉన్నా శాంతమూర్తివి. నీ కనులు అసమాలే (బేసి) కాని అందరను (సరి)సమంగానే చూస్తావు, నీ వ్యవహారం ఎవరికీ అంతుపట్టదు.

107* సంసారోగ్రపయోధి నౌః, అఘు(లయ)మహాధ్వాంతార్కబింబోద్గతిః,
యోగిస్వాంతగృహప్రదీపకళికా, శ్రేష్ఠా శివాఖ్యా తవ,
సత్యం, బ్రహ్మ పరం చ, సన్మునిగణస్వాధ్యాయసార శ్చ,సా,
శ్రోత్రానందకరీ చ భక్తజనతాసేవ్యా చ సర్వేశ్వర !

మ. భవదుఃఖార్ణవయానపాత్రము, పరబ్రహ్మంబు, యోగీంద్రహృ-
ద్భవనప్రస్ఫురితప్రదీపము, లయ (అఘు)ధ్వాంతార్కబింబం, బతి-
శ్రవణానందకరంబు, సన్మునిగణస్వాధ్యాయపాఠంబు, మీ
శివనామాంకము, భక్తపుంగవసదాసేవ్యంబు సర్వేశ్వరా! 107

తవ, శ్రేష్ఠా, ఆఖ్యా, శివా = శ్రేష్ఠమైన శివ అనే నీ నామం,

సంసార-ఉగ్ర-పయోధి-నౌః = సంసారము, అనే భీకరసముద్రానికి నౌక.

లయ(అఘు)-మహత్-ధ్వాంత-అర్క-బింబ- ఉద్గతిః = విలయకాలపు (పాపాలు అనే) చీకటికి సూర్యబింబోదయం.

యోగి-స్వాంత-గృహ-ప్రదీప-కళికా=యోగుల మనసులు అనే ఇళ్ళకు దివ్వె.

సా =శివ అనే ఆ పేరు

సత్యం, బ్రహ్మ పరం చ = సత్యమైనదీ, పరబ్రహ్మమును.

సత్-ముని-గణ-స్వాధ్యాయ-సారః, చ = మునుల స్వాధ్యాయానికి సారం .

శ్రోత్ర-ఆనంద-కరీ, చ, భక్త-జనతా-సేవ్యా, చ = చెవులకు ఇంపు పుట్టించేది, భక్తులు సేవించుకొనేది కూడ.

శివ అనే నీ పేరు శ్రేష్ఠం. సంసార సముద్రాన్ని దాటించే నౌక అది.
ప్రళయకాలపు (పాపాలనే) చీకటికి సూర్యోదయం అది. యోగుల మనసులు అనే ఇళ్ళలో వెలిగే దీపం అది. అదే నిత్యమూ సత్యమూ ఐన పరబ్రహ్మ.
మునుల వేదాధ్యాయసారమూ అదే. భక్తులు తమ చెవికి ఇంపుగా సేవించుకొనేదీ దానినే.

108 త్వద్భృత్యాః , అణిమాదిభూతిమహితాః , పూజ్యా జగద్భి స్త్రిభిః,
భాస్వత్కోటిసమప్రభావిలసితాః, దక్షా జగద్రక్షణే,
ఉన్మత్తేంద్రియలోలదైత్యవరవిధ్వంసాఢ్యశౌర్యోన్నతాః
పాత్రాణి ప్రమథా స్తవ త్రిదశసంస్తోత్రస్య సర్వేశ్వర !

మ. అణిమాద్యష్టగుణప్రసిద్ధులు త్రిలోకారాధ్యు లుద్యద్వచో- (న్నభో?)
మణికోటిప్రతిమప్రభాపటలు లున్మాదేంద్రియధ్వాంతభీ-
షణదైత్యేంద్రవినాశకారణమహాశౌర్యోన్నతు ల్లోకర-
క్షణదక్షుల్, వినుతింప నీ ప్రమథసంఘాతంబు సర్వేశ్వరా! 108

తవ, ప్రమథాః = నీ ప్రమథులు,
త్వత్-భృత్యాః = మీ సెవకులు,
అణిమ-ఆది-భూతి-మహితాః = అణిమాదిభూతులు కలవాళ్ళు,
త్రిభిః, జగద్భిః, పూజ్యాః = ముల్లోకాలకూ పూజ్యులు,
భాస్వత్-కోటి-సమ-ప్రభా-విలసితాః= కోటిసూర్యుల వెలుగులతో ఉండే వాళ్ళు,

జగత్-రక్షణే, దక్షాః =లోకాలను కాపాడగల వాళ్ళు,

ఉన్మత్త-ఇంద్రియ-లోల-దైత్య-వర-విధ్వంస-ఆఢ్య-శౌర్య-ఉన్నతాః = వెర్రెత్తిన ఇంద్రియాలకు వశులైన దైత్యులను ధ్వంసం చేసే గొప్ప శౌర్యం కలవాళ్ళు,

త్రిదశ-సంస్తోత్రస్య, పాత్రాణి = దేవతల స్తోత్రాలకు తగిన వాళ్ళు.

నీ సేవకులైన ప్రమథులు, అష్టభూతులు కలిగి, లోకాలను కావగలిగి, లోకపూజ్యత కలిగి, కోటిసూర్యుల కాంతి కలిగి, దైత్యులను చంపే శౌర్యం కలిగి, దేవతల స్తుతులు అందుకొంటూ ఉంటారు.

109 సర్వజ్ఞా గణనాయకా అకలుషా నిత్యా మహిమ్నా ఽధికాః,
సర్వేశానతయా నతాఖిలసురా బ్రహ్మాండభాండావనాః,
వర్తంతే త్వదనుగ్రహప్రసరణప్రాప్తోన్నతిద్యోతితాః
చిత్తే స్వత్వదభక్తిమోదభరితైః సర్వే చ సర్వేశ్వర!

మ. సకలాధీశ్వరులై గణాధిపతులై సర్వజ్ఞులై నిత్యులై
యకలంకాత్మకులై మహామహిములై యంభోజగర్భాండర-
క్షకులై యుండుదు రెల్లవారును భవత్సద్భక్తి నానాగణా-
ధికలీలావిధి నంతరంగముల వర్తింపంగ సర్వేశ్వరా! 109

త్వత్-అనుగ్రహ-ప్రసరణ-ప్రాప్త-ఉన్నతి-ద్యోతితాః, సర్వే, చ= నీ అనుగ్రహం సోకటంతో ఉన్నతిని పొంది వెలుగుతూ ఉన్న వాళ్ళు అందరూ,

సర్వజ్ఞాః, గణ-నాయకాః, అ-కలుషాః,నిత్యాః = సర్వజ్ఞులు, గణాధినాయకులు, నిష్కల్మషులు, నిత్యులు,

మహిమ్నా, అధికాః = మహిమ మీరిన వాళ్ళు,

సర్వ-ఈశానతయా, నత-అఖిల-సురాః= సర్వాధిపత్యంతో దేవతల మొక్కులు అందుకొనే వాళ్ళు,

బ్రహ్మాండ-భాండ-అవనాః =బ్రహ్మాండభాండాలను కాపాడే వాళ్ళు,

త్వత్-పద-భక్తి-మోద-భరితైః, చిత్తైః, వర్తంతే = నీ పాదభక్తివలన వచ్చిన సంతోషంతో నిండిన మనసులు కలిగి ఉంటారు.

నీ దయ సోకిన వళ్ళు నీ దగ్గర గణనాయకులై, లోకాలను కాస్తూ, దేవతల మొక్కులు అందుకొంటూ, నిత్యులై ,అమిత తేజస్సంపన్నులై, నీ భక్తివలన వచ్చిన సంతోషంతో మనసులు నిండిపోగా వెలుగుతూ ఉంటారు.

110 ఆజ్ఞా తే మహతీ వృషాజహరిభి స్తై రప్యలంఘ్యా, భవద్-
భక్తాజ్ఞా నితరాం ప్రభావమహితా, నోల్లంఘనీయా త్వయా,
మాహాత్మ్యే త్తవ చా, ప్యలంఘ్యబలవిస్పష్టాధికప్రాభవం
మాహాత్మ్యం తు విశిష్యతే ఖలు భవద్భక్తస్య సర్వేశ్వర!

మ. అమరేంద్రాబ్జభవాచ్యుతాదులకు నీ యాజ్ఞాప్రభావం బలం-
ఘ్యము నీకు భవదీయభక్తమహదాజ్ఞాపంబు నుద్యత్ప్రభా-
వము లోకంబులలో నలంఘ్యమగుట న్వర్ణింపఁగా నీ మహ-
త్త్వముకంటెం గడుఁ జెల్లు భక్తుల మహత్త్వం బెన్న సర్వేశ్వరా! 110

తే, ఆజ్ఞా , మహతీ = నీ ఆజ్ఞ గొప్పది.

వృష-అజ-హరిభిః, తైః, అపి, అ-లంఘ్యా = ఇంద్రుడు,బ్రహ్మ, విష్ణువు - వాళ్ళకు కూడ మీరరానిది.

భవత్-భక్త-ఆజ్ఞా, నితరాం, ప్రభావ-మహితా, త్వయా, ఉల్లంఘనీయా,న = మీ

భక్తుల ఆజ్ఞ, మిక్కిలి ప్రభావవంతమైన గొప్పది. మీకైనా మీరరానిది.

తవ,మాహాత్మ్యాత్, అపిచ, అలంఘ్య-బల-విస్పష్ట-అధిక-ప్రాభవం = నీ మహత్త్వంకంటె కూడ దాటరాని శక్తితో,స్పష్టమైన ఎక్కువ చెల్లుబడి గల ,

భవత్-భక్తస్య, మాహాత్మ్యం, తు, విశిష్యతే, ఖలు = నీ భక్తుడి మహత్త్వం మొగ్గ మీరి ముల్లు చూపుతున్నది కదా!

మీ ఆన ఇంద్రాదులకు  దాటరానిదైతే నీ భక్తుల ఆన నీకే దాటరానిది. ఇలా స్పష్టంగా మీ మహత్త్వాన్ని మీరుతున్న నీ భక్తుల మహత్త్వమే  గొప్పది కదా!

111 కాశీ నామ శివార్చకస్య మహితం పాణిస్థలం లింగభృత్,
పంచక్రోశమహీ చ తద్విలసితా పంచాంగుళీసంతతిః
తద్రేఖావళిరేవ నిర్ఝరసరిత్తీర్థాని, తన్మధ్యగం
లింగం భాతి స విశ్వనాథ ఇవ, లింగాకార! సర్వేశ్వర !

మ. శివసాహిత్యుల సత్కరస్థలము కాశీక్షేత్రమా హస్తదే-
శవిశాలోన్నతశాఖ లారయఁగఁ బంచక్రోశమా పాణిసం-
భవశోభాన్వితచిత్రరేఖలు మహాభాగీరథీతీర్థముల్
శివలింగం బల విశ్వనాథుఁ డరయన్ సిద్ధంబు సర్వేశ్వరా! 111

( ఎడమ అర చేతిలో శివలింగాన్ని ఉంచుకొని ఆరాధన చేయటం ఒక రకమైన శివపూజగా శివపురాణంలో ఉంది. ఈ శివసాహిత్యులు అంటే అలా చేతిలో శివలింగాన్ని ఉంచుకొని పూజించే వాళ్ళేనేమో! ఆ ఆగమం తెలిసిన వాళ్ళు చెప్పాలి.)

లింగ-ఆకార! = లింగరూపా!

కాశీ నామ, లింగభృత్, మహితం, శివ-అర్చకస్య, పాణి-స్థలం = కాశి అంటే,

శివలింగాన్ని ధరించి గొప్పదైన శివార్చకుల అర చేయే.

తత్-విలసితా, పంచ-అంగుళీ-సంతతిః, పంచ-క్రోశ-మహీ చ = ఆ చేతికి ఉన్న ఐదు వ్రేళ్ళ వరుసే పంచక్రోశక్షేత్రం,

తత్-రేఖా-ఆవళిః, ఏవ, నిర్జర-సరిత్-తీర్థాని = ఆ అరచేతి గీతలే గంగాతీర్థాలు.

తత్-మధ్యగం, లింగం, సః, విశ్వనాథ, ఇవ, భాతి= ఆ అరచేత్ మధ్యలో ఉన్న లింగమే ఆ విశ్వనాథుడిలాగ వెలిగిపోతూ ఉంటుంది.

కాశి అనగనే ఒక క్షేత్రస్థలమే కాదు. శివార్చకుల అరచేయి కూడ కాశియే, దాని ఐదు వ్రేళ్ళే పంచక్రోశపరిక్రమక్షేత్రం. దానిలోని గీతలే గంగాప్రవాహ ఘట్టాలు. దాని మధ్యలో ఉండే లింగమే కాశిలోని విశ్వనాథుడు.

112 ఆదౌ సంతతపాతికర్మపటలం నిర్మూల్య, మాయామహా
మాలిన్యాని విశోధ్య, ఘోరతమసంసారాబ్ధి ముత్తార్య చ,
నిర్భిద్యోపరి సూక్ష్మతత్త్వకవచం, త్వద్భక్తిలోలో జనః
పశ్చాదుచ్చతమం పదం చ పరమవ్యోమైతి సర్వేశ్వర !

మ. వరుసం బైకొనివచ్చు కర్మములు మున్వారించి మాయామల-
జ్వరము ల్దూల్చి యపారఘోరతరసంసారాబ్ధి లంఘించి భీ-
కరసూక్ష్మాంగవిచిత్రకంచుకము వీఁకం ద్రుచ్చి పోవైచి తాఁ
బరమవ్యోమము సొచ్చు నీ యచలసద్భక్తుండు సర్వేశ్వరా! 112

( దీనిలో, సూక్ష్మము అని, పరమవ్యోమము అని శైవాగమపరిభాష ఉన్నది.)

త్వత్-భక్తి-లోలః, జనః = నీ భక్తిలో మునిగిన జనుడు,

ఆదౌ, సంతత-పాతి-కర్మ-పటలం,నిర్మూల్య = తొలుత, తెంపులేక వచ్చి పడే

కర్మలను నిర్మూలిస్తాడు.

మాయా-మహా-మాలిన్యాని, విశోధ్య = మాయవలన కలిగే పెను కల్మషాలను వదలించుకొంటాడు.

ఘోరతమ-సంసార-అబ్ధిం, ఉత్తార్య, చ = అతిఘోరమైన సంసారసముద్రాన్ని కూడ దాటి,

ఉపరి, సూక్ష్మ-తత్త్వ-కవచం,నిర్భిద్య = ఆ పైన, సూక్ష్మతత్త్వం అనే కవచాన్ని భేదించి,

పశ్చాత్, ఉచ్చతమం, పదం, పరమ-వ్యోమ, ఏతి,చ = తరువాత, అన్నిటికంటే ఉన్నతస్థానమైన పరమాకాశాన్ని కూడ చేరుతాడు.

113 త్వద్వశ్యే శమనే గ్రహీతరి బలా దంతక్షణేష్వాత్మనాం,
బ్రహ్మాదిష్వమరేష్వపి ప్రభుతయా కో నామ తావాన్ మహాన్ ?
య స్తస్మా న్నతు శంకతే స? కిముత, త్రాతుం తు; తత్త్వార్థత-
స్త్వద్భక్తా దపరస్య కస్యచన సా శక్తి ర్న సర్వేశ్వర !

మ. పరమార్థంబగు తత్త్వమార్గమున నీ పాదాబ్జసద్భక్తుఁ డొ-
క్కరుఁడుం దక్క సరోజజాద్యమరసంఘాతంబులో నెల్లఁ దా
నెరయం గాచికొనంగఁ జాలరు మహానిర్భీతుఁడున్ లేఁ డతి-
స్ఫురణం గాలుఁడు దన్ను వేచి వడిఁ గొంపోనుండ సర్వేశ్వరా! 113

ఆత్మనాం, అంత-క్షణేషు = తమ తమ అంతకాలాలలో,

త్వత్-వశ్యే, శమనే, బలాత్, గ్రహీతరి ( ఇది సతి సప్తమి) = నీకు లోబడి ఉండే యముడు ,బలంకొద్దీ (వాళ్ళను) పట్టుకొంటూ ఉండగా, ,

బ్రహ్మ-ఆదిషు, అమరేషు, అపి,ప్రభుతయా, = బ్రహ్మాదులైన దేవతలలో సైతము, తమ శక్తివలన,

యః, తస్మాత్, నతు,శంకతే, తావాన్,మహాన్, సః, కః నామ? = ఆ యముడికి భయపడనంతటి మొనగాడు ఎవడని ?

తస్మాత్, త్రాతుం తు, కిముత ? = వాడిబారినుండి కాచుకోవటానికి చెప్పేది ఏముంది ఇక?

తత్త్వ-అర్థతః ,త్వత్ -భక్తాత్, అపరస్య, కస్యచన, సా శక్తిః, న = నిజానికి, నీ భక్తుడుగాక మరొకడికి ఎవడికి కూడ ఆ శక్తి లేదు.

తమ కాలం ముగిసినప్పుడు నీ సంకల్పం చొప్పున యముడు వచ్చి వాళ్ళను పట్టినప్పుడు, బ్రహ్మాదులలో ఎవడైనా వాడికి జంకకుండనే ఉండలేరు. ఇక తమను వాడి బారికి కాచుకోనేదాక ఎందుకు? అలాంటి శక్తి ఒక్క నీ భక్తులకు మాత్రమే ఉంటుంది.

114 చారిత్రేణ నిజేన భక్తజనతాశ్లాఘ్యత్వ మాప్నోతి యః,
నిత్యత్వత్స్మృతిలోలుభేన మనసా త్వత్ప్రీణనాయాస్తి యః,
యః సత్యప్రవణో, ఽంతరంగబహిరంగాత్యంతశుద్ధ శ్చ యః,
శాంతం యస్య మనః స తే ప్రియజనో గణ్యో ఽస్తి సర్వేశ్వర !

మ. తన చారిత్రము తత్త్వవేత్తలగు భక్తశ్రేణి వర్ణింపఁగాఁ
దన చిత్తంబు భవత్పదస్మరణచేత న్నిన్ను మెప్పింపఁగా
ననుకూలస్ఫుటనిష్కళంకబహిరంగాభ్యంతరంగస్థితి-
న్వినుతిం బొందిన తజ్జ్ఞుఁ డీజగములో నీ మెచ్చు సర్వేశ్వరా! 114

యః, నిజేన, చారిత్రేణ, భక్త-జనతా-శ్లాఘ్యత్వం, ఆప్నోతి = ఎవడైతే, తన నడవడితో భక్తుల మెప్పును పొందుతాడో,

యః,, నిత్య-త్వత్-స్మృతి-లోలుభేన, మనసా, త్వత్-ప్రీణనాయ,అస్తి=ఎవడైతే, ఎల్లప్పుడు మనసు నీ తలపులోనే మునిగి ఉండి నిన్ను మెప్పించుతాడో,

యః, సత్య-ప్రవణః = ఎవడైతే సత్యశీలుడో,

యః, అంతరంగ-బహిరంగ-అత్యంత-శుద్ధః, చ = ఎవడైతే, లోపల వెలుపల కూడ మిక్కిలి శుద్ధుడో,

యస్య, మనః, శాంతం = ఎవడి మనసైతే ప్రశాంతమో,

సః, తే, ప్రియజనః, గణ్యః, అస్తి = వాడు, నీకు నచ్చిన వాడు  అని లెక్క పడతాడు.

తన నడతతో భక్తులకు, తన భక్తితో నీకు మెచ్చు కలిగిస్తూ,సత్యాన్ని పాటిస్తూ, ప్రశాంతంగా ఉండే వాడే, నీకు నచ్చిన వాడు.

115 కస్మా ద్దుగ్రతపఃక్రియానుసరణాత్ క్షుత్తాపతః శోషణం?
త్వత్పూజాచరణైకజాతమహిమా కిం నాల మేకః స నః ?
హంతుం శత్రుగణాన్, మనస్తనురుజో హర్తుం, శ్రియః ప్రాప్తుమ-,
ప్యంతే త్వత్కరుణాఫలం పరసుఖం లబ్ధుం చ సర్వేశ్వర !

మ. క్షితి నత్యుగ్రతపంబునందు జఠరాగ్నిం గ్రాగగానేల మి-
మ్మతిభక్తిస్థితిఁ బూజసేయు మహనీయత్వంబు తాఁ జాలదే
ప్రతిపక్షాలి నడంప రోగభవదుర్భారంబు వారింప న-
ద్భుతసౌభాగ్యముఁ బెంప, దివ్యసుఖముం బొందింప సర్వేశ్వరా! 115

**తెలుగు మూలము :: యథావాక్కుల అన్నమయ్య-13 వ శతాబ్ది.**

ఉగ్ర-తపస్-క్రియా-అనుసరణాత్, క్షుత్-తాపతః, శోషణం, కస్మాత్ ?= సైచరాని తపస్సు చేయటం, ఆకలికి మాడటం, ఎందుకు?

శత్రు-గణాన్, హంతుం = శత్రువులను రూపుమాపటానికి.

మనస్- తను-రుజః, హర్తుం = మనస్సుకు దేహానికి, కలిగే రోగాలను మానుపటానికి,

శ్రియః, ప్రాప్తుం,అపి = సంపదలను పొందటానికి గాని,

అంతే, త్వత్-కరుణా-ఫలం, పర-సుఖం, లబ్ధుం, చ = చివరలో , నీ దయతో దొరకే మోక్షాన్ని పొందటానికి గాని,

త్వత్-పూజా-ఆచరణ-ఏక-జాత-మహిమా సః, ఏకః, అలం, కిం న? = నీ పూజ అనే ఒక్కదానివలన వచ్చిన గొప్పదనం చాలదా?

తపస్సులు చేసి ఆకలికి మాడి ఎండటం ఎందుకు? నిన్ను కొలిస్తే చాలు, శత్రువులను గెలవవచ్చు, దేహరోగాలను మాన్పుకోవచ్చు, మనోవ్యాధులను తొలగించుకోవచ్చు, ఐశ్వర్యాన్ని పొందవచ్చు, చివరకు, నీవు మాత్రమే ఈయగలిగే మోక్షాన్నికూడ పొందవచ్చు.

116 జిహ్వా యస్య శివేతివర్ణయుగళం భక్త్యా సకృద్భాషతే,
నిర్బాధం తరతి ధ్రువం స విపులం సంసారదుఃఖార్ణవం,
ఏవం చే న్మహతః సదైవ జపతః పంచాక్షరీం శ్రద్ధయా
దుష్ప్రాపో మహిమా విరాజతి కియా నుచ్చైః స సర్వేశ్వర !

మ. శివవాక్యస్ఫురితాక్షరద్వయ సకృజ్జిహ్వాప్రదేశాత్ము(ఁడై
భవదుఃఖాంబుధి దాఁటునన్న, మఱి, తత్పంచాక్షరీమంత్ర ము-

త్సవలీలం గడుశుద్ధుఁడై జపము వాంఛం జేయు భాస్వద్గుణా-

ర్ణవసౌభాగ్యము మానమెవ్వరికిఁ గాన న్వచ్చు సర్వేశ్వరా! 116

యస్య , జిహ్వ,శివ,ఇతి,వర్ణ-యుగళం, భక్త్యా, సకృత్,భాషతే = ఎవని నాలుక

ఐతే,శివ అనే అక్షరాల జంటను, భక్తితో, ఒక్కసారి పలుకుతుందో,

సః,, విపులం, సంసార-దుఃఖ-అర్ణవం = వాడు , విశాలమైన

సంసారదుఃఖమనే సముద్రాన్ని

నిర్బాధం, తరతి, ధ్రువం =శ్రమ లేకుండ దాటుతాడు, నిక్కము.

ఏవం,చేత్ = ఇలా ఐతే,

సదైవ,పంచాక్షరీం, శ్రద్ధయా,జపతః, మహతః, దుష్ప్రాపః ,మహిమా=ఎప్పుడూ

పంచాక్షరిని శ్రద్ధగా జపించే మహాత్ముడియొక్క, అందరాని మహిమ,

కియాన్, ఉచ్చైః, విరాజతి ను = ఎంత అధికమై విలసిల్లుతూ ఉంటుందో కదా!

117 మోహో ఽయం బలవత్తర శ్చలకరః షట్కే మమాంతర్ద్విషాం,

తం హృత్వా కురు మాం వివేకసహితం, భక్తిం ప్రదేహి త్వయి,

చిత్తే మే నివసన్ సదా ప్రశమయన్ తస్యోద్ధతిం , మత్ప్రభు-

ర్భూత్వా పాలయ దేవ! రౌప్యమహిభృద్వాస్తవ్య సర్వేశ్వర !

మ. అరిషడ్వర్గబలంబులో మలసి మాయావృత్తి నాయందతి

స్ఫురణం జేసినవాడు మోహుఁ డతనిం బోఁద్రోచి నీ భక్తితోఁ

బరగం గూర్చి వివేకిఁ జేసి నెరయం బాటించి నాయందధీ

శ్వరుడై యుండగదయ్య, రౌప్యకుధరవ్యాపార సర్వేశ్వర ! 117

దేవ! రౌప్య-మహిభృత్-వాస్తవ్య! = దేవా! వెండి కొండ నివాసంగా ఉన్నవాడా!

మమ, అంతః-ద్విషాం, షట్కే = నా లోపలి శత్రువులు ఆరుగురి జట్టులోను,
మోహః, అయం, బలవత్తరః, ఛల్-కరః= ఈ మోహుడు మిక్కిలి బలవంతుడు, మాయగాడు.
తం,హృత్వా ,మాం,వివేకస-హితం,కురు=వాడిని వోగొట్టి,నన్ను వివేకిని చేయి.
త్వయి,భక్తిం, ప్రదేహి = ని పట్ల భక్తిని ఇవ్వు.
సదా, మే, చిత్తే, నివసన్, తస్య, ఉద్ధతిం, ప్రశమయన్ = ఎప్పుడూ నా మనస్సులో ఉంటూ, ఈ మోహాన్ని అదుపులో ఉంచుతూ,
మత్-ప్రభుః, భూత్వా , పాలయ = నాకు ఏలికవై, నన్ను కాపాడుతూ ఉండు.
నాకు అంతఃశత్రువులు ఆరుగురున్నారు, వారిలో ఈ మోహుడు అన్న వాడు మిగుల లావరి, టక్కరి కూడ. వాడిని తరిమి, అదుపులో ఉంచుతూ, నీవు నా మదిలో నిలిచి, నన్ను రక్షించు.

118 ఆమ్నాయోక్తవిధా భవంతి బహవో జ్ఞానస్య సంప్రాప్తయే,
కర్మాధ్వన్యపి మంత్రతంత్రవిధయో నైకాః సుసాధ్యా న మే,
కస్మాత్తైర్మమ? భక్తియోగవిధినా త్వామాశ్రయే సేవితుం,
ధన్యం తేన కురుష్వ మాం, పరమిదం కాంక్షామి సర్వేశ్వర !

మ. అమలామ్నాయవిధిప్రబోధము లసంఖ్యాతంబులై యుండు, నా
గమమార్గోత్తమమంత్రతంత్రము లసంఖ్యాతంబులై యుండుఁ, ద
త్క్రమముల్ నాకవి యేల నీవు మెరయంగా, నిన్ను సద్భక్తియో
గమునం గొల్చి జయింపఁజేయు మిదె మత్కామ్యంబు సర్వేశ్వరా118

జ్ఞానస్య, సంప్రాప్తయే, ఆమ్నాయ-ఉక్త-విధాః, బహవః, భవంతి = జ్ఞానసిద్ధికి,

వేదాలు చెప్పిన మార్గాలు ఎన్నో ఉన్నవి.

కర్మ-అధ్వని,అపి, మే, సుసాధ్యా, న, మంత్ర-తంత్ర-విధయః , నైకాః =

కర్మమార్గంలో కూడ, నాకు అలవి కాని మంతతంత్రవిధానాలు ఉన్నవి.

మమ, తైః, కస్మాత్ ? = నాకు వాటితో ఏమి పని?

భక్తి-యోగ-విధినా, సేవితుం, త్వాం, ఆశ్రయే = భక్తియోగవిధానంతో

కొలవటానికి నిన్ను చేరుతాను.

తేన, మాం, ధన్యం, కురుష్వ = దానితో నన్ను ధన్యుడిని చేయి.

పరం, ఇదం, కాంక్షామి = కేవలం దీనినే నెను కోరుతాను.

జ్`నాన్ని పొందటానికి, వేదాలలో చెప్పిన పెక్కు విధానాలు నావలన గావు.

కర్మమార్గంలో ఉన్న మంత్రాలు తంత్రాలు కూడ నా చేతనయ్యేవి కావు.

వాటన్నిటితో నాకెందుకు? భక్తియోగాన్ని పట్టుకొని నిన్ను సేవించటానికి

నీచెంత చేరుతాను. దానితో నన్ను గట్టెక్కించు. నాకు ఈ ఒక్కటి చాలు.

119 యం దేశం భువి యాం దిశం శ్రయతి యం గ్రామం చ యాం వాటికాం

త్వత్పాదార్చనశీలనిర్మలమనా ఏకో ఽపి భక్తో జనః

తద్దేశో భువి సా దిశా భవతి స గ్రామశ్చ సా వాటికా

గంగాస్నానసమానపుణ్యఫలదా గంగేశ సర్వేశ్వర !

శా. ఏదేశంబున నేదిశాముఖమునం దేయూర నేవాడ మీ

పాదాభ్యర్చన సేయు నిర్మలుఁడు సద్భక్తుం డొకండుండె నా-

యాదేశంబును నాదిశాముఖమును న్నాయూరు నావాడ గం-

గాదిస్నాన నదీప్రవాహఫలదంబై యొప్పు సర్వేశ్వరా! 119

తెలుగు మూలము :: యథావాక్కుల అన్నమయ్య-13 వ శతాబ్ది.

గంగా-ఈశ = గంగాపతీ!

త్వత్-పాద-అర్చన-శీల-నిర్మల-మనాః, భక్తః, జనః, ఏకః, అపి = నీ పాదాలను అర్చించే అలవాటు ఉన్న నిర్మలమనస్కుడైన భక్తుడు ఒక్కడైనా సరే

భువి,యం,దేశం,యాం,దిశం,యం,గ్రామం,చ,యాం,వాటికాం,శ్రయతి=లోకంలో ఏ దేశాన్ని , ఏ దిక్కును, ఏ ఊరిని, ఏ వాడను, చేరుతాడో,

భువి, తత్-దేశః,సా, దిశా, సః, గ్రామః,చ, సా, వాటికా = లోకంలో, ఆ దేశం, ఆ దిక్కు, ఆ ఊరు, ఆ వాడ,

గంగా-స్నాన-సమాన-పుణ్య-ఫలదా, భవతి = గంగాస్నానంతో సమానమైన ఫలితాన్ని ఇచ్చేది ఔతుంది.

నిక్కమైన నీ భక్తుడు ఒక్కడు ఎక్కడ నివసిస్తే, ఆ దేశం, ఆ దిక్కు, ఆ ఊరు, ఆ వాడ, అన్నీ - గంగానది అంత పవిత్రస్థలాలు ఔతాయి. ఆ భక్తుడు ఉన్న చోటికి పోయినా, గంగలో మునిగినా ఒకటే పుణ్యం.

120 మంత్రోపాసన మర్చనం బహువిధక్షేత్రాదిసందర్శనం
తీర్థాదిష్వపి మజ్జనం జపమపి ధ్యానం తపో వా వ్రతం,
యాదృగ్వా, యది చిత్తశుద్ధిరహితేనానుష్ఠితం దుష్ఫలం
దుష్టాభ్యస్తమహాస్త్రవత్ భవతి తత్ కాలేన సర్వేశ్వర !

మ. ఒనరం జిత్తము శుద్ధిలేని నరుఁ డుద్యోగంబునం గోరి చే-
సిన పూజావిభవంబు సువ్రతములున్ శీలంబులు న్మంత్రసా-
ధనముల్ తీర్థంములుం దపంబులును మీఁదం జెట్టవాఁ డభ్యసిం-
చిన శస్త్రాస్త్రకళానిభంబులగుఁ జర్చింపంగ సర్వేశ్వరా! 120

మంత్ర-ఉపాసనం, మర్చనం = మంత్రసాధన కాని, పూజ కాని,

బహు-విధ-క్షేత్ర-ఆది-సందర్శనం = రకరకాలైన క్షేత్రాలను చూడటం కాని,

తీర్థ-ఆదిషు, మజ్జనం,అపి = తీర్థాలు మున్నగువాటిలో మునగటం కాని,

జపం, అపి, ధ్యానం, తపః, వ్రతం, వా = జపం కాని, ధ్యానం కాని,

యాదృక్, వా = ఎలాంటిదైనా కాని,

చిత్త-శుద్ధి-రహితేన-అనుష్ఠితం, యది = మనఃశుద్ధి లేనివాడు చేస్తే గనుక,

తత్, కాలేన = అది కాలక్రమేణ,

దుష్ట-అభ్యస్త-మహత్-అస్త్రవత్, దుష్ఫలం, భవతి = దుష్టుడు నేర్చుకొన్న మహాస్త్రవిద్య లాగ , చెడు ఫలితాన్ని ఇస్తుంది.

జపం, తపం, వ్రతం, మంత్రసాధన, తీర్థక్షేత్రసందర్శనం, ఇలా ఏదైనా కాని, చిత్తశుద్ధి లేని మలినుడు గనుక చేస్తే, అవి అన్నీ దుష్టుడు సాధించిన అస్త్రవిద్య వంటివి ఔతాయి. పోను పోను చెడు ఫలితాన్ని ఇచ్చేవే.

121 యుక్త్వా ఉఉదౌ చతురక్షరాణి క్రమశో యోగీ మనోబుద్ధ్యహం-
కారై శ్చిత్తయుతై, స్తథైవ పరమం యుక్త్వాఉఉత్మనా పంచమం
లోకాసక్తిమపాస్య నిశ్చలమనాః పంచాక్షరీం నిష్ఠయా,
జప్త్వా తత్ప్రవణ స్త్వదైక్యపదవీం ప్రాప్నోతి సర్వేశ్వర !

మ. క్రమసంయుక్తి మనంబు బుద్ధియు నహంకారంబుఁ జిత్తంబు నా
యమలాంతఃకరణంబు నక్షరచతుష్కావాప్తిఁ గాఁ దీర్చి పం-
చమవర్ణంబుగ నాత్మఁ గూర్చి కడువాంఛన్ యోగి పంచాక్షరీ-
సుమహన్మంత్రముతోడ నైక్యపదవిన్ శోభిల్లు సర్వేశ్వరా! 121

చిత్త-యుతైః, మనస్-బుద్ధి-అహంకారైః = చిత్తముతో పాటు, మనస్సు, బుద్ధి, అహంకారాలతో ( ఈ నాలుగిటితో)

క్రమశః, ఆదౌ, చతుః-అక్షరాణి, యుక్త్వా = వరుసలో మొదటగా నాలుగు అక్షరాలను కూర్చి,

తథైవ, ఆత్మనా, పరమం, పంచమం, యుక్త్వా = అలానే, ఆత్మతో, చివరిదైన ఐదవ అక్షరాన్ని కూర్చి,

లోక-ఆసక్తిం, అపాస్య, నిశ్చల-మనాః, యోగీ = లోకంమీది తగులును వదలి, చెదరని మనస్సు గలిగి, యోగి,

నిష్ఠయా, పంచాక్షరీం, జప్త్వా = నిష్ఠతో పంచాక్షరిని జపించి,

తత్-ప్రవణః, త్వత్-ఐక్య-పదవీం, ప్రాప్నోతి = దానిలో నిమగ్నుడై, నీతో ఐక్యస్థానాన్ని పొందుతాడు.

లౌకికమైన బంధాలను వదలి, యోగి ఐనవాడు - మనస్సు ,బుద్ధి, అహంకారం, చిత్తం, ఆత్మ – ఈ ఐదిటితో ఐదు అక్షరాలుగా పంచాక్షరిని భావించి నిష్ఠగా తదేకంగా జపించి,నీలో కలిసిపోతాడు.

122 పంచ త్వన్ముఖపంచకా త్సమభవన్ పంచాక్షరా ణ్యాదిశః,
త త్తేభ్యో ఽజని భూతపంచక, మిదం తస్మా జ్జగచ్చాఖిలం,
ఏవం సర్వజగత్ప్రితు స్తవ ముఖాత్ సంభూయ పంచాక్షరీ
బ్రహ్మాండస్థితసర్వలోకశుభదా మాతేవ సర్వేశ్వర!

మ. భవదీయాననపంచకంబువలనం బంచాక్షరశ్రేణి యు-
ద్భవమై తత్పదవర్ణపద్ధతుల శుంభత్పంచభూతంబు లు-

ద్భవనంబై యఖిలంబుఁ బుట్టెను లసత్పంచాక్షరీమంత్ర మీ

భువనాండంబులఁ దల్లియై శుభములం బొ౦దించు సర్వేశ్వరా! 122

ఆదిశః,, త్వత్-ముఖ-పంచకాత్, పంచ, అక్షరాణి, సమభవన్ = మొదటగా, నీ ఐదు ముఖాలనుండి ఐదు అక్షరాలు పుట్టాయి.

తేభ్యః, తత్, భూత-పంచకం, అజని = వాటినుండి, ఐదు భూతాలు పుట్టాయి.

తస్మాత్,ఇదం, జగత్, అఖిలం, చ, అజని = ఆ భూతపచకంనుడి ఈ జగత్తు అంతా కలిగింది.

ఏవం, సర్వ-జగత్-పితుః, స్తవ, ముఖాత్, సంభూయ, పంచాక్షరీ = ఇలా, అన్ని లోకాలకు తండ్రివైన నీ ముఖంనుండి పుట్టిన పంచాక్షరి,

మాతా, ఇవ. బ్రహ్మాండ-స్థిత-సర్వ-లోక-శుభదా = తల్లిలాగా, బ్రహ్మాండంలో ఉన్న అన్ని జీవులకు మేలు చేసేది.

123 వేదోక్తం విధి మాకలయ్య వివిధం సంచిత్య శాస్త్రోదితం

త్వద్భక్తిస్థిరచిత్తతాం వ్రజతి చే న్నాన్యాధ్వగామీ జనః,

అన్యావార్యనిజోద్యమా దకరుణా దుగ్రా జ్జిఘృక్షో ర్యమా-

దాత్మానం పరిరక్షితుం స్వయమహో శక్నోతి సర్వేశ్వర !

మ. పటుశాస్త్రాగమదృష్టి నివ్విధమునన్ భావించి వీక్షించి యు-

ద్భటవృత్తిన్ భవదీయభక్తినికరబ్రహ్మాండకుండైన నా-

దట లోఁ గాచుకొనంగవచ్చు విదితోద్దండప్రతాపోత్కట-

స్ఫుటకోపానలమూర్తియై యముఁడు గొంపోకుండ సర్వేశ్వరా! 123

జనః = మనిషి,

వేద-ఉక్తం, విధిం, ఆకలయ్య = వేదాలు చెప్పిన విధానాన్ని తెలుసుకొని,
శాస్త్ర-ఉదితం, వివిధం, విధిం, సంచిత్య = శాస్త్రాలు చెప్పిన రకరకాలైన విధానాన్ని గురించి కూడ ఆలోచించి,
న,అన్య-అధ్వ-గామీ, త్వత్-భక్తి-స్థిర-చిత్తతాం, వ్రజతి, చేత్ = మరొక మార్గాన పోక, నీ భక్తిలో నాటుకొన్న మనసుగల వాడైతే గనుక,
అన్య-అవార్య-నిజ-ఉద్యమాత్ = ఇతరులు అడ్డగింపరాని తన యత్నం గలవాడు,
అ-కరుణాత్, ఉగ్రాత్, జిఘృక్షోః, యమాత్ = దయలేని వాడు, భయంకరుడు, ఐ, పట్టుకొనగోరిన యమునిబారివలన,
ఆత్మానం, పరిరక్షితుం, స్వయం, శక్నోతి. అహో! = తనను తానే రక్షించుకోగలుగుతాడు. ఆశ్చర్యం !
ఎన్ని వేదమార్గాలను తెలుసుకొన్నా, ఎన్ని శాస్త్రవిధులను చర్చించినా, నీ మీద చెదరని భక్తి గనుక మనసులో పాతుకొంటే చాలు. ఎవడూ ఆపలేని భయంకరుడైన యముడు వచ్చి పట్టుకొన్నా సరే, ఆశ్చర్యకరమైన శక్తితో, తనను తాను వాడిబారినుండి కాచుకోగలడు. నీ భక్తి ఉంటే, యముడు ఒక లెక్కా? అని భావం.

124 శ్రీమంతో లలనామనోజ్ఞవపుషో ధీరా ఉదారా యశో-
విఖ్యాతా బలినో రసజ్ఞజనతాశ్లాఘ్యార్థవాక్యాలయాః
విద్వాంసో జనభావితా భువి జనా భ్రాజంతి యే నామ తే,
ధన్యాః ప్రాగ్భవతావకార్చనరతాః సర్వే చ సర్వేశ్వర !

మ.     కలవారై మతిమంతులై రసికులై గంభీరులై ధీరులై
లలనామన్మథులై సముజ్జ్వలవచోలాలిత్యులై నిత్యులై
బలవిభ్రాజితులై యశోభరితులై భాసిల్లు భాగ్యోదయుల్
తొలిజన్మంబుల మిమ్ముఁ గొల్చిన మహాత్ముల్ వారు సర్వేశ్వరా!124

భువి, యే, జనాః, నామ = లోకంలో ఏ జనమైతే,

శ్రీమంతః, లలనా-మనోజ్ఞ-వపుషః = సంపన్నులు, స్త్రీలకు మనోహరమైన రూపం గలవాళ్ళు,

ధీరాః, ఉదారాః, యశో-విఖ్యాతాః, బలినః = గంభీరులు, ఉదారులు, కీర్తితో పేరెక్కినవాళ్ళు, బలవంతులు,

రసజ్ఞ-జనతా-శ్లాఘా-అర్హ-వాక్య-ఆలయాః = రసజ్ఞులు, జనం మెచ్చదగ్గ మాటలకు నెలవులు,

విద్వాంసః, జన-భావితాః = విద్యావంతులు, జనసమ్మతులు, ఐ

భ్రాజంతి, తే,సర్వే, చ = వెలిగిపోతూ ఉంటారో, వాళ్ళు,

ప్రాక్-భవ-తావక-అర్చన-రతాః , ధన్యాః = పోయిన జన్మలలో నీ పూజలపట్ల ఆసక్తి ఉన్న ధన్యులు.

ఈ జన్మలో ఎవరైన ఏదైన ఆధిక్యాన్నిగాని, విశిష్టతనుగాని, సాధించారు అంటే, వాళ్ళంతా గతజన్మలలో నీ పూజ చేసుకొని ఉన్న అదృష్టవంతులని అర్థం.

125     జాత్యంధా భువి పంగవో హతధియో రోగాకులా దుర్బలాః,
దుర్మార్గా వికృతాంగకా శ్చలహృదో నీచాశ్రయా యాచకాః,
దుర్మోహా న్న ధృతం మనస్త్వయి జనై ర్యై ర్నామ తే దుర్గతాః,

జాయంతే, తవ సేవయైవ సుగతిం గచ్ఛంతి సర్వేశ్వర !

మ. ఖలులై యాచకులై విరుద్ధవికటాకారాంగులై పంగులై
బలహీనాతురులై రుజాపటలతాపచ్ఛన్నులై ఖిన్నులై
చలనాందోళితచిత్తులై మలినులై జాఘన్య(జాత్యంధు)లై శూన్యులై
యిల జన్మింపుదు రాత్మ నిన్నిడనివారీక్షింప సర్వేశ్వరా!

(తొలిజన్మంబున మిమ్ముఁ గొల్వని దురాత్ముల్ వారు సర్వేశ్వరా!)125

యైః, జనైః, నామ = ఏ జనమైతే,

దుర్మోహాత్, మనః, త్వయి, న, ధృతం = పాడు వ్యామోహంవలన మనసును నీ మీద నిలుపలేదో,

తే, దుర్గతాః ,భువి = ఆ దరిద్రులు, లోకంలో,

జాత్యంధాః, పంగవః, హత-ధియః, రోగ-ఆకులాః, దుర్బలాః = పుట్టు గ్రుడ్డులై , కుంటులై, మతిమాలినవాళ్ళై, రోగాలతో బాధపడే వాళ్ళై,

దుర్మార్గాః, వికృత-అంగకాః, చల-హృదః = దుర్మార్గులై, వికృతావయవులై, చపలచిత్తులై,

నీచ-ఆశ్రయాః, యాచకాః = నీచులను ఆశ్రయించే వాళ్ళై, భిక్షుకులై,

జాయంతే = పుట్టుతారు.

తవ, సేవయా, ఏవ, సుగతిం, గచ్ఛంతి = నీ సేవతోనే సద్గతిని పొందుతారు.

లోకంలో ఎవడికైన , దేహసంబంధమైనదిగాని మనః సంబంధమైనది గాని, లోపమో బాధయో ఉన్నదంటే, దానికి కారణం వాళ్ళు నీ మీద బుద్ధిని పెట్టలేక పోవటమే. మరల వాళ్ళు ఆ బాధలనుండి బయటపడాలన్నా నీ సేవ

చేసుకోవటమే వాళ్ళకు దారి.

126 యత్కాలే ఽపిచ యద్వయస్యపిచ యద్దేశే చ యావచ్చ వా,
యద్యత్కర్మ నరః కరోతి కరణైః పుణ్యం చ పాపం త్రిభిః,
తత్కాలే ఽపిచ తద్వయస్యపి చ తద్దేశే చ తావ త్ఫలం,
నిర్ణీతం ఖలు తస్య తస్య నియతం ప్రాప్నోతి సర్వేశ్వర !

శా. ఏయేవేళల నేవయస్సున నరుం డేభూమి నేయూరిలో
నేయేకర్మము నాచరించు నశుభంబేని న్శుభంబేని దా
నాయావేళల నావయస్సున నరుం డాభూమి నాయూరిలో
నాయాకర్మఫలంబుఁ జెల్లఁ గుడుచున్ దానొంద సర్వేశ్వరా! 126

యత్-కాలే, అపి చ, యత్-వయసి, అపిచ = ఏ సమయంలో ఏ వయసులో
యత్-దేశే, చ, యావత్,చ,వా= ఏ చోట ఎంత ఐన సరే,
త్రిభిః, కరణైః, పుణ్యం, పాపం, చ, యత్, యత్, కర్మ, నరః, కరోతి = మూడు కరణాలతో, పుణ్యమే కాని, పాపమే కాని, ఏ యే పనిని చేస్తాడో,
(త్రికరణములు = మనోవాక్కర్మలు= మనసు,మాట, పని. )
తత్-కాలే, అపిచ, తత్-వయసి, అపిచ = ఆ సమయంలో , ఆ వయసులో ,
తత్-దేశే, చ, తావత్, తస్య తస్య, నిర్ణీతం,ఫలం = ఆ ప్రదేశంలో, అంత మాత్రంగా, నిర్ణయమై ఉన్న ఫలితాన్ని
నియతం, ప్రాప్నోతి, ఖలు = తప్పక పొందుతాడు సుమా!
మనిషి చేసిన పని పుణ్యమే కాని పాపమే కాని. కొంచెమే కాని, ఘనమే కాని, ఎక్కడ ఎప్పుడు ఎ వయసులో ఎంత చేస్తే, అక్కడ ఆ వయస్సులో అంత

ఫలితం నిర్ణీతమై పోయే ఉంటుంది. కాలానుసారం దానిని అనుభవించి తీరుతాడు,అంతే.

127 బాల్యత్వాత్ పృథుకాః విధాయ సదనం పాషాణఖండై ర్లఘు
క్రీడంతః శివమందిరో ऽయమితి సంలాపై రసంకల్పతః
యాంతి ప్రేత్య సురాంగనాభి రమరారామే విహారాదికాన్,
తాం తాదృక్ఫలదాం దయాం తవ ముహు ర్ధ్యాయామి సర్వేశ్వర !
( ప్రేత్య ప్రాప్య సురాంగనాభి రమరారామే విహారాదికాన్,
తాం తాదృక్ఫలదాం దయాం తవ ముహు ర్గాయంతి సర్వేశ్వర !)

శా. ఆడంబోయినచోట బాలురు వినోదార్థంబు పాషాణముల్
గూడంబెట్టి శివాలయంబనుచుఁ బేర్కొన్నంతటం జేసి వా-
రాడంబోయి సురాంగనాకలితదివ్యారామచింతామణి
క్రీడాశైలవిహారు లై వెలయుటన్ గీర్తింతు సర్వేశ్వరా!
( క్రీడాశైలవిహారులౌదురు మిముం గీర్తింప సర్వేశ్వరా!) 127

బాల్యత్వాత్ = బాలకులు, పిల్లచేష్టవలన,
పాషాణఖండైః, లఘు, సదనం,విధాయ= రాతి ముక్కలతో చిన్న ఇంటిని చేసి,
అయం, శివ-మందిరః, ఇతి, సంలాపైః = 'ఇది శివాలయం' అని మాటలు చెప్పుకొంటూ,
అసంకల్పతః, క్రీడంతః,పృథుకాః= అనుద్దేశపూర్వకంగా ఆడుకొంటూ ఉన్నవాళ్ళు,
ప్రేత్య = పరలోకాన్ని చేరిన తరువాత,

సురాంగనాభిః, అమర-ఆరామే, విహార-ఆదికాన్, యాంతి= దేవతాస్త్రీలతో దేవవనాలలో విహరించటం మున్నగు వాటిని పొందుతారు.

తాదృక్-ఫల-దాం, తవ, తాం, దయాం, ముహుః , ధ్యాయామి = అటువంటి ఫలితాన్ని ఇచ్చే నీయొక్క ఆ దయను పలుమార్లు స్మరిస్తాను.

( ప్రేత్య, సుర-అంగనాభిః, అమర-ఆరామే, విహార-ఆదికాన్, ప్రాప్య = పైలోకాన్ని చేరి, దేవతాస్త్రీలతో దేవవనాలలో విహారాదులను పొంది,

తాదృక్-ఫలదాం, తవ, తాం, దయాం, ముహుః, గాయంతి = అటువంటి ఫలితాన్ని ఇచ్చే నీ దయనుగురించి మరల మరల కీర్తిస్తారు.)

పిల్లవాళ్ళు తమ ఆటలలో యాదృచ్ఛికంగా, చిన్న రాళ్ళతో ఇల్లు కట్టి, 'ఇదిగో శివాలయం' అని చెప్పుకొన్నంత మాత్రాన, వాళ్ళు పరలోకంలో సురస్త్రీలతో దేవవనాలలో విహరిస్తారు. అలాంటి ఫలాన్ని ఇచ్చే నీ దయ ఎంత గొప్పది! దానిని మరల మరల స్తుతించుకొంటాను.

(పిల్లవాళ్ళు తమ ఆటలలో ఏ ఉద్దేశాలు లేకుండనే, చిన్న రాళ్ళతో ఇల్లు కట్టి, ఇది శివాలయం అని చెప్పుకొన్నంత మాత్రాన, వాళ్ళు పరలోకంలో సురస్త్రీలతో దేవవనాలలోవిహరిస్తూ, నీ దయను కీర్తిస్తూనే ఉంటారు.)

128 లింగా జ్జంగమ ఏవ పూజ్యతర ఇత్యేషా మతిః నోత్తమా,
లింగం జంగమవత్, ద్వయం చ సమ, మిత్యేషా మతి ర్మధ్యమా;
లింగం జంగమతో ఒపి పూజ్యతర మిత్యేషా మనీషా ఒధమా,
తాదృగ్భక్తిపథక్రమేషు పరమం మే దేహి సర్వేశ్వర !

మ. తమ లింగార్చనకంటె జంగమము సౌందర్యంబుగాఁ గొల్చు టు-

త్తమభక్తిస్థితి లింగజంగమల సత్సామ్యంబుగాఁ జేఁత మ-
ధ్యమభక్తిస్థితి లింగపూజ నధికుండై జంగమోపాసనా-
క్షముఁడై యుండుట భక్తియం దది కనిష్ఠత్వంబు సర్వేశ్వరా! 128

లింగాత్-జంగమః,ఏవ, పూజ్యతరః,ఇతి, ఏషా,మతిః, సా,ఉత్తమా='లింగానికంటె శివభక్తుడే ఎక్కువ పూజార్హుడు' అనే భావం ఉత్తమం.

లింగం, జంగమవత్, ద్వయం,చ, సమం,ఇతి, ఏషా,మతిః, మధ్యమా= 'లింగం శివభక్తుడివంటిదే. ఆ రెండూ సమానమే.' అనే భావం మధ్యమం,

లింగం, జంగమతః, అపి, పూజ్యతరం, ఇతి, ఏషా, మనీషా, అధమా =' లింగం శివభక్తుడికంటె ఎక్కువ పూజనీయం.' అనే భావం అధమం.

తాదృక్-భక్త్-పథ-క్రమేషు, పరమం, మే, దేహి = అటువంటి భక్తిమార్గపు విధానాలలో, నాకు అత్యుత్తమైన దానిని ఇవ్వు.

భక్తిపద్ధతిలో, శివలింగపూజకంటె శివభక్తపూజ అధికతరమని ఎంచే బుద్ధి ఉత్తమము, ఆ రెండిటిని సమానంగా భావించే బుద్ధి మధ్యమం, శివలింగపూజ ముఖ్యం కాని, సివభక్తపూజ కాదు, అనుకోవటం అధమస్థాయి బుద్ధి. నాకు మొదటిదే కావాలి.

129 ధర్మాత్కామముపాస్య , నో బలయతే మారం సదారో ఽపివా,
సస్నేహో ఽపి జనేషు నో బలయతే మోహం దదన్యాంతరం,
ప్రాప్తే రాజపదే ఽపి నేషదపి వా గర్వం సమాప్నోతి చ,
త్వల్లోల స్తు మనః ప్రసారయతి నైవాన్యత్ర సర్వేశ్వర !

శా. కానీ దారసమన్వితుండు మిగులంగానీడు కందర్పునిన్,

గోనీ మానవకోటిలో మరులు పైకోనీడు మోహంబునున్,

రానీ రాజితరాజ్యవైభవము పై రానీడు గర్వంబునున్,

లో నీపైన మహాత్ముడన్యమునకున్ బోనీడు సర్వేశ్వరా! 129

త్వత్-లోలః,తు = నీకు లోబడి ఉన్నవాడు,

సదారః,అపి వా, ధర్మాత్,కామం, ఉపాస్య = భార్యతో ఉన్నప్పటికి,

ధర్మాన్ని బట్టి కామాన్ని అనుసరించి,

మారం, నో బలయతే = మన్మథుడిని పెచ్చరిల్లనీయడు.

జనేషు, స-స్నేహః, అపి = జనంపట్ల ప్రేమతో ఉన్నప్పటికి,

అంతరం, న, దదత్, మోహం, నో, బలయతే = అవకాశం ఈయక, మోహాన్ని పెరగనీయడు.

రాజ-పదే, ప్రాప్తే, అపి = రాజపదవి వచ్చినప్పటికి,

గర్వం, ఈషత్,అపివా, న,సమాప్నోతి, చ = గర్వాన్ని రవ్వంతకూడ పొందడు.

మనః, అన్యత్ర , న, ప్రసారయతి, ఏవ = మనస్సును వేరొక వైపుకు పోనీయనే పోనీయడు.

నీ భక్తుడైనవాడు, సంసారజీవితంలో ఉన్నాగాని,ధర్మానుసారం పోతూ, కామానికి లోనుగాక ఉంటాడు. జనమందరితోను ప్రేమతోనే ఉన్నప్పటికీ, మోహానికి సందు ఇవ్వడు. రాజ్యాధికారమే వచ్చినాగాని, గర్వం అన్నమాటనే చేరనీయడు. మనసును నీమీద తప్ప మరొక వైపుకు సాగనీయడు.

130 అస్పష్టం గదతో ౖపి ముగ్ధమనసో బాలస్య వాక్యం పితుః

శ్రోత్రప్రేయ ఇవైవ భాతి రుచిరాత్ ప్రౌఢస్య వాక్యాద్యథా,

ప్రౌఢస్యాపి మహాకృతే రపి తథా, భక్త్యా స్తవో ఽయం తవ
స్వల్పజ్ఞేన మయా యథామతి కృతః శ్లాఘ్యో ఽస్తు సర్వేశ్వర !

శా. బాలుం డాడెడు మాటలెల్ల నుపమింపం దండ్రికి బ్రౌఢభా-
వాలాపంబులకంటె మించుగతి నే నజ్ఞానభావంబునం-
దాలోచించి రచించినట్టి కృతి యింపారంగ నీకు న్మహా-
లాలిత్యస్తుతికంటెఁ గైకొనుఁగదా శ్లాఘ్యంబు సర్వేశ్వరా! 130

అ-స్పష్టం, గదతః,అపి, ముగ్ధ-మనసః, బాలస్య, వాక్యం. పితుః = పలుకు తేటగా లేనప్పటికి, అమాయకుడైన బాలుడు పలికే మాట, తండ్రికి, ప్రౌఢస్య, రుచిరాత్, వాక్యాత్, శ్రోత్ర-ప్రేయః,ఇవ, ఏవ, యథా, భాతి,తథా= దిట్ట ఐనవాడి అందమైన మాటకంటె, చెవికి ఎక్కువ ఇంపైనదిగా ఉన్నట్లు, ప్రౌఢస్య, కవేః మహత్-కృతేః అపి = మొనగాడైన కవియొక్క గొప్ప రచనకంటె, స్వల్పజ్ఞేన మయా భక్త్యా యథామతి కృతః అయం స్తవః = ఎరుక తక్కువ ఐన నేను భక్తికొద్ది చేసిన ఈ నీ స్తోత్రం
తవ, శ్లాఘ్యః, అస్తు = నీకు మెచ్చ దగ్గది కావాలి.

పెద్ద వాళ్ళు చెప్పే అందమైన మాటలకంటె, వచ్చీ రాని మాటలతో శిశువు అనే ముద్దు మాటలు తండ్రి చెవికి ఎక్కువ ఇంపుగా తోచినట్లు, గడుసరి ఐన కవులు చెప్పిన పెద్ద రచనలకంటె, అల్పజ్ఞుడనైన నేను చేసిన యీ నీ స్తోత్రం నీకు మెప్పును కూర్చు గాక!

131 తత్త్వజ్ఞానసమీహమానసుధియా యత్నై రరుద్ధ్వా మనః,
త్వచ్చింతాపథ మప్రవేశ్య తు, చలం స్వైరం విముక్తం యది,

క్షిప్రం తన్నరకే నిపాతయతి , తత్, చిత్తం సదా శ్రద్ధయా

జ్ఞానస్యాధ్వని శూకలాశ్వసమతాం గమ్యేత సర్వేశ్వర !

మ. పరమార్థంబుగఁ దత్త్వము న్నెఱుఁగ నొప్పందీర్చి డెందంబు నీ

కరుణాస్థానముఁ జేర్పలేక తన వంకం బోవఁగానిచ్చిరే

నరకాబ్ధిం బడవైచుఁ దత్క్షణములోనం గానఁ దత్త్వక్షమం-

బరయం జిత్తము శూకలాశ్వము నిభంబై యుండు సర్వేశ్వరా! 131

తత్త్వ-జ్ఞాన-సమీహమాన-సుధియా, చలం, మనః = తత్త్వజ్ఞాన్ని కోరే మతిమంతుడు, చపలమైన మనస్సును,

యత్నైః, అ-రుద్ధ్వా, త్వత్-చింతా-పథం, అ-ప్రవేశ్య, తు = ప్రయత్నాలతో అరికట్టక, నీ చింత అనే మార్గంలోనికి ప్రవేశపెట్టకనే,

స్వైరం విముక్తం యదం = దాని ఇష్టం వచ్చినట్లు దానిని వదలితే గనుక,

తత్, క్షిప్రం, నరకే, నిపాతయతి = అది వెంటనే నరకంలో పడవేస్తుంది.

తత్, జ్ఞానస్య,అధ్వని, చిత్తం, సదా, శ్రద్ధయా = కాబట్టి, జ్ఞానమార్గంలో, మనస్సును ఎల్లప్పుడు శ్రద్ధతో,

శూకల-అశ్వ-సమతాం, గమ్యేత = శిక్షించి అదుపు చేసిన గుర్రంతో సమంగా చేసి ఉంచాలి.

రకరకాల ప్రయత్నాలతో గట్టికా అరికట్టి, మనసును గనుక నీ మీదకు మళ్ళించకుండ, దాని స్వేచ్ఛకు దానిని వదలి వేస్తే, అది తీసుకొని పోయేది నరకానికే. అందుకే, జ్ఞార్థి ఐనవాడు, గుర్రాన్ని శిక్షించి అదుపు చేసినట్లు మనస్సును కూడ సిక్షించి నియమించి అదుపులో పెట్టుకోవాలి.

**తెలుగు మూలము :: యథావాక్కుల అన్నమయ్య-13 వ శతాబ్ది.**

132 త్వత్పాదాంబుజయుగ్మపూజనమపి త్వద్భక్తగోష్ఠిస్థితిః,
ధ్యానం నిర్మలమానసేన నిరతం త్వత్సూక్ష్మతత్త్వస్య చ,
ఏతాన్యేవ పదాని శాశ్వతసుఖా, న్యన్యాని సర్వాణి మే
దుఃస్థానీంద్రపదాదికాని కుసుఖా న్యల్పాని సర్వేశ్వర !

మ. భవదంఘ్రిద్వితయార్చనంబును బవత్ప్రఖ్యాతసద్భక్తపుం-
గవగోష్ఠీవిభవంబు, నీ విమలసూక్ష్మధ్యానయోగంబు నా
నివి సంపూర్ణసుఖంబు లెన్న మఱి దేవేంద్రాదిభూతాఖిలో
త్సవసంబంధము లెల్ల దుఃస్థితులు తథ్యంబెన్న సర్వేశ్వరా! 132

త్వత్-పాద్-అంబుజ-యుగ్మ-పూజనం, అపి = నీ పాదపద్మాలను పూజించటము,
త్వత్-భక్త-గోష్ఠి-స్థితిః = నీ భక్తులతో మాటలాడుతూ ఉండటము,
నిర్మల-మానసేన, నిరతం త్వత్-సూక్ష్మ-తత్త్వస్య, ధ్యానం, చ = నిర్మలమైన మనస్సుతో, ఎల్లప్పుడు, నీ సూక్ష్మతత్త్వాన్ని గురించి చింతనము,
ఏతాని ఏవ, శాశ్వతసుఖాని పదాని = ఇవే శాశ్వతసుఖానికి స్థానాలు.
కుసుఖాని, అల్పాని, అన్యాని,ఇంద్ర-పద-ఆదికాని, సర్వాణి=స్వల్పసుఖాలను ఇచ్చేవి, అల్పాలు ఐన మిగిలినవి - ఇంద్రపదాదులన్ని -
మే, దుఃస్థాని = నాకు దీనస్థానాలు.
నీ సేవ, నీ భక్తులతో మాటలు, నీ సూక్ష్మతత్త్వపు చర్చ – ఇవే నాకు శాశ్వతసుఖాన్ని ఇస్తాయి గాని, మిగిలిన ఇంద్రపదాదులన్ని అల్పసుఖాలను ఇచ్చేవి, అధమస్థానాలును.

133 ఉద్దిష్టే తు సహస్రపద్మరచితే త్వత్పూజనే , నీరజం
వీక్ష్యోనం, స హరిః స్వనేత్రజలజం విన్యస్య తే పాదయోః,
త్వత్త శ్చక్ర మవాప్య తేన హతవాన్ సర్వా నమర్త్యాహితాన్ ,
త్వత్పాదార్చనమేవ సర్వదివిషత్కార్యం చ సర్వేశ్వర !

మ. సమయోద్దిష్టసహస్రపంకరుహపూజాపూరణార్థంబు నే-
త్రము విష్ణుండు సుభక్తి యేర్పడ భవత్పాదంబు లర్చించి చ-
క్రముఁ దాఁ గైకొని దైత్యకోటి ననిలో ఖండించెఁ దా నీ పద-
క్షమతాసేవ సమస్తదేవతలకు న్సత్త్వంబు సర్వేశ్వరా! 133

( స్వనేత్రజలజేనాభ్యర్చ్య పాదౌ తవ)

సః, హరిః = విష్ణువు,

సహస్ర-పద్మ-రచితే, త్వత్-పూజనే, ఉద్దిష్టే, తు = వేయి తామరలతో చేసే నీ పూజను ఉద్దేశించుకొనగా,

నీరజం, ఊనం, వీక్ష్య = ఒక పద్మం తక్కువ కావటం చూచి,

స్వ-నేత్ర-జలజం, తే, పాదయోః, విన్యస్య = తన కన్ను అనే తామరను నీ పాదాలమీద ఉంచి,

( తవ,పాదౌ, స్వ-నేత్ర-జలజేన, అభ్యర్చ్య = నీ పాదాలను, తన కన్ను అనే తామరతో అర్చించి )

త్వత్తః, చక్రం, అవాప్య, తేన, అమర్త్య-అహితాన్,సర్వాన్, హతవాన్= నీనుండి చక్రాన్ని పొంది, దానితో సురారులను అందరను సంహరించాడు.

సర్వ-దివిషత్-కార్యం, చ, త్వత్-పాద్-అర్చనం, ఏవ = అందరు దేవతలు చేయవలసినది కూడ, నీ పాదాలను పూజించటమే.

134 తత్త్వం నైకవిధం, న తన్నిగదితం వేదైః పురాణై ర్వా
శాస్త్రై ర్వా న, తత స్తదీదృశమితి జ్ఞాతుం విధో ౽యం లఘుః ,
'ఆనందం తు సమీహతే యది జనః సర్వోత్తమం, ప్రీణయేత్
త్వద్భక్తాని' తి వాక్య మేక మఖిలం తత్త్వం చ సర్వేశ్వర !
( 'ఆనందం తు సమీహతే యది జనః సర్వోత్తమం, ప్రీణయేత్
భక్త్యా త్వా' మితి వాక్య మేక మఖిలం తత్త్వం చ సర్వేశ్వర ! )

మ. అమర న్వేదపురాణశాస్త్రములు మున్నాకాంక్షఁ దత్త్వప్రభే-
దము రూపింపఁగ నేరవన్న మఱి యా తత్త్వంబులెట్లన్న ను-
త్తమసంతోషమె కోరునేని నరుఁ డుత్సాహించి నీ భక్తస-
త్తమపూజారతి నేర్చునే నతఁడు తత్త్వజ్ఞుండు సర్వేశ్వరా! 134
(... కోరునెనెపుడు నుత్సాహించి ... నీ భక్తి నుత్తమ ..)

తత్త్వం, న-ఏకవిధం = తత్త్వం అనేది అనేక రకాలుగా ఉంటుంది.

తత్, వేదైః, వా, పురాణైః, వా, శాస్త్రైః, వా, న, నిగదితం =దానిని వేదాలూ చెప్పలేదు, పురాణాలూ చెప్పలేదు, శాస్త్రాలూ చెప్పలేదు.

తతః, తత్, ఈదృశం, ఇతి, జ్ఞాతుం, అయం, లఘుః , విధః = కాబట్టి, అది ఇలాంటిది అని తెలుసుకోవటానికి, ఇది సులువైన మార్గం.

'యది, జనః, సర్వోత్తమం, ఆనందం, తు, సమీహతే= “మనిషి గనుక అత్యుత్తమమైన మోక్షసుఖాన్ని కోరితే .... “

త్వత్-భక్తాన్ ప్రీణయేత్ = " నీ భక్తులను సంతోషపెట్టాలి."

ఇతి, వాక్యం, ఏకం, అఖిలం, తత్త్వం, చ = అనే ఈ ఒక్క మాట, తత్త్వం మొత్తం కూడ.

( భక్త్యా, త్వాం, ప్రీణయేత్ = భక్తితో నిన్ను సంతసపరచాలి.)

తత్త్వజ్ఞానం ఒక రకంగా లేదు. ఆ భేదాలను వేదాలూ చెప్పలేదు. శాస్త్రపురాణాలవలనా అది తెలియదు. కాబట్టి, దానిని గుర్తు పట్టటానికి ఇది సులువైన విధం. ఏమిటి? "మోక్షసుఖాన్ని కోరినవాడు నీ భక్తులను సంతోష పరిస్తే చాలు." (భక్తితో నిన్ను సంతోషపరిస్తే చాలు.). ఈ మాట ఒక్కటే సమస్త తత్త్వజ్ఞాన్ని చెపుతుంది. దేవభక్తి/భక్తసేవ—ఇది చాలు మోక్షానికి, అని భావం.

135 వేదా దేవనుతిప్రధానమనవ, స్తత్త్వం త్వదీయం మహత్,
విద్యా వాదవినోదదుర్గమవిధాః , శాస్త్రాణి నైకాని చ,
తత్త్వార్థప్రతిపాదికం కిమపివా, కింనామ వా, సర్వథా
సర్వం తత్తవ పంచవర్ణకమనో ర్వ్యాఖ్యైవ సర్వేశ్వర !

మ. అమితోద్యద్భవదీయతత్త్వము మహీయఃస్తోత్రవాణీవిలా-
సములై యొప్పు సమస్తవేదములు శాస్త్రశ్రేణియున్ దివ్యవి-
భ్రమవాదంబులు నెన్ని చూడ నివి నీ పంచాక్షరీమంత్రభా-
వములైయుండు సమస్తలక్షణముల న్వర్ణింప సర్వేశ్వరా! 135

దేవ-నుతి-ప్రధాన-మనవః, వేదాః = దేవతాస్తుతి ముఖ్యంగా ఉండే మంత్రాలు గలవైన వేదాలు,

మహత్, త్వదీయం, తత్త్వం = విశాలమైన నీ తత్త్వము,

వాద-వినోద-దుర్గమ-విధాః,విద్యాః=వాదాలనే వినోదాలతో చేరరానివైన విద్యలు,

న-ఏకాని, శాస్త్రాణి, చ = ఒక రకంగా ఉండనివైన  శాస్త్రాలు,

తత్త్వ-అర్థ-ప్రతిపాదికం- కిం,అపి,వా, కింనామ, వా = తత్త్వపు జ్ఞానాన్ని ప్రతిపాదించేది ఏదైన గాని ఏ పేరుతో ఉన్నదైన గాని,

తత్, సర్వం, సర్వథా, తవ, పంచ-వర్ణక-మనోః, వ్యాఖ్యా, ఏవ = అది మొత్తం, అన్ని రకాలగాను, నీ పంచాక్షరీ మంత్రానికి వ్యాఖ్య మాత్రమే.

నీ తత్త్వాన్ని గురించిన చర్చగాని, వేదాల దేవతాస్తుతులు గాని, రకరకాల శాస్త్రాలు గాని, వాదాలతో భయం పుట్టించే విద్యలు గాని, తత్త్వవిషయాన్ని చెప్పేది ఏదైనా, ఏ పేరుతో ఉన్నా, అదంతా ఎట్ల చూచినా నీ పంచాక్షరమంత్రపు వ్యాఖ్యానం మాత్రమే.

136*  వర్ణానాం త్రితయే, క్రమేణ సహితే నాదేన తద్బిందునా,
పంచాక్షర్యభిధో మనుః ప్రభవతి త్వన్నామచిహ్నో మహాన్,
ధ్యాతః స ప్రణవాదిమాన్ మునిగణై ర్యోగీశ్వరైః సంతతం
సంసారార్ణవతారణే తరి రితి క్షేమాయ సర్వేశ్వర !

శా.**  సంకీర్ణాకలితాక్షరత్రయము భాస్వన్నాదబిందుక్రమా-
లంకారద్వితయంబుతోఁ గలిసి లీలన్ దివ్యయోగీంద్రహృ-
త్పంకోద్భూతములందు రూఢమగుచుం బంచాక్షరీమంత్ర మ-
య్యోంకారాత్మకమౌ లసన్మునిగణం బూహింప సర్వేశ్వరా!  136

( ** ఇక్కడ కవి భావం నాకు స్పష్టం కాలేదు.)

వర్ణానాం, త్రితయే(ఇది సతి సప్తమి) =మూడు వర్ణాలు
క్రమేణ, నాదేన, తత్-బిందునా, సహితే (ఇది సతి సప్తమి) = వరుసగా
నాదముతోను, ఆ బిందువుతోను, కలియగా,
త్వత్-నామ-చిహ్నః, పంచాక్షరీ-అభిధః, మహాన్,మనుః ,ప్రభవతి = నీ పేరు
గురుతుగా ఉన్న పంచాక్షరి అనే మహామంత్రం పుడుతుంది.
ప్రణవ-ఆదిమాన్, సః, = ఓంకారాన్ని మొదట చేర్చిన దానిని (అది),
సంసార-అర్ణవ-తారణే- తరిః, ఇతి, క్షేమాయ = సంసారసముద్రాన్ని
దాటటంలో ఓడ అని, మేలుకోసం,
ముని-గణైః, యోగి-ఈశ్వరైః, సంతతం,ధ్యాతః =మునులు యోగులు
ధ్యానిస్తారు ( ధ్యానించబడు తుంది).
మూడు అక్షరాలు నాదబిందువులతో కలిస్తే నీ పేరుగల పంచాక్షరీ
మహామంత్రం పుట్టుతుంది. సంసారసముద్రాన్ని దాటించే ఓడ అదే అని,
మునులు యోగులు , దానిని ఓంకారంతో కలిపి జపిస్తారు.

137 కిం జ్ఞానేన? మనూత్తమైః కి, మథ కిం వాఽష్టాంగయోగాదిభిః
కిం కర్మాచరణైః? ప్రయాససహితై స్త్వత్పూజనై ర్వా కిము?
సంసారార్ణవతారణాయ, మనసా త్వాం ద్రష్టు మేకా త్వలం,
త్వద్భక్తిస్థిరవర్తిభక్తజనతాగోష్ఠీ హి సర్వేశ్వర !

మ. అమలజ్ఞానవిభాసభాసురత నయ్యష్టాంగపూజావిధి
క్రమయోగంబుల నిన్ను నెల్లపుడు జోకం గొల్వగానేల ని-
క్కము నీ భక్తులగోష్ఠి చాలుఁ గడువీఁకన్ ఘోరసంసారదుః-

**తెలుగు మూలము :: యథావాక్కుల అన్నమయ్య-13 వ శతాబ్ది.**

ఖములెల్లం బెడవాప నిన్ను వెలయంగాఁ జూప సర్వేశ్వరా!     137

మనసా, త్వాం, ద్రష్టుం = మనసుతో నిన్ను చూడటానికి,

సంసార-అర్ణవ-తారణాయ = సంసారసముద్రాన్ని దాటటానికి,

జ్ఞానేన, కిం ? = జ్ఞానంతో ఏమి పని?

మను-ఉత్తమైః, కిం? = శ్రేష్ఠమైన మంత్రాలతో ఏమి పని?

ఇథ, అష్టాంగ-యోగ-ఆదిభిః, వా, కిం? = మరి, అష్టాంగాది యోగాలతో మాత్రం ఏమి పని?

కర్మ-ఆచరణైః, కిం? = కర్మలను ఆచరించటంతో ఏమి పని?

ప్రయాస-సహితైః, త్వత్-పూజనైః, వా, కిము? = కష్టాలతో కూడుకొన్న నీ పుజలతో ఏమి పని?

త్వత్-భక్తి-స్థిర-వర్తి-భక్త-జనతా-గోష్ఠి, ఏకా,తు, అలం,హి = నీ భక్తిలో స్థిరంగా ఉండే భక్తులతో మాటలాడుతూ ఉండటం అనే ఒక్కటి మాత్రం చాలు గదా!

ఈ సంసారసముద్రాన్ని దాటాలన్నా, నిన్ను మనసులో నిలుపుకోవాలన్నా, ఏ కర్మలను చేయ నక్కర లేదు,ఏ మంత్రాలను సాధించనక్కర లేదు, ఏ జ్ఞానార్జనకో పోవలసిన పనీ లేదు, శ్రమపడి నీ పూజలు చేయవలసిన పని కూడ లేదు. నీ భక్తిని వదలక ఉండే సద్భక్తులతో కలిసి ఉంటే,అదొక్కటే చాలు.

138     గంగాతుంగతరంగపంక్తినినదే తాళే, శిరోజాహ్నవీ-

పద్మాంతర్మకరందపాయిమధుపారావే చ గీతే స్థితే

పాణిప్రోద్యతఢక్కికా కృతరవే వాద్యే చ, దేవస్తుతం

త త్తే తాండవనర్తనం విజయతే ఖద్యోతి సర్వేశ్వర !

మ. కరఢక్కారవవాద్య మింపొదవ, గంగాతుంగరంగత్తరం
గరవప్రస్ఫుటతాళసమ్మితతత్కంజాతపుంజస్ఫుర-
ద్వరపుష్పంధయమందరధ్వనులు గీతంబొప్ప, తౌర్యత్రికం
బిరపై యుండగ నీదు తాండవమహం బేపారు సర్వేశ్వరా ! 138

గంగా-తుంగ-తరంగ-పంక్తి-నినదే, తాళే (ఇది సతిసప్తమి) = గంగయొక్క ఎత్తైన తరంగాల శబ్దం తాళమై ఉండగా,

శిరస్-జాహ్నవీ-పద్మ-అంతః-మకరంద-పాయి-మధుప-ఆరావే(సతిసప్తమి)= తలమీది గంగలోని పద్మాలలోపలి తెనెను త్రావే తుమ్మెదల నాదం

గీతే, చ, స్థితే = పాటగాను, ఉండగా,

పాణి-ప్రోద్యత-ఢక్కికా-కృత-రవే, వాద్యే, చ = చేత ఎత్తి పట్టుకొన్న ఢక్క చేసే శబ్దాలు వాద్యధ్వనిగాను ఉండగా,

దేవస్తుతం, ఖద్యోతి, తే, తత్, తాండవనర్తనం = దేవతలు స్తుతించినది, ఆకసంలో విరాజిల్లేది ఐన నీ ఆ తాండవనాత్యం,

విజయతే = సర్వోత్కృష్టమై ఉంటుంది.

నీ తాండవనాట్యం అనిర్వచనీయం. దానికి అదే సాటి. అది ఆకసంలో విలసిల్లేది. దేవతలే దానిని స్తుతిస్తారు. ఆ తాండవనాట్యానికి, నీ తలమీది గంగానది తరంగాల మ్రోతయే తాళము. ఆ నదిలోని తామరలమీద తేనెలు త్రాగే తుమ్మెదలు చేసే ఝుంకారమే గీతం. నీవు చేత బట్టుకొన్న ఢక్కనుండి వచ్చే శబ్దాలే వాద్యధ్వనులు.

139 త్వాం స్తోతుం విధివిష్ణువాసవముఖా దివ్యా శ్చ నైవేశతే,
కో ఉహం నామ నరః కియాన్ లవమపి స్తోతుం మహత్త్వస్య తే?
దాసానుగ్రహశీలతా తవ పరం హేతుః కృపాంభోనిధే!
మయ్యజ్ఞే దయితుం జనుఃసఫలతాలాభాయ సర్వేశ్వర !

మ. అజరుద్రాదులు మిమ్మెరింగి నుతి సేయన్లేరు నేనెంతవా
డ జగద్రక్షణదక్ష నిన్నుఁ గొనియాడన్, నీ స్వభావంబు దా
సజనానుగ్రహనిశ్చితం బగుట నా జన్మంబు సాఫల్యమం
ద, జడుండంచు నిరాకరింపకఁ బ్రసన్నుండౌట సర్వేశ్వరా! 139

విధి-విష్ణు-వాసవ-ముఖాః , దివ్యాః, చ = బ్రహ్మ, విష్ణువు, ఇంద్రుడు మొదలైన దేవతలు కూడ

త్వాం స్తోతుం నైవ ఈశతే = నిన్ను స్తుతింపనే చాలరు.

తే, మహత్త్వస్య, లవం,అపి, స్తోతుం = నీ మహత్త్వపు లేశాన్నైన పొగడటానికి,

నరః, అహం నామ, కః,కియాన్= మానవుడనైన నేనెవడను?ఎంత వాడను?

కృపా-అంభోనిధే! = దయకు సముద్రమైన వాడా!

జనుః-సఫలతా-లాభాయ, అజ్ఞే, మయి, దయితుం = జన్మసాఫల్యం కలిగేటట్లు, అజ్ఞుడనైన నా పట్ల దయజూపటం,

తవ, దాస-అనుగ్రహ-శీలతా, పరం, హేతుః = దాసులను దయచూడటం అనే నీ లక్షణం మాత్రమే కారణం.

పెద్ద పెద్ద దెవతలే నీ మాహాత్మ్యాన్ని పొగడలేరంటే, ఇక మానవుడను నేను నీ

మహత్త్వంలో లేశమాత్రానినైనా పొగడగలనా! నేను ఇంత అజ్ఞుడనైనా, నా యెడ దయ చూపి నా జన్మ సఫలం చేసావు అంటే, దానికి కారణం, దాసులమీద కనికరించే నీ స్వభావం మాత్రమే కారణం.

140 సర్వే బంధుగణో జనా స్తదితరాః సర్వే విరుంధంతు వా,
నానాకర్మచయో ౽పి ఘోషయతు వా, మృత్యు ర్బిభీషత్వథ,
కాలో గర్జతు వా; బిభేమి న; పతిం త్వామేక మేవాశ్రయే ,
రాజేవాస్మి , భయం కథం తవ పదే ప్రాప్తే చ సర్వేశ్వర !

శా. ఏ నిన్నే శరణందు, బాంధవులు గానీ యెల్లవారుం బగే
కానీ, మృత్యువు తల్లక్రిందువడనీ, కాలుండు గీపెట్టనీ
నానాకర్మచయంబు గింజుకొననీ నాకేమి నే రాజ నిం
తే,నీ చాటున దాగి యున్నపుడు బీతే యింక సర్వేశ్వరా! 140

బంధు-గణః, సర్వః, తత్-ఇతరాః, జనాః, సర్వే, విరుంధంతు, వా= చుట్టాలు అందరూ, ఇతరజనం అంతా కూడ, నాతో విరోధించనీ కాక!

నానా-కర్మ-చయః, అపి, ఘోషయతు,వా= రకరకాలైన కర్మలు మొత్తుకొననీ కాక!

మృత్యుః, బిభీషతు = చావు వెరపించనీ కాక!

అథ, కాలః, గర్జతు, వా = ఇక కాలం గర్జించనీ కాక!

బిభేమి, న = నేను భయపడను.

పతిం, త్వాం, ఏకం, ఏవ, ఆశ్రయే, రాజా, ఇవ, అస్మి = కాపాడేవాడినిగా నిన్ను ఒక్కడిని మాత్రమే ఆశ్రయిస్తాను, రాజు ఉన్నట్లు ఉంటాను.

తవ, పదే, ప్రాప్తే, చ, భయం, కథం? = నీ పాదాన్ని చేరి ఉండగా కూడ భయం ఎలా? (ఎందుకు?)

బంధులో మరొకరో, అందరూ నాతో విరోధించనీ కాక! కర్మలు అరచి మొత్తుకోననీ! చావు బెదరించనీ కాక! కాలం నామీద ఉరమనీ కాక! నాకు భయమేమీ లేదు. నీవే దిక్కు అని నిన్నొక్కడినే ఆశ్రయిస్తాను. రాజులాగా ఉంటాను. నీ కాలు పట్టికూడ ఇంకా భయమా!

141 విద్వత్పూజితదూదికొండనివసత్సోమేశ్వరోద్యద్దయా
లేశ ప్రాప్తివసంతసంభవవచఃపుష్పై ర్మదీయై రహం
సంపత్కీర్తిసుఖప్రదం తవ పదద్వంద్వం సదా శ్రద్ధయా
యావచ్ఛక్తి సమర్చయామి, దయయా సంరక్ష సర్వేశ్వర !

మ. అభిరమ్యంబుగ దూదికొండ మహనీయారాధ్య సోమేశ్వర-
ప్రభు కారుణ్యవసంతసంజనితమద్వాక్యప్రసూనావళి-
న్విభవం బొప్పఁగఁ గూర్చి యెంతయు లసద్విఖ్యాతి సంపత్సుఖ-
ప్రభవంబైన భవత్పదద్వయము నారాధింతు సర్వేశ్వరా! 141

(దూదికొండ అనేది కర్నూలు మండలంలోని గ్రామము. అక్కడ ఉండే సోమేశ్వరుడు, ఈ కవికి గురువు అని, ఆయనను ఈ పద్యంలో కవి ప్రస్తావించాడని, అంటారు.)

విద్వత్-పూజిత-దూదికొండ-నివసత్-సోమేశ్వర- ఉద్యత్-దయా-లేశ-ప్రాప్తి-వసంత-సంభవ-వచః-పుష్పైః మదీయైః = విద్వాంసుల పూజలను అందుకొన్నవాడు, దూదికొండలో నివసించే వాడు, ఐన సోమేశ్వరుడి దయకలగటం అనే వసంతం పుట్టించిన నా మాటలు అనే పూవులతో,

అహం, సదా, శ్రద్ధయా = నేను ఎల్లప్పుడు శ్రద్ధతో

సంపత్-కీర్తి-సుఖ-ప్రదం, తవ పద-ద్వంద్వం = సంపదలను, కీర్తిని సుఖాలను ఇచ్చే నీ పాదాల దోయిని

యావచ్ఛక్తి, సమర్చయామి = చేత నైనంత పూజిస్తాను.

దయయా, సంరక్ష = దయతో కాపాడు.

దూదికొండలో ఉన్న సోమేశ్వరుడి దయవలన నాకు కవిత్వం అబ్బింది. ఆ కవిత్వంతో నా చేత నైనట్లు నీ పాదాలను పూజిస్తాను. ఆ పాదాలే నాకు సంపదను, కీర్తిని సుఖాన్ని ఇస్తాయి. దయ జూపి కాపాడు.

142 భక్తానా మనురంజనాయ పురజిత్తత్త్వప్రకాశాయ చ
శ్రోత్రానందకరం చ పాఠకజనశ్రేయఃప్రదం శోభితం,
చిత్రార్థాంచితశబ్దభాసుర మముం సర్వేశ్వరస్య స్తవం
భక్త స్తే ఉన్నయనామకో రచితవాన్ మోదాయ సర్వేశ్వర!

శా. ధాత్రి న్భక్తజనానురంజనముగాఁ దత్త్వప్రకాశంబుగాఁ
జిత్రార్థాంచితశబ్దబంధురముగా సేవ్యంబుగా సజ్జన-
శ్రోత్రానందముగా శుభాంచితముగా శోధించి సర్వేశ్వర-
స్తోత్రం బన్నయ చెప్పె నిజ్జగములో శోభిల్ల సర్వేశ్వరా! 142

భక్తానాం, అనురంజనాయ = భక్తులను సంతసపరచటానికి,

పురజిత్-తత్త్వ-ప్రకాశాయ, చ = శివుడి తత్త్వాన్ని ప్రకాశపరచటానికి,

శ్రోత్ర-ఆనంద-కరం, చ = చెవులకు ఇంపుగా ఉండేది,

పాఠక-జన-శ్రేయః-ప్రదం = చదివే వాళ్ళకు మేలు కూర్చేది,

శోభితం = సుందరమైనది,

చిత్ర-అర్థ-అంచిత-శబ్ద-భాసురం = చిత్రమైన అర్థాలుగల శబ్దాలతో వెలుగులీనేదీ, ఐన,

అముం, సర్వేశ్వరస్య, స్తవం = ఈ సర్వేశ్వర స్తోత్రాన్ని,

తే, భక్తః, అన్నయనామకః, మోదాయ, రచితవాన్ = ని భక్తుడైన అన్నయ్య, సంతోషం కలిగేటట్లు / కలగటానికి రచించాడు.

నీ భక్తుడైన అన్నయ్య/అన్నమయ్య , తన సంతోషం కోసం, భక్తుల సంతోషం కోసం, శివతత్వాన్ని తెలియజేయటంకోసం, ఈ సర్వేశ్వరస్తోత్రాన్ని, శబ్దార్థ సుందరంగా చెప్పాడు. చెవికి ఇంచే దీనిని చదివే వాళ్ళకు మేలు ఔతుంది.

143 శాకే ఽబ్దే నిగమర్తురుద్రశుభకృత్సంజ్ఞే (1164) ఽన్నమార్యః కవిః
సుశ్లోకప్రియ మూచివాన్ మృదుపదైః సర్వేశ్వరస్య స్తవం,
శ్రీకంఠార్పిత ఏష సత్కవినుతో మహ్యాం స్థిరో వర్తతాం
అత్యంతం శివభక్తలోకహృదయానందాయ సర్వేశ్వర !

శా. శాకాబ్దంబులు వార్ధిషట్కపురజిత్సంఖ్యం బ్రవర్తింప సు-
శ్లోకానందకరంబుగా మహిమతో శోభిల్ల సర్వేశ్వర-
ప్రాకామ్యస్తవ మొప్పఁ జెప్పె శుభకృత్ప్రవ్యక్తవర్షంబునన్
శ్రీకంఠార్పితమై వసుంధరపయిం జెన్నొంద సర్వేశ్వరా! 143

నిగమ-ఋతు-రుద్ర-శుభకృత్-సంజ్ఞే, (1164) శాకే, అబ్దే = శాలివాహనశకం 1164, శుభకృత్ సంవత్సరంలో.

అన్నమార్యః ,కవిః = అన్నమార్యుడనే కవి,

మృదు-పద్యైః, సుశ్లోక-ప్రియం = మెత్తని పదాలతో, కీర్తిశాలులకు ఇష్టమైన
( లేదా, 'మంచిపద్యాలతో ఇంపైనది' అని కాని )
సర్వేశ్వరస్య, స్తవం, ఊచివాన్ = , సర్వశ్వరుడి స్తోత్రాన్ని చెప్పాడు.
శ్రీకంఠ-అర్పితః, ఏషః = శివుడికి అర్పించిన ఈ స్తోత్రం,
సత్-కవి-నుతః, అత్యంతం, శివభక్త-లోక-హృదయ-ఆనందాయ = సత్కవుల
పొగడితలను పొంది, శివభక్తులకు మిక్కిలి ఆనందాన్ని కలిగేటట్లు,
మహ్యాం స్థిరో వర్తతాం = లోకంలో స్థిరంగా ఉండును గాక!
శాలివాహన శకం 1164 లో, శుభకృత్తు సంవత్సరంలో, అన్నమయ్య, మేలి
శబ్దాలతో, ఈ సర్వేశ్వరుడి స్తోత్రాన్ని చెప్పాడు. శివుడికి అర్పించిన ఈ స్తోత్రం.
కవుల మన్నలతో భక్తులకు ఆనందం కలిగిస్తూ,లోకంలో స్థిరంగా ఉండాలి.

144 త్వద్భక్తిప్రవణ స్తవ వ్యరచయత్ స్తోత్రం యథావాక్కులే-
త్యాఖ్యాం బిభ్రతి భూమిదైవతకులే జాతో ఽన్నమార్యః కవిః
భక్తిం తే కథయన్, కథా శ్చ, బహుభిః పద్యైః కవిప్రస్తుతైః,
ఆచంద్రార్కభమేతదస్తు జనతాభద్రాయ సర్వేశ్వర !

మ. జయశక్తిన్ రవిచంద్రతారకముగాఁ జల్పెన్ యథావాక్కులా
న్వయసంజాతుడు నన్నమార్యుడవని న్వర్ణించి నీ సత్కథా-
క్రియసంబోధన నీదు భక్తిని మహానిర్ణీతవిశ్రాంతిగా
భయవిభ్రాంతులు లేక యీ శతకముం బ్రఖ్యాతి సర్వేశ్వరా! 144

## -*- సర్వేశ్వరశతకం సమాప్తమ్ -*-

**తెలుగు మూలము :: యథావాక్కుల అన్నమయ్య-13 వ శతాబ్ది.**

సర్వేశ్వర ! = సర్వేశ్వరా !

యథావాక్కుల-ఇతి,ఆఖ్యాం,బిభ్రతి,భూమి-దైవత-కులే,జాతః=యథావాక్కుల అనే పేరుగల బ్రాహ్మణకులంలో పుట్టిన

అన్నమార్యః, కవిః = అన్నమార్యుడు అనే కవి,

త్వత్-భక్తి-ప్రవణః = నీ భక్తిలో మునిగినవాడై,

తే, భక్తిం, తే, కథాః, చ, కథయన్ = నీ భక్తిని, నీ కథలనూ చెపుతూ,

కవి-ప్రస్తుతైః, బహుభిః , పద్యైః = కవులు మెచ్చిన పెక్కు పద్యాలతో

తవ, స్తోత్రం, వ్యరచయత్ = నీ స్తోత్రాన్ని రచించాడు.

ఏతత్, స్తోత్రం, జనతా-భద్రాయ, ఆ-చంద్ర-అర్క-భం, అస్తు = ఈ స్తోత్రం, జనులకు మేలు కలిగిస్తూ, ఆచంద్రతారార్కం ఉండుగాక!

యథావాక్కుల అనే ఇంటి పేరున్న బ్రాహ్మణకులంలో పుట్టిన అన్నమయ్య , నీ భక్తుడై, నీ భక్తినిగురించి నీ కథలనుగురించి చెపుతూ, కవులు మెచ్చిన ఎన్నో పద్యాలతో నీ ఈ స్తోత్రాన్ని చెప్పాడు. ఇది, జనులకు మేలు కూర్చుతూ, సూర్యచంద్రనక్షత్రాలు ఉన్నంత కాలం ఉండాలి.

**సర్వేశ్వరశతకము ముగిసింది.**

## ఉపసంహారః

'అన్నమార్యః' కవి శ్చక్రే 'యథావాక్కుల' వంశజః

ఆంధ్రే సార్ధశతైః పద్యైః సర్వేశ్వరవిభోః స్తవం.

'యథావాక్కుల' అనే ఇంటిపేరు ఉన్న అన్నమయ్య/అన్నమార్యుడు అనే కవి తెలుగులో నూట ఏబది పద్యాలతో సర్వేశ్వరస్వామి స్తోత్రాన్ని చెప్పాడు.

తస్యాయం దేవభాషాయా మనువాదో మయాకృతః,

అముం సాదర మీక్షంతా మాంధ్రసంస్కృతపండితాః.

ఆ స్తోత్రానికి, నేను ఈ సంస్కృతానువాదాన్ని చేసాను. ఆంధ్ర సంస్కృతపండితులు దీనిని ఆదరంతో చూచెదరు గాక!

ఋతువేదరత్నచంద్రే (శా.శ. 1946) క్రోధిని భాద్రపదశుక్లసప్తమ్యాం

శాకే ఽబ్దే సంపూర్ణం, హూణే వేదాక్షిఖదృశి (2024) రచనమిదం.

శాలివాహన శకం 1946 లో క్రోధినామ సంవత్సరంలో, భాద్రపదమాసపు శుద్ధసప్తమినాడు, హూణ సంవత్సరం 2024 లో, ఈ రచన ముగిసింది.

ఆంధ్రః కుత్ససగోత్రో జోగాంబాసుబ్బరాయయోః పుత్రః

నందవరవిప్రవంశ్యో మార్కండేయప్రసాదనామా ఽహమ్.

**నేను తెలుగు వాడను. కుత్సగోత్రం వాడను. జోగమ్మ సుబ్బారావు అనే వారల కొడుకును. నందరశాఖ బ్రాహ్మణుడను. మార్కండేయప్రసాద్ అనే పేరుగలవాడను.**

**మార్కండేయప్రసాద్.** **భాగ్యనగరం.**

**శా.శ. 1946 క్రోధి భాద్రపద శుక్ల సప్తమి. 10-09-2024.**

**-*- ఇతి శమ్ -*-**

**తెలుగు మూలము :: యథావాక్కుల అన్నమయ్య-13 వ శతాబ్ది.**